ఈనాడు ఖమ్మం

శుక్రవారం 5 జనవరి 2018 16 పేజీలు

రవాణా మాయ

దళారుల చేతుల్లోకి స్మార్ట్‌కార్డులు

ధ్రువీకరణ పత్రాల జారీలో మాయాజాలం

ఖమ్మం ఆర్టీఏ కార్యాలయంలో ఇదీ పరిస్థితి

ఖమ్మం ఆర్టీఏ కార్యాలయం పరిధిలో వాహనదారులు తమ పనులు చక్కబెట్టుకోవాలంటే దళారుల్ని ఆశ్రయించక తప్పడం లేదు. ఈ క్రమంలో వారు వ్యయప్రయాసలకు గురవుతున్నారు. వాహనదారులకు చేరాల్సిన ధ్రువీకరణ పత్రాలు దళారుల చేతుల్లోకి వెళ్తున్నాయి. తపాలా కార్యాలయం నుంచి నేరుగా వాహనదారులకు చేరాల్సిన వాహనం, డ్రైవింగ్ ధ్రువీకరణలకు సంబంధించిన స్మార్ట్ కార్డులు ఇట్టే మాయం అవుతున్నాయి.



మరమ్మతులకు గురైన ముద్రణ యంత్రం

ఖమ్మం గట్టయ్యసెంటర్, న్యూస్‌టుడే

చెప్పులరిగేలా ఆర్టీఏ కార్యాలయం చుట్టూ తిరిగితేగానీ పత్రాలు అందని పరిస్థితి నెలకొంది. దీంతో అవి ఎవరివద్ద ఉన్నాయో వెతుక్కోవాల్సిన దుస్థితి. స్వయంగా కార్యాలయంలోని ఉద్యోగులే ఫలానా వారి వద్ద ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయని, వారి చరవాణికి ఫోన్ చేసి తీసుకోండని చెబుతుండడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఫలితంగా వాహనదారులకు అన్ని అర్హతలున్నా అపరాధ రుసుములు చెల్లించుకోవాల్సి వస్తోంది. పరోక్షంగా దళారీ వ్యవస్థను ఆశ్రయించాలనే సంకేతాలు ఇప్పించడానికే కొందరు ఇలా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కార్డుల బట్వాడా ఇలా జరగాలి

ఏదైనా వాహనాన్ని కొనుగోలు చేసిన సమయంలో దానిని రిజిస్ట్రేషన్ చేయించడం తప్పనిసరి. దీనికోసం వాహనదారులు వాహన షోరూం నుంచి వచ్చే తాత్కాలిక రిజిస్ట్రేషన్ పత్రాలతో మీసేవాలోగానీ ఆన్‌లైన్‌లోగానీ తొలుత బుకింగ్ చేయించుకుని పత్రాలు తీసుకొని నేరుగా ఆర్టీఏ కార్యాలయంలోని ఏదేని కౌంటర్‌లో సమర్పించాలి. ఆ పత్రాలను పరీక్షించిన వాహన తనిఖీ అధికారి వాటిని ధ్రువీకరించి రిజిస్ట్రేషన్ చేస్తారు. ఆ తర్వాత వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రం(ఆర్సీకార్డు) వాహనదారుని ఇంటికి నాలుగు రోజుల్లో చేరుతుంది. ఇదే విధంగా లైసెన్సు కోసం వచ్చిన వాహనదారులు సైతం ఆన్‌లైన్‌లో బుకింగ్ చేయించుకుని కార్యాలయానికి నేరుగా వస్తే పత్రాలను ధ్రువీకరించిన వెహికల్ ఇన్‌స్పెక్టర్ వారికి లైసెన్సు జారీ చేస్తారు. ఈ లైసెన్సు వాహనదారుని ఇంటి చిరునామాకు పోస్టు ద్వారా వస్తుంది. రెన్యూవల్ కార్డులు సైతం ఇలాగే వాహనదారుని ఇంటికి నేరుగా పోస్టు ద్వారానే ఇంటికి చేరుతాయి. ఈ పత్రాలకు సంబంధించిన స్మార్ట్ కార్డులను వాహనదారుని

మిగతా 2లో



ఖమ్మంలోని రవాణా కార్యాలయం

బాస్కెట్‌బాల్ ఛాంపియన్ హైదరాబాద్

3



ఫైనల్లో తలపడుతున్న రంగారెడ్డి, హైదరాబాద్ జట్టు క్రీడాకారులు

ఉన్నతంగా ఎదగడానికి ప్రతీ ఒక్కరికి అవకాశం

విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తా

సబ్ కలెక్టర్‌గా బాధ్యతలను చేపట్టిన పమెలా సత్పథి



తెలుగులో సంతకం చేస్తున్న సబ్ కలెక్టర్ సత్పథి


భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం చాలా బాగుంది. ఇక్కడి వాతావరణం చూసి సంతోషంగా ఉన్నాను. తొలి పోస్టింగ్ పుణ్యక్షేత్రంలో చేపట్టి ప్రజలకు సేవచేసే భాగ్యం పొందానని నూతన సబ్ కలెక్టర్ పమెలా సత్పథి తెలిపారు. ఈమె గురువారం సబ్ కలెక్టర్ కార్యాలంలో బాధ్యతలు ఆర్డీవో శివనారాయణరెడ్డి నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. వివరాలు ఆమె మాటల్లోనే... భద్రాచలం కూడా మా ప్రాంతంలాగానే ఉంది. ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ప్రతీ ఒక్కరికి అవకాశం వస్తుంది. ప్రజాసేవ

మిగతా 2లో

పూత.. ఎదురీత

▌పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం

▌ఆవిరవుతున్న మామిడి రైతుల ఆశలు



కల్లూరు మండలంలో పూత లేని మామిడి తోట

పెనుబల్లి, కల్లూరు, న్యూస్‌టుడే

మొన్న మిరప.. నిన్న పత్తి.. ప్రస్తుతం మామిడి.. రైతులు ఏ పంటను ఎంచుకొన్నా.. కష్టాలకు ఎదురీదక తప్పడంలేదు. మామిడి రైతుల ఆశలు ఈ ఏడాది పూత దశలోనే ఆవిరవుతున్నాయి. ఉభయ జిల్లాల్లో సుమారు 45వేల ఎకరాల్లో మామిడి తోటలున్నాయి. ఏటా డిసెంబరులో తోటలు పూతతో కళకళలాడేవి. ప్రస్తుతం మామిడి చెట్లు వెలవెలబోతున్నాయి. వర్షాభావ పరిస్థితులు రైతులకు శాపంగా మారాయి. ప్రకృతి కరుణించకపోవడం, వాతావరణ సమతుల్యం లోపించడం పంట దిగుబడులపై ప్రభావం పడేలా ఉంది. ఈపాటికి పూతతో కళకళలాడాల్సిన చెట్లు 5-10 శాతం పూత కనిపించకపోవడంతో తోటలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. నాలుగు నెలలు పంట కోసం ఎనిమిది నెలలు ఎదురుచూసే వీరి పరిస్థితి దయనీయంగా మారింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ, ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గం మామిడితోటలకు ప్రసిద్ధి. సత్తుపల్లి పరిధిలోని అయిదు మండలాల్లో సుమారు

మిగతా 2లో

బొగ్గు.. లక్ష్యం తగ్గు

గతేడాదితో పోలిస్తే తగ్గిన బొగ్గు ఉత్పత్తి | 2017 చివరి నాటికి 88 శాతం ఉత్పత్తి

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే

లక్ష్యసాధన దిశగా సింగరేణి సంస్థ పరుగులు పెడుతోంది. అన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఉత్పత్తి సంవత్సరాంతానికి లక్ష్య సాధన పట్ల సందిగ్ధత నెలకొంది. గతేడాది సాధించిన ఉత్పత్తి కన్నా ఇప్పటి వరకు అధికోత్పత్తిని సాధించకపోవడం, గతంలో సాధించినంత మొత్తం కూడా ఇప్పటి వరకు సాధించకపోవడం ఈ సందిగ్ధతకు కారణంగా నిలుస్తోంది. గడిచిన ఉత్పత్తి సంవత్సరంలో (2016 సంవత్సరాంతానికి) 4,24,17,013 టన్నుల బొగ్గు ఉత్పత్తి కాగా ఈసారి(2017 సంవత్సరాంతానికి) 4,19,91,434 టన్నుల బొగ్గు ఉత్పత్తి మాత్రం లభించింది. గడిచిన ఉత్పత్తి సంవత్సరం కన్నా ఆరు మిలియన్ టన్నుల అధిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ధారించుకొన్న సింగరేణి ఆ లక్ష్యాన్ని చేరుకొనేందుకే ఆపసోపాలు పడుతోంది. ఈ ఉత్పత్తి సంవత్సరం లక్ష్యమైన 66 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించడంలో సింగరేణి సఫలీకృతం అవుతుందో లేదోనన్న సందిగ్ధత సర్వత్రా నెలకొంది.

100శాతం లక్ష్యంతో..

సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలుండగా అందులో మూడు ఏరియాలు మాత్రం నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించాయి. రాముగుండం-3 ఏరియా 120 శాతం లక్ష్యాన్ని సాధించి సింగరేణిలోని మిగిలిన ఏరియాల కన్నా మిన్నగా అగ్రస్థానంలో నిలుస్తోంది. బెల్లంపల్లి ఏరియా 104 శాతం లక్ష్యంతో ద్వితీయ, మణుగూరు ఏరియా 103శాతం లక్ష్యంతో మూడోస్థానంలో నిలుస్తోంది. కొత్తగూడెం ఏరియా 98 శాతం, రామగుండం-1 ఏరియా 95శాతం, భూపాలపల్లి ఏరియా 89 శాతం,

మిగతా 2లో



జీకే ఉపరితలగని

బొగ్గు.. లక్ష్యం తగ్గు

(మొదటి పేజీ తరువాయి) కారణాలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ఇప్పటికే పలు చర్యలు తీసుకొన్న దృష్ట్యా లక్ష్యాన్ని అందుకునేందుకు ఏరియాల జీఎంలపై ఒత్తిడి తీసుకురానున్నారు. ఛైర్మన్ జీఎంలతో సమీక్ష జరిపిన అనంతరం ఏరియా జీఎంలు ఏరియాల్లోని ఇతర అధికారులతో సమీక్షలు నిర్వహించి బొగ్గు ఉత్పత్తి పెంపుదలకు చర్యలు చేపడుతున్నారు. చివరి మూడు నెలల్లో ఈ సమీక్షల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. ప్రతిరోజూ కనీసం రెండు లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసేలా నిర్ణయం తీసుకొని రోజువారీ సమీక్షలను కూడా జరుపనున్నారు ఇటీవలే కొన్ని ఏరియాలకు కావాల్సిన యంత్రాలను కూడా సమకూర్చిన నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాల్సిందిగా సూచిస్తున్నారు. కార్మికులకు ప్రోత్సాహకాలను కూడా ప్రకటించిన నేపథ్యంలో చివరి మూడునెలలు ఉత్పత్తి పెరగవచ్చని భావిస్తున్నప్పటికీ గతేడాది లభించిన నంత మొత్తంలోనే బొగ్గు ఉత్పత్తి లభిస్తున్న నేపథ్యంలో ఉత్పత్తి లక్ష్యాన్ని కూడా సవరించే అవకాశాలు లేకపోలేదు. కానీ నిర్ధారించుకొన్న లక్ష్యాలను సాధించేందుకు మాత్రం యాజమాన్యం చివరి నెల వరకు ఒత్తిడి కొనసాగించనుందిశ్రీరాంపూర్ ఏరియా 85 శాతం, రామగుండం-2 ఏరియా 83 శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధించాయి. ఇల్లెందు ఏరియా 70 శాతం, మందమర్రి ఏరియా 54 శాతం, అడ్రియాల ప్రాజెక్టు 19శాతం లక్ష్యాలను మాత్రం సాధించాయి. దీంతో సింగరేణి వ్యాప్తంగా ఇప్పటి వరకు కేవలం 88 శాతం లక్ష్యాన్ని మాత్రం సాధించగలిగింది. లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రస్తుతం ఉన్న 12శాతం లోటును పూడ్చుకోవాల్సి ఉంటుంది.

రవాణా మాయ

(మొదటి పేజీ తరువాయి) ఇంటికి పంపేందుకు ప్రభుత్వం వారి వద్ద నుంచి రూ.30-40 దరఖాస్తు చేసుకునే సమయంలోనే వసూలు చేస్తుంది.

వేలల్లో అచ్చు వేస్తున్నా..: ప్రతినెలా ఖమ్మం ఆర్టీఏ కార్యాలయంలో వాహనం, డ్రైవింగ్ ధ్రువీకరణలకు సంబంధించిన స్మార్ట్‌కార్డులు వేల సంఖ్యలో అచ్చు అవుతున్నా తపాలా కార్యాలయానికి మాత్రం వందల్లోనే చేరుతున్నాయి. మిగిలిన స్మార్ట్ కార్డులు ఎక్కువ శాతం అనధికారిక సహాయకులు, దళారుల చేతుల్లోనే ఉంటున్నాయి. కార్యాలయంలో పోస్టాఫీసుకు చెందిన రిజిస్టర్(బీఎన్‌పీఎల్)లో ధ్రువీకరణ పత్రాలు పోస్టు చేయకుండానే వాటిలో పోస్టు చేసినట్లు నమోదు చేస్తున్నారు. దీంతో ఎవరైనా వాహనదారులు ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయానికి వస్తే పోస్టుద్వారా పంపామని, అవి ఇంటికి చేరతాయని చెబుతున్నారు. దీంతో చేసేదిలేక కార్డు ఇంటికే వస్తుందేమోనని తిరుగుముఖం పడుతున్నారు. ధ్రువీకరణలకు సంబంధించిన కార్డుల బుకింగ్ కోసం ఆర్టీఏ కార్యాలయ సిబ్బందితోపాటు అనధికారిక సహాయకులు కూడా వస్తున్నారని తపాలా సిబ్బంది చెబుతుండటం గమనార్హం. పూర్తిస్థాయిలో పోస్టు చేయకున్నా వాహనదారులకు చేశామని సిబ్బంది చెబుతున్నారని, దీంతో వాటి విచారణ కోసం వాహనదారులు తపాలా కార్యాలయానికి వస్తున్నారని ఆశాఖ వారు తెలుపుతున్నారు.

వాహనదారుల జేబులు గుల్ల: అటు ఆర్టీఏ కార్యాలయంలో ఇటు తపాలా కార్యాలయంలో ఎక్కడ కూడా ధ్రువీకరణ పత్రాలు అందకపోవడంతో వాహనదారులు తమ వాహనాలను బయటకు తీయలేని పరిస్థితి నెలకొంది. కొందరు అత్యవసరంగా వాహనాలను బయటకు తీస్తుంటే దారిలో ట్రాఫిక్ సిబ్బంది ఆపి జరిమానా విధించి చలానాలు రాస్తున్నారు. చేసేది లేక వాహనదారులు జరిమానా చెల్లించుకొని జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ధ్రువీకరణ కార్డులను ముద్రించే యంత్రం తరచూ మొరాయిస్తోంది. మూడు నెలలుగా తరచూ మరమ్మతులకు గురవుతోంది. దీనికితోడు కార్డుల కొరత కూడా వేధిస్తుంది. దీంతో ఆర్సీ కార్డుల ముద్రణ ఆలస్యమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది.

కార్యాలయంలో నెలలో సగటున 3250-4000 వరకు అచ్చవుతుంటే తపాలా కార్యాలయానికి చేరుతున్న ధ్రువీకరణ పత్రాలు మాత్రం ఇలా ఉన్నాయి..

నెల	తపాలా కార్యాలయానికి చేరినవి
జనవరి	416
ఫిబ్రవరి	00
మార్చి	534
ఏప్రిల్	1572
మే	408
జూన్	797
జూలై	410
ఆగస్టు	639
సెప్టెంబరు	805
అక్టోబరు	215

▌వాహనం నవంబరులో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాను. ధ్రువీకరణకు సంబంధించిన కార్డు కోసం కార్యాలయానికి వస్తే ఇంకా ముద్రణ కాలేదని చెప్పారు. అత్యవసరానికి వాహనాన్ని తీసుకొని బయటకు వస్తే ట్రాఫిక్ పోలీసులు ఆపారు. ధ్రువీకరణ పత్రం లేదని చలానా విధించారు. ఆర్టీఏ కార్యాలయంలో ఉన్నాయని చెప్పినా వినలేదు. దీంతో వాహనాన్ని బయటకు తీయలేని పరిస్థితి.

–రమేష్ (పేరు మార్చాం), ఖమ్మం

▌నెల రోజుల నుంచి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదు. అధికారులను గట్టిగా అడగడంతో వారు ఎవరిదో చరవాణి నంబరు ఇచ్చి వారి వద్ద నుంచి కార్డును తీసుకోమని చెప్పారు. సదరు వ్యక్తి వద్ద నుంచి కార్డును తీసుకున్నారు. కార్యాలయంలో ఉండాల్సిన ధ్రువీకరణ పత్రాలు వేరే వ్యక్తుల చేతుల్లోకి ఎందుకు వెళుతున్నాయి?

–కె.జగన్, ఖమ్మం

▌నెలరోజులుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా రిజిస్ట్రేషన్ కార్డు ఇవ్వలేదు. గట్టిగా అడిగితే కార్డులు ముద్రించే యంత్రం మరమ్మతులకు గురయిందని తెలుపుతున్నారు. నగరంలో వాహన ధ్రువీకరణ పత్రాలు లేవని ట్రాఫిక్ సిబ్బంది ఆపుతున్నారు. వాహనాన్ని రోడ్డుపైకి తీసుకురావాలంటేనే భయంగా ఉంది.

–అశోక్, ఖమ్మం

విచారణ చేపడతాం: శంకర్‌నాయక్, ఇన్‌ఛార్జి జిల్లా రవాణాధికారి

స్మార్ట్ కార్డులు తపాలా శాఖ ద్వారా ఎందుకు వెళ్లడం లేదో తెలుసుకుంటాం. నేను ఇటీవలే ఛార్జ్ తీసుకున్నాను. దీనిపై అవగాహన రావడానికి కొంత సమయం పడుతుంది. సమగ్రంగా విచారించిన తరువాత పూర్తి వివరాలు తెలుపుతాం.

ఉన్నతంగా ఎదగడానికి ప్రతీ ఒక్కరికి అవకాశం

(మొదటి పేజీ తరువాయి) చేయడానికి నాకు వచ్చిన ఈ అవకాశాన్ని వంద శాతం సద్వినియోగం చేసుకుంటా. విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తా. బాగా పని చేసే వారంతా నాకు స్ఫూర్తిగా నిలుస్తారు. మా అమ్మ నాకు స్ఫూర్తి. ఆమెతో పాటు చాలా గిరిజన గ్రామాలను ప్రత్యక్షంగా చూశాను. వారి సమస్యలపై అవగాహన ఉంది. వారు హక్కులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలి.. గిరిజన ప్రాంతంలో పరిస్థితులపై అవగాహన ఉన్నందున ఇక్కడ చేరడం ఆనందంగా ఉంది. మాతా శిశు ఆరోగ్య పరిస్థితులపై శ్రద్ధ చూపిస్తా. భద్రాచలం పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాను. క్షేత్ర పర్యటన తర్వాత ఇక్కడి పరిస్థితులను ఆకళింపు చేసుకుని రెవెన్యూ డివిజన్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటా అన్నారు. అనంతరం రెవెన్యూ డివిజన్ గురించి అడిగి అధికారులను తెలుసుకున్నారు. గతంలో 8 మండలాలతో డివిజన్ ఉండగా తెలంగాణ విభజన సమయంలో మూడు మండలాలు పూర్తిగా ఒక మండలం పాక్షికంగా ఆంధ్రప్రదేశ్‌లో కలిపినట్లు అధికారులు ఆమెకు వివరించారు.

- **పేరు:** పమేలా సత్పథి
- **సొంత ప్రాంతం:** ఒడిశాలోని కోరాపూట్ జిల్లా సునబేడా గ్రామం
- **విద్యార్హతలు:** బీటెక్ కంప్యూటర్ సైన్స్. ప్రాంగణ ఎంపికల్లో నెగ్గి ఓ సంస్థలో కొంత కాలం పని చేశారు. ఆ తర్వాత కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ ఇండస్ట్రియల్ రీసెర్చ్‌లో ఫెలో సైంటిస్ట్‌గా పని చేశారు. సాహిత్యంపై అవగాహన ఉండటంతో పాటు పర్యాటకంపై మక్కువ ఉంది.
- **ఐఏఎస్ బ్యాచ్:** 2014లో పరీక్ష రాసి 51వ ర్యాంకు సాధించారు
- **శిక్షణ పొందిన ప్రాంతం:** ఐఏఎస్‌కు ఎంపికైన తర్వాత ముస్సోరీలో శిక్షణ పొందారు అసిస్టెంట్ కలెక్టర్‌గా.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్ దగ్గర శిక్షణ పొందారు
- **తొలి పోస్టింగ్:** భద్రాచలంలో 04.01.2018న బాధ్యతల స్వీకరణ
- **తండ్రి పేరు:** ఆర్కే. సత్పథి. ఆయన వృత్తి: డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ అధికారి
- **తల్లి పేరు:** ప్రభామయచార్య. ఈమె సొంత రాష్ట్రంలో వ్యవసాయ విభాగానికి చెందిన కృషి విజ్ఞాన కేంద్రంలో పరిశోధకురాలు
- **భర్త:** ఎముకల వైద్య నిపుణులు
- తెలుగు భాషలో మాట్లాడగలరు. తన పేరును తెలుగులో చక్కగా రాయగలరు.

పూత.. ఎదురీత

(మొదటి పేజీ తరువాయి) 30 వేల ఎకరాలలో మామిడితోటలు విస్తరించి ఉన్నాయి. పెనుబల్లి, కల్లూరు, వేంసూరు, సత్తుపల్లి, తల్లాడ మండలాల్లోని మామిడితోటల్లో ఇప్పటికే పూత రాక పోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రెండు మండలాల్లోనే..: సత్తుపల్లి నియోజకవర్గంలోని పెనుబల్లి, వేంసూరు మండలాల్లోనే సుమారు 20 వేల ఎకరాల్లో మామిడితోటలు న్నాయి. ఇక్కడ అధిక శాతం రైతులు మామిడిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఈ ఏడాది రైతులకు నిరాశే మిగిలింది. మామిడి దిగుబడి భారీగా తగ్గనుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో కంటే ఈసారి సుమారు 20-40 శాతం దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని రైతులు అంటున్నారు. ఆశించిన పూత రాకపోవడం అటుంచితే రాబోయే రోజుల్లో బలమైన గాలులు వీస్తే ఉన్న పూతను ఎలా కాపాడుకోవాలని తలలు పట్టుకొంటున్నారు. పిందె దశకు మారేంత వరకు ఉన్న పూత రాలకుండా ఉండాలంటే తోటలకు నీటి తడులు అందించడం అత్యవసరంగా మారింది.

మామిడితోటల వివరాలు..

మండలం	ఎకరాలలో
కల్లూరు	4200
పెనుబల్లి	9585
సత్తుపల్లి	2117
వేంసూరు	9387
తల్లాడ	3075

▌భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో సుమారు ఏడు వేల ఎకరాలు, వైరా నియోజకవర్గంలో 5 వేల ఎకరాలు ఉండగా, ఖమ్మం నియోజకవర్గంలో సుమారు 4 వేలు ఎకరాల మేర మామిడితోటలు విస్తరించి ఉన్నాయి.

ప్రకృతిపైనే భారం..: పూత మొదలు కాయలు కోసే వరకు పూర్తిగా అనుకూల వాతావరణం మీదనే మామిడి పంట ఆధారపడి ఉంటుంది. డిసెంబరులో పూత ప్రారంభం కానుండగా ఇదే సమయంలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నా? ఎండలతో అధిక ఉష్ణోగ్రతలు నమోదైనా? పూతపై ప్రభావం పడుతుంది. జనవరి నెలాఖరులో వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చేర్పులు జరిగినా ఆశాభంగమే ఎదురవుతుంది. పిందె నుంచి కాయలుగా మారే సమయంలో ఈదురుగాలులు, అకాల వర్షాలు కురవడం తదితర ప్రకృతి విపత్తులు సంభవిస్తే పంట చేతికొరాకుండా పోతుంది. ఈ ఏడాది పూత దశలోనే ప్రతికూల వాతావరణం నమోదు కావడంతో సహజంగానే మామిడి దిగుబడులపై ప్రభావం చూపనుంది.

సస్యరక్షణ చర్యలు శూన్యం: అధికారుల సూచనలు పూర్తిగా కరవయ్యాయి. రైతులకు తోచిన విధంగా సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారే తప్ప ఉద్యానవనశాఖ అధికారులు అందుబాటులో లేకపోవడంతో పూర్తిగా వాతావరణంపై రైతులు ఆధారపడి ఉండటంతో ఆశించిన ఫలితాలు రావడం లేదు. ప్రస్తుతం మామిడి పూత రాకపోవడంతో ఈ సారి పంట దిగుబడి తగ్గనుంది. మారిన పరిస్థితులకు అనుకూలంగా చర్యలు చేపడితే మంచి ఫలితం రావచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

జాడలేని గుత్తేదారులు..: ప్రతిసారి డిసెంబరు, జనవరి నెలలో పూతను చూసి గుత్తేదారులు మామిడి తోటలను లీజుకు తీసుకునేవారు. ముందస్తుగానే రైతులతో ఒప్పందం చేసుకొని గుత్తేదారులు నగదు ఇచ్చి తోటలను కౌలుకు తీసుకునేవారు. అలాంటిది ప్రస్తుతం ఒక్క కౌలుదారులు కూడా రావడం లేదని రైతుల వాపోతున్నారు.

తీవ్ర నిరాశకు గురి చేసింది
కట్టా వెంకటేశ్వరరావు, లింగాల, కల్లూరు మండలం

గతేడాది మామిడితోటలు నష్టం మిగిల్చినా ఈ సారి పంటతో నిలదొక్కుకుంటామని ఆశగా ఎదురుచూశాం. కానీ మొదట్లోనే పూత రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే పూతతో కళకళలాడాల్సి చెట్లు, పూతలేక బోసిపోయి కనిపిస్తున్నాయి. నాకు 10 ఎకరాల మామిడితోటలు ప్రస్తుతం 5 నుంచి 10 శాతం లోపే పూత కనిపిస్తుంది. అధికారులు మందులు వాడితే ప్రయోజనం ఉంటుందని చెబుతున్నా మళ్లీ పెట్టుబడులు పెట్టాలంటే ధైర్యం చాలడం లేదు.

ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
భారతి, ఉద్యానశాఖాధికారి, సత్తుపల్లి

వాతారణంలో మార్పుల వల్ల పూత రాలేదు. ప్రస్తుత చలి ఎక్కువగా ఉన్న దృష్ట్యా మరో రెండు వారాల్లో పూత వచ్చే అవకాశం ఉంది. గతేడాది ఫిబ్రవరిలో వచ్చింది. ఈ సారి అంతకంటే ముందే వస్తుంది. ఈ చలి వల్ల తోటలపై తేనె మంచు పురుగు, పంగస్ వస్తుంది. అందువల్ల రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది

తెరపై ఈనాడు

శ్రీసుందర్‌మ్యాక్స్	ప్రాజెక్ట్	వినోద	ఎంసీప
సర్దకి	ఇన్సిడియస్	ఆదిత్య	ఒక్క క్షణం
శ్రీతిరుమల	జుమాంజీ	శ్రీనివాస	హలో
కిన్నెరసాని	2కంట్రీస్		

చికెన్ ధరలు
వెన్‌కాబ్ (కిలో 1కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం ధర	86
రిటైల్ ధర	108
చికెన్ విత్ స్కిన్	157
చికెన్ స్కిన్‌లెస్	178

బాస్కెట్‌బాల్ ఛాంపియన్ హైదరాబాద్

● ముగిసిన రాష్ట్రస్థాయి పోటీలు

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: సీనియర్ బాస్కెట్ బాల్ ఛాంపియన్లుగా హైదరాబాద్ పురుషులు, మహిళల జట్లు నిలిచాయి. గురువారం ఖమ్మం పెవిలియన్ మైదానంలో ఈపోటీలు ముగిశాయి. పురుషులు, మహిళల రెండు విభాగాల్లో హైదరాబాద్ జట్లు విజేతలుగా నిలిచాయి. పురుషుల విభాగంలో హైదరాబాద్ ప్రథమ, రంగారెడ్డి ద్వితీయ, వరంగల్ తృతీయ స్థానాలు దక్కించుకున్నాయి. మహిళల విభాగంలో హైదరాబాద్ ప్రథమ, మెదక్ ద్వితీయ, రంగారెడ్డి జట్టు తృతీయ స్థానాల్లో ఉన్నాయి. అంతకు ముందు జరిగిన మహిళల సెమీస్ పోటీలో ఖమ్మం జట్టుపై 4-58 స్కోర్‌తో ఏక పక్షంగా మ్యాచ్ గెల్చుకొని హైదరాబాద్ జట్టు ఫైనల్స్‌కు చేరింది. మరో సెమీస్ పోటీలో రంగారెడ్డి జట్టుపై 64-74 స్కోర్‌తో గెలుపొంది మెదక్ టైటిల్ పోరులో నిలిచింది. మూడో స్థానం కోసం జరిగిన పోటీలో ఖమ్మం జట్టుపై రంగారెడ్డి గెలుపొందింది. పురుషుల విభాగంలో జరిగిన మొదటి సెమీఫైనల్ మ్యాచ్‌లో వరంగల్ జట్టుపై హైదరాబాద్ జట్టు 38-80 స్కోర్‌తో రెండో సెమీఫైనల్ మ్యాచ్‌లో కరీంనగర్ జట్టుపై రంగారెడ్డి జట్టు 77-96 స్కోర్‌తో గెలుపొంది టైటిల్ పోరులో తలపడ్డాయి. తృతీయ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో కరీంనగర్ జట్టుపై వరంగల్ జట్టు గెలుపొందింది.

జాతీయ పోటీలకు సిద్ధం కండి.. ఇండోర్ కోర్టు నిర్మిస్తాం: ఎమ్మెల్యే

ఖమ్మం నగరంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినట్టే క్రీడారంగంలోనూ గణనీయమైన ప్రగతి, ఫలితాలు సాధిస్తోందని, అందుకు తగిన సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. బాస్కెట్‌బాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో ముఖ్యతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే క్రీడావసతుల కల్పనలో జరుగుతున్న ప్రయత్నాలు, ప్రారంభమైన నిర్మాణాలు, నిధుల వివరాలను వివరించారు. ఈసందర్భంలో ఖమ్మంలో బాస్కెట్ బాల్ ఇండోర్ కోర్టు ఆవశ్యకతను గుర్తించామని దీన్ని నిర్మించి ఇస్తామన్నారు. ఇండోర్ కోర్టు వస్తుంది. జాతీయ పోటీలకు సిద్ధం కావాలని చెప్పారు. అంతకు ముందు మాట్లాడిన క్రీడల రాష్ట్ర కార్యదర్శి నార్మన్‌ఐజాక్ ఖమ్మంలో ఇండోర్ కోర్టు అందుబాటులో ఉంటే జాతీయ పోటీలు నిర్వహించే స్థాయి కార్యదక్షత ఖమ్మానికి ఉన్నాయన్నాని చెప్పారు. ఇందుకు స్పందనగా ఎమ్మెల్యే ఇండోర్ నిర్మాణం చేపడతామన్నారు. నిర్వాహక కమిటీ ఛైర్మన్ ఎం.పద్మా నిర్వహణలో పాల్గొన్నవారికి జ్ఞాపికలను అందజేశారు. జిల్లా బాస్కెట్ బాల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు విజయసారథి, రమణ యాదవ్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సతీష్ బాబు, హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్, కార్పొరేటర్లు దీపక్‌చౌదరి, బత్తుల మురళీ ప్రసాద్, కమర్తపు మురళి, పగడాల నాగరాజు, జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం సభ్యులు పి.వి.రమణ, శ్రీనివాస్‌రావు, ఆదినారాయణ, చంద్రకుమార్, హాకీ అక్తర్, ఇతర సీనియర్, జూనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలు విజయవంతం అయిన సందర్భంగా బాణాసంచా కాల్చారు.



పురుషుల విభాగంలో ఫైనల్లో తలపడుతున్న రంగారెడ్డి, హైదరాబాద్ జట్లు





మహిళా విభాగంలో విజేత హైదరాబాద్ జట్టుకు, పురుషుల విభాగంలో విజేత హైదరాబాద్ జట్టుకు ట్రోఫీలను అందిస్తున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్



రంగారెడ్డితో తలపడుతున్న ఖమ్మం మహిళా జట్టు

దిల్లీ వెళ్లిన పోట్ల

నేడు రాహుల్ సమక్షంలో చేరిక

ఈనాడు, ఖమ్మం: మాజీ ఎమ్మెల్సీ, జిల్లాలో సీనియర్ నేత పోట్ల నాగేశ్వరరావు గురువారం రాత్రి దిల్లీ చేరుకున్నారు. తెరాసకు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఇటీవల ఆయన ప్రకటించిన విషయం పాఠకులకు విధితమే. రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి నేతృత్వంలో పోట్ల శుక్రవారం రాహుల్‌గాంధీని కలిసే వీలుందని సమాచారం. రాహుల్‌గాంధీ సమక్షంలోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతానని పోట్ల నాగేశ్వరరావు కొంతకాలంగా చెబుతూ వస్తున్నారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక సమయంలో పోట్ల కూడా కండువా కప్పుకుంటారని ప్రచారం జరిగింది. కానీ అధికార పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి మారుతున్న దృష్ట్యా తాను ప్రత్యేకంగా పార్టీలో చేరుతానని పోట్ల భావించారు. ఈక్రమంలో ఆయనకు దిల్లీ నుంచి పిలుపొచ్చింది. పోట్లతోపాటు పతంగి వెంకటేశ్వర్లు తదితరులు వెళ్లినట్లు తెలిసింది. కాగా తెదేపాకి చెందిన ఓ నియోజకవర్గ నేత కూడా పోట్ల నాగేశ్వరరావుతోపాటు కాంగ్రెస్‌లో చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ విషయం నిర్ధారణకు ఆయన చరవాణికి ప్రయత్నించగా స్పందించలేదు.

ఎమ్మెల్యే అవమానిస్తున్నారంటూ..

అధికార పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే తమను విస్మరిస్తూ.. విభేదిస్తూ.. అవమానపరుస్తున్నారని కారేపల్లి మండలానికి చెందిన కొందరు తెరాస నేతలు, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు రాజీనామా చేస్తున్నట్లు ఓ లేఖను బహిరంగ పర్చారు. సుమారు ఎనిమిది మందితో కూడిన సంతకాలు సదరు లేఖలో ఉన్నాయి. వీరిలో ఇద్దరు సర్పంచులు, ఓ ఎంపీటీసీ సభ్యుడు ఉన్నారు. ఎమ్మెల్యే నియంతృత్వ వైఖరికి నిరసనగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. సదరు లేఖను ఫ్యాక్స్ ద్వారా పార్టీ అధ్యక్షునికి పంపుతున్నట్లు వెల్లడించారు.

రామయ్యకు కిట్టయ్య ఆతిథ్యం



కృష్ణాలయానికి వేంచేస్తున్న రామయ్య

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం రామాలయంలో గత నెల 29న ప్రారంభమైన రాపత్తు ఉత్సవాలు ఈనెల 7 వరకు సాగనున్నాయి. స్వామివారు ప్రతీరోజు రాత్రి వేళ్ల రోజుకో మండపానికి వెళ్లి సేవ అందుకుంటున్నారు. ఇందులో భాగంగా రాములవారికి గురువారం రాపత్తు సేవ కనుల పండువగా సాగింది. ఆలయం నుంచి వేంచేసిన రాములవారు కల్యాణ మండపం రోడ్డులోని శ్రీకృష్ణాలయానికి చేరుకున్నారు. రామయ్య తండ్రి కృష్ణ పరమాత్ముడి ఆలయానికి వెళ్లే దారిలో భక్తులు కోలాటాలు ఆడి భజనలు చేయడంతో ఆధ్యాత్మికత తాండవించింది. కృష్ణాలయంలోని గోకుల మండపంలో పూజలు జరిగాయి. నామార్చనలు చేసి తీర్థ ప్రసాదాలను అందించినట్లు ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు తెలిపారు. భక్తులు విశేష సంఖ్యలో దర్శనాలు చేసుకున్నారు. నేడు కల్కి అవతార దర్శనం ఉంటుంది. విశ్రాంత మండపంలో దొంగల దోపు ఉత్సవం జరుగనుంది. 6న దసరా మండపానికి రాముడు వేంచేస్తాడు. ఈ మండపంలో జరిగే పూజల్లో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండడంతో ఈవో ప్రభాకర శ్రీనివాస్ ఆదేశాలతో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రామారావు ఏర్పాట్లు చేపట్టారు. 7న చిత్రకూట మండపంలో రాపత్తు సేవ ఉంటుంది.

రామయ్యకు ఘనంగా పట్టాభిషేక మహోత్సవం

భద్రాచలం రామాలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకులు ప్రధాన కోవెలలో మూల విరాట్‌కు సుప్రభాతం పలికి ఆరాధించి అర్చనలు చేశారు. క్షేత్ర విశిష్టత తన్మయులను చేయగా వైష్ణవ సంప్రదాయం ప్రకారం విష్వక్సేన పూజ చేసి పుణ్యాహవాచనం జరిపి కంకణ ధారణ నిర్వహించారు. కన్యాదానం చేసి ప్రవరను పఠించి సీతమ్మకు యోక్త్రాన్ని రామయ్యకు యజ్ఞోపవీతాన్ని ధరింపజేసి నిత్య కల్యాణ క్రతును కమనీయంగా జరిపారు. తలంబ్రాల వేడుక మంత్రముగ్ధులను చేయగా మాంగళ్య ధారణ ఆధ్యాత్మికతను రెట్టింపు చేసింది. దర్బారు సేవ పరమానందం కలిగించింది. ఉప ప్రధానార్చకులు రామస్వరూప్ పర్యవేక్షణలో పుష్యమిని పురస్కరించుకుని రాములవారికి పట్టాభిషేక మహోత్సవాన్ని వైభవోపేతంగా జరిపారు. రాజాధిరాజు రామరాజును కీర్తిస్తు ఛత్ర చామరాతో సేవలు చేశారు. పట్టాభిషేకం గురించి సాగిన ప్రవచనం అలరించింది.

రామాలయాన్ని దర్శించుకున్న పమెలా సత్పథి

భద్రాచలం రామాలయాన్ని పమెలా సత్పథి గురువారం దర్శించుకున్నారు. భద్రాచలం సబ్ కలెక్టర్‌గా పోస్టింగ్ పొందిన ఈమె మర్యాదపూర్వకంగా కొత్తగూడెంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీని కలిసి అక్కడి నుంచి వచ్చి విధుల్లో చేరడానికి ముందు రామాలయాన్ని దర్శించుకున్నారు. మెట్లకు మొక్కుకుని రాజగోపురం వద్దకు చేరుకోవడంతో ఏఈవో శ్రావణ్‌కుమార్, సూపరింటెండెంట్ కనకదుర్గ ఘనంగా ఆహ్వానించారు. ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు, సీతారామానుజాచార్యులు నేతృత్వంలో వేద పండితులు హనమత్‌శాస్త్రి, ప్రసాద అవధాని, కామేశ్వర శర్మ, పురోహితులు వెంకటేశ్వర అవధాని, ఉప ప్రధాన అర్చకులు విజయ రాఘవన్ ఆశీర్వచనం అందించారు. ప్రధాన కోవెలలో మూల విరాట్‌ను దర్శించుకుని కానుకలను సమర్పించారు. అనుబంధంగా ఉన్న ఆంజనేయస్వామివారిని లక్ష్మీతాయారు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం తరుపున తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ చరిత్రను వైదిక పెద్దలు వివరించారు. ఇక్కడ జరిగే ఉత్సవాల విశేషాలను ఆమెకు తెలిపారు. కోవెలలో ఉన్నంత సేపు సబ్‌కలెక్టర్ ఆధ్యాత్మిక భావంతో గడిపారు. ఈమె వెంట ఆర్డీవో శివనారాయణరెడ్డి, తహసీల్దార్ రామకృష్ణ పాల్గొన్నారు.



ఆలయాన్ని దర్శించుకున్న సబ్ కలెక్టర్ పమెలా సత్పథి

సదరం శిబిరం

ఖమ్మం వైద్యవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో గురువారం సదరం శిబిరం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన దివ్యాంగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి వైకల్యాన్ని ధ్రువీకరించారు. శిబిరానికి వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 200 మంది వైకల్య ధ్రువీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వైద్యాధికారులు డా.బి.శ్రీనివాసరావు, డా.రామునాయక్, డా.నాగేశ్వరరావు, డా.రామమూర్తి, డా.స్వాతి తదితరులు పాల్గొని పరీక్షలు నిర్వహించారు.

సుజాతనగర్ పీహెచ్‌సీని సందర్శించిన కాయకల్ప బృందం



వైద్య సిబ్బంది ద్వారా వివరాలు తెలుసుకొంటున్న బృందం సభ్యులు

సుజాతనగర్(కొత్తగూడెం గ్రామీణం), న్యూస్‌టుడే: సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కాయకల్ప నిపుణుల బృందం గురువారం సందర్శించారు. కాయకల్ప నిపుణులు, భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ కోటిరెడ్డి, జిల్లా క్వాలిటీ మేనేజర్ శృతి ఆధ్వర్యంలో ఆసుపత్రిని పరిశీలించారు. వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. వైద్యశాలలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను చూశారు. పరీక్ష కేంద్రాన్ని, మందుల నిల్వలను, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం, తాగునీటి వసతి, మరుగుదొడ్లు ఇతర సౌకర్యాలను ప్రత్యేక్షంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో కాన్పులు, శిశువులకు అందిస్తున్న వ్యాక్సిన్ల జాబితాను పరిశీలించారు. అనంతరం కాయకల్ప నిపుణులు కోటిరెడ్డి మాట్లాడుతూ చంద్రుగొండ, దుమ్ముగూడెం, సుజాతనగర్ పీహెచ్‌సీల పరిశీలన బాధ్యతలను తనకు అప్పగించారన్నారు. దానిలో భాగంగా సుజాతనగర్ పీహెచ్‌సీ పరిశీలన చేపట్టానన్నారు. ప్రభుత్వం అందించే వైద్యపరికరాల వినియోగం, శానిటేషన్, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, సపోర్టివ్ సర్వీసెస్, హైజిన్ ప్రమోషన్ అనే అంశాలను పరిగణలో తీసుకొని పరిశీలన చేస్తామన్నారు. ఇక్కడి వైద్యశాల స్థితిగతులు, సేవలు, సౌకర్యాలు, వైద్యసిబ్బంది ప్రవర్తన, రోగులతో సిబ్బంది వ్యవహరించే తీరు అన్నింటిని బేరీజు వేసి మార్కులను వేస్తామన్నారు. జిల్లా వైద్యాధికారి దయానందస్వామి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి భాస్కర్‌నాయక్, పీహెచ్‌సీ డీడీవో వినోద్, వైద్యులు రాజేశ్ ఉన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మహారాష్ట్రలో దళితులపై భాజపా, ఆర్ఎస్ఎస్, శివసేన చేస్తున్న దాడులకు నిరసనగా గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో మతోన్మాదుల దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల రమేశ్ మాట్లాడుతూ.. ఈ దాడులను ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలన్నారు. దేశంలో భాజపా అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో దళితులపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పాలపాటి గోవర్ధన్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు నివాస్, విజయశ్రీ, సునీల్, ప్రియాంక, రాజేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ఎంఈవో బి.రాములు అందజేసినట్లు యూటీఎఫ్ నాయకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సావిత్రిబాయి పూలే 187వ జయంతి సందర్భంగా యుటీఎఫ్, జాతీయ మహిళా ఉపాధ్యాయుల ఫోరం అధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించామన్నారు.

వసతి గృహం.. సమస్యల నిలయం

◆ సౌకర్యాలు లేక సతమతమవుతున్న విద్యార్థినులు
◆ రూ.3లక్షల నిధులు మంజూరైనా అభివృద్ధికి నోచుకోని వైనం



ప్రభుత్వ గిరిజన బాలికల వసతిగృహం

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థినులకు సకల సౌకర్యాలతో విద్యనందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ స్థానిక ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో మాత్రం ఆ స్థాయిలో సౌకర్యాలు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వసతి గృహంలో 3 నుంచి 10వ తరగతి వరకు 208 మంది విద్యార్థినిలు విద్యనభ్యసిస్తున్నారు. కొన్ని రోజులుగా ఇక్కడ బోరు పని చేయకపోవడంతో జలభాండాగారం నిరుపయోగంగా మారి బకెట్లతో నీటిని మోసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏడాది క్రితం ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురైతే దాని గురించి పట్టించుకునే వారే కరువయ్యారు.



అపరిశుభ్ర నీటిని తాగుతున్న విద్యార్థినులు

దీంతో నగర పంచాయతీ సరఫరా చేసే నీటినే తాగుతున్నారు. విద్యార్థినీలు బట్టలు ఉతకటానికి అనుకూలమైన స్థలం లేకపోవడంతో ఒకే చోట నీటిని తాగడం, అక్కడే దుస్తులు, తినే కంచాలు కడగటం వల్ల ఆ ప్రదేశంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. ఇటీవల వసతిగృహంలో నూతన మరుగుదొడ్లు నిర్మించినప్పటికీ విద్యుత్తు దీపాలు, నల్లా కనెక్షన్లు లేక పోవడంతో రాత్రిళ్లు మరుగుదొడ్లకు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. సదరు గుత్తేదారుణ్ణి అదేమని ప్రశ్నిస్తే అప్పటికప్పుడు వచ్చి హడావుడి చేసి వెళ్తున్నాడే కానీ పూర్తి స్థాయిలో పనులను చేయడం లేదని సంరక్షకురాలు, విద్యార్థినిలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా మరమ్మతులకై ఐటీడీఏ నుండి రూ.3లక్షలు మంజూరు కాగా వాటిని ఉపయోగించి అభివృద్ధి చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై విద్యార్థినులు, తల్లిదండ్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమ వసతి గృహంలోని సమస్యలను పరిష్కరించాలని విద్యార్థినులు కోరుతున్నారు.

తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నాం:

జె.దేవి, 9వ తరగతి విద్యార్థిని



ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురికాడంతో పంచాయతీ నీరే తాగుతున్నాం. ఆ నీరు చాలా కలుషితంగా ఉంది. రాత్రిళ్లు మరుగుదొడ్లకు వెళ్లాలంటే భయాందోళనగా ఉంటుంది. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలి.

ఇంజినీరింగ్ విభాగం దృష్టికి తీసుకెళ్లాం:

సీహెచ్.ఎలిజబెత్, వసతిగృహ సంరక్షకురాలు



వసతిగృహంలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ పరిధిలోని ఇంజనీరింగ్ విభాగం దృష్టికి తీసుకెళ్లాం. రూ.3లక్షల నిధులు మంజూరు కాగా అవి ఇంకా రాకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. తమ పరిధిలో ఉన్న కొద్దిపాటి సమస్యలను పరిష్కరించుకుంటున్నాం. నిధులు వచ్చిన వెంటనే మరమ్మతులు చేయిస్తాం.

ఊపందుకుంటున్న రైల్వే లైను సర్వే



గౌరారంలో రైల్వే లైనును పరిశీలిస్తున్న అధికారుల బృందం

పెనుబల్లి, న్యూస్‌టుడే: భద్రాచలం రోడ్డు(కొత్తగూడెం)నుంచి సత్తుపల్లి వరకు నిర్మించే రైల్వే లైను సర్వే పనులు ఊపందుకుంటున్నాయి. ఇటీవల దక్షిణ మధ్య రైల్వే అధికారుల బృందం పరిశీలించి ప్రాథమిక సర్వే చేయగా గురువారం మండలంలోని వివిధ శాఖల అధికారుల బృందం పర్యటించింది. పెనుబల్లి మండలంలో భవన్నపాలెం, ఉప్పలచెలక, యడ్లబంజర్, పెనుబల్లి, మొండికుంట, మండాలపాడు, లంకపల్లి మీదుగా కిష్టారం నిర్మించే రైల్వే లైనును విద్యుత్తు, నీటిపారుదల, పంచాయతీరాజ్ శాఖ అధికారుల బృందం ఆయా గ్రామాల మీదుగా వెళ్లే రైల్వే లైను ఎలైన్‌మెంట్‌ను పరిశీలించింది. రైల్వే లైను నిర్మాణంలో నీటిపారుదలశాఖ చెందిన చెరువులు, కాలువలు, విద్యుత్తు లైన్లు, ఏమైన భవనాలు వస్తున్నాయో లేదో అధికారుల పరిశీలించి నివేదిక తయారు చేస్తున్నారు. ఈ బృందంలో విద్యుత్తు శాఖ ఏడీ జీవన్‌కుమార్, నీటిపారుదలశాఖ జెఈ ప్రవీణ్, పంచాయతీరాజ్ ఎఈ వాసుదేవరావు, సర్వేయర్ లక్ష్మీకుమారి, పీఆర్ వర్క్ఇన్‌స్పెక్టర్ రమేశ్ తదితరులున్నారు.

87శాతం పూర్తయిన భూరికార్డుల శుద్ధీకరణ



రికార్డులను అంతర్జాలంలో నమోదు చేస్తున్న తహసీల్దార్ దొడ్డే పుల్లయ్య

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూరికార్డుల శుద్ధీకరణ సత్తుపల్లి మండలంలో 87 శాతం పూర్తయిందని తహసీల్దార్ దొడ్డే పుల్లయ్య గురువారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. మండలంలో మొత్తం 32387 సర్వేనంబర్లు ఉండగా శుద్ధీకరణలో 33335 సర్వేనంబర్లు పరిశీలించామన్నారు. వీటిలో 17504 సర్వేనంబర్లు సక్రమంగా ఉండగా 15831 సర్వేనంబర్లు తప్పులు ఉన్నాయని, ఇప్పటివరకు 11505 సర్వేనంబర్లను శుద్ధి చేయడం జరిగిందన్నారు. ఇంకా 4326 సర్వేనంబర్లలో కొన్ని కోర్టు వివాదాల్లో మరికొన్ని సాదాబైనామాలో ఉన్నాయని, అవన్నీ పూర్తి చేస్తే 99 శాతం రికార్డుల శుద్ధీకరణ పూర్తవుతుందన్నారు.

మంద కృష్ణ అరెస్టు అప్రజాస్వామికం

కల్లూరు,న్యూస్‌టుడే : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగను అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ గురువారం కల్లూరు ప్రధాన సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలు ముఖానికి కట్టుకొని నిరసన తెలియజేశారు. మందకృష్ణను అరెస్టుచేయటం అప్రజాస్వామికమని, ఆయనపై పెట్టిన కేసులు ఎత్తివేసి బేషరతుగా విడుదల చేయాలని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఈదయ్య, పరిగడపు రాము, బొల్లెపోగుకృష్ణ, జొన్నలగడ్డ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

తల్లాడ, న్యూస్‌టుడే: కేసీఆర్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం, మోదీ ప్రభుత్వం సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలిస్తామన్న హామీలను ఉల్లంఘించారని ప్రగతి శీల యువజన సంఘం(పీవైఎల్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీ.వై.పుల్లయ్య అన్నారు. గురువారం తల్లాడలో నిర్వహించిన పీవైఎల్ జిల్లా మహాసభల నిర్వహణ ఆహ్వానసంఘం ఏర్పాటు సమావేశం జిల్లా అధ్యక్షుడు గంటా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పుల్లయ్య మాట్లాడుతూ.. నిరుద్యోగులకు ఉద్యోగాల ఖాళీలు గురించి శ్వేతపత్రం విడుదల చేయాలని, ఉద్యోగ క్యాలెండర్‌ను ప్రకటించాలన్నారు ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉచిత కోచింగ్‌లు ఇప్పించాలని, నిరుద్యోగులందరికీ ఉద్యోగ భృతిని రూ.3వేలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 21న తల్లాడలో పీవైఎల్ జిల్లా 21వ మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమొక్రసీ వైరా, కల్లూరు డివిజన్ కార్యదర్శి కె.అర్జున్ రావు, డివిజన్ కార్యదర్శి పాశం అప్పారావు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మందా సురేశ్, ఎన్.ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఆహ్వాన సంఘం ఎన్నిక: పీవైఎల్ జిల్లా మహాసభలు జనవరి 21న తల్లాడలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా వడ్డే వెంకటేశ్వరరావు(టీపీటీఎఫ్), ప్రధాన కార్యదర్శిగా షేక్ లాల్‌మియా, కోశాధికారిగా యలదండి బాబుతో పాటు మరో 100మందితో కమిటీని ఎన్నుకొన్నారు.



మాట్లాడుతున్న పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీ.వై.పుల్లయ్య

స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహన సదస్సు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ దొడ్డాకుల స్వాతి

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సత్తుపల్లికి మంచి పేరు ప్రతిష్ఠలు తెచ్చేలా ప్రజలు సహకరించాలని నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ దొడ్డాకుల స్వాతి కోరారు. గురువారం స్థానిక మండల గ్రామ సమాఖ్యల కార్యాలయంలో డ్వాక్రా ఓబీలు, ఆర్పీలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో సత్తుపల్లి ఎంపికైందని, ఈ నెల 8న ఢిల్లీ నుండి సర్వేక్షణ్ బృందం పట్టణంలో పర్యటించనున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఓబీలు, ఆర్పీలు తమ వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించి, కేంద్ర బృందానికి సహకరించాలన్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామన్నారు. సత్తుపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ప్రజలు తమ వంతు సహకారం అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దొడ్డే పుల్లయ్య, నగరపంచాయతీ కమిషనర్ బి.శ్రీనివాస్, వైస్‌ఛైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సాయిబాబా మందిరాల్లో అన్నసంతర్పణ

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రాజీవ్ నగర్ శ్రీవిజయసాయి మందిరంలో గురువారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయి నాథునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సత్తుపల్లికి చెందిన శ్రీనివాసరెడ్డి, శ్రీలత దంపతులు, శ్రీరాంపురంకు చెందిన వెంకట కల్యాణ్ భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మందిర నిర్వాహకులు మందపాటి సత్యనారాయణరెడ్డి, తుళ్లూరి ప్రసాద్, పాపారావు పాల్గొన్నారు.

◆ మండల పరిధిలోని కాకర్లపల్లి శ్రీఅమృతసాయి దేవాలయంలో గురువారం భక్తులు సాయినాథునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మొద్దులగూడెంకు చెందిన మాదాల శ్రీనివాసరావు, పద్మావతి దంపతులు అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కావ్య, మట్టా రాఘవరావు, సిద్ధాంతి వెల్లటూరు ప్రసాదాచారి, ఆలయ ప్రధాన అర్చకుడు వెల్లటూరు ఉపేంద్రచారి పాల్గొన్నారు.



రాజీవ్‌నగర్ సాయి మందిరం అన్నసంతర్పణలో పాల్గొన్న భక్తులు

సత్తుపల్లి

పేకాటరాయుళ్ల అరెస్ట్

తల్లాడ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మల్సూర్‌తండా గ్రామంలో పలువురి పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ మేడా ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.1800 నగదును స్వాధీనం చేసుకున్నారు. మరో 7గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సాగునీరు విడుదల చేయాలని ఆందోళన

- ఎన్నెస్పీ సబ్‌డివిజన్ కార్యాలయం ఎదుట వంటావార్పుతో రైతులు నిరసన


వంటావార్పు చేస్తున్న సిరిపురం మేజర్ ఆయకట్టు రైతులు

తల్లాడ, న్యూస్‌టుడే: రబీ పంటలకు సాగర్ జలాలు విడుదల చేస్తామని చెప్పడంతో తల్లాడ మండలం సిరిపురం మేజర్ ఆయకట్టు కింద ఉన్న రైతులు పంటలకు సిద్ధమయ్యారు. ఆరుతడి పంటలకు వారబందీ పద్ధతి ప్రకారం సాగునీరు విడుదల చేస్తామని తెలపడంతో రైతులు ఆరుతడి పంటలు, వరిపంటల సాగుకు సిద్ధమయ్యారు. సాగర్ జలాలు వస్తున్నప్పటికీ సిరిపురం మేజర్ కాలువకు మాత్రం సాగునీరు విడుదల కాకపోవడంతో తల్లాడ, బిల్లుపాడు, వెంకటగిరి, గాంధీనగర్ తండా గ్రామాలకు చెందిన రైతులు తల్లాడ ఎన్నెస్పీ సబ్‌డివిజన్ కార్యాలయం ముందు గురువారం వంటావార్పు కార్యక్రమం నిర్వహించి తమ నిరసన తెలియజేశారు. 9రోజులు సాగర్ జలాలు వస్తే 6రోజులు ఇవ్వాల్సి ఉంటే కేవలం 3రోజులు మాత్రమే నీరు విడుదల చేయడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. గత 3సంవత్సరాలుగా సాగునీరు రావడం లేదని, ఈ రబీ సీజన్‌లో సాగర్ జలాలు వస్తాయని భావించి పత్తిపంటను తొలగించి ఆరుతడి పంటల కింద మొక్కజొన్న పంటతో పాటు వరి పంటలను సాగుచేసేందుకు నార్లు పోయడం జరిగిందని రైతులు తెలిపారు. సాగునీరు లేక తాము వేసిన పంటలు ప్రారంభదశలోనే ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన చెందుతున్నారు. సిరిపురం మేజర్ కాలువ కింద గోపాలపేట, అన్నారుగూడెం, మల్లవరం, తల్లాడ, నారాయణపురం, రెడ్డిగూడెం, మంగాపురం, పినపాక, బిల్లుపాడు, వెంకటగిరి, రామచంద్రాపురం, అంజనాపురం, తెలగారం, గాంధీనగర్‌తండా గ్రామాలు ఉన్నాయని రైతులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిరిపురం మేజర్ కాలువకు వారబందీ ప్రకారం సాగునీరు ఇచ్చి పంటలను కాపాడాలని కోరారు. ఎన్నెస్పీ ఏఈ రాంబాబుతో రైతులు చర్చించారు. కార్యక్రమంలో రైతులు గుంటుపల్లి వెంకటయ్య, ఇంజం కృష్ణార్జున్‌రావు, దివ్వెల సీతారామయ్య, ఎంపీటీసీ సభ్యుడు గురిజాల రామారావు, బాణోతు బాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇరుముడి కార్యక్రమం


తల్లాడలో నగర సంకీర్తన చేస్తున్న అయ్యప్ప మాలధారులు

తల్లాడ, న్యూస్‌టుడే: స్థానిక ఆర్య వైశ్య కల్యాణ మండపంలో అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. అర్చకులు నుదురుపాటి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మాలధారులకు ఇరుముడితో అయ్యప్పస్వామి దర్శనం కోసం శబరిమలై బయలుదేరి వెళ్లారు. ఇరుముడి సందర్భంగా కల్యాణ మండపం అయ్యప్ప భక్తులు, మాలధారులతో నిండిపోయింది. కార్యక్రమంలో గురుస్వాములు సరికొండ శ్రీనివాసరావు, పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి), వేమిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలి

వేంసూరు, న్యూస్‌టుడే : రెండు పడకగదుల ఇళ్లు రాజకీయాలకతీతంగా అర్హులకే ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి చంద్రశేఖర్ కోరారు. మండల పరిధిలోని వెంకటాపురంలో గురువారం నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో వేంసూరు, కుంచపర్తి, వెంకటాపురం, బీరాపల్లి గ్రామాల్లో నిర్మిస్తున్న రెండుపడకగదుల ఇళ్లను నిరుపేదలకు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈసమావేశంలో కార్మిక సంఘం నాయకులు బాషా, షరీఫ్, మీరావలి, కమాల్‌బీ, వెంకటేశ్వరరావు, రేష్మా తదితరులు పాల్గొన్నారు.

6న సర్వసభ్య సమావేశం

తల్లాడ, న్యూస్‌టుడే: తల్లాడ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 6వ తేదిన నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6వ తేది మధ్యాహ్నం 2గంటలకు ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈసమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని కోరారు.

ఆటోస్టార్టర్లను తొలగించుకోవాలి

కల్లూరు,న్యూస్‌టుడే : ప్రభుత్వం 24 గంటలు విద్యుత్తును అందిస్తున్న నేపథ్యంలో ఆటోస్టాటర్లను పూర్తి స్థాయిలో తొలగించాలని జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు పసుమర్తి చందర్‌రావు రైతులకు సూచించారు. మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామంలో గురువారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారులు కే.నరేశ్, ఎస్‌కే. హుస్సేన్ రైతులు అవసరాలకు తగినట్లుగా నీటివినియోగం ఉండాలని, ఆరుతడి పద్ధతిలో నీటితడులు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ గ్రామ కో ఆర్డినేటర్ సభ్యులు హనివిరెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే అవసరం

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని కరాటే బ్లాక్‌బెల్ట్ గ్రహీత పిచ్చయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక పాత సెంటర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు కరాటే శిక్షణ తరగతులు ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు ఎన్.రాజేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వ్యుల మేరకు బాలికలకు మూడు నెలల పాటు ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

పాఠశాల అభివృద్ధికి ఎన్ఆర్ఐ కృషి

కందుకూరు(వేంసూరు), న్యూస్‌టుడే మండల పరిధిలోని కందుకూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల(హెచ్‌డబ్ల్యూ) అభివృద్ధికి అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ బండి సంజీవరెడ్డి(అమెరికా)కృషి చేస్తున్నారు. వర్షాకాలం వస్తే ఈ పాఠశాల ఆవరణ మొత్తం నీటితో నిండి చిన్నపాటి చెరువును తలపించే విధంగా ఉంటుంది. ఈపరిస్థితిని గమనించిన సంజీవరెడ్డి పాఠశాల ఆవరణను చదును చేయిస్తున్నారు. పాఠశాల ప్రహరీగోడ శిథిలమైన చోట్ల మరమ్మతులు కూడా చేయిస్తున్నారు.

సేవా భావం అలవర్చుకోవాలి: ఎమ్మెల్యే సండ్ర

మల్లవరం(తల్లాడ), న్యూస్‌టుడే: ప్రతీ ఒక్కరూ సేవా భావాన్ని అలవాటు చేసుకోవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. గురువారం తల్లాడ మండల పరిధిలోని మల్లవరం ఎస్సీ కాలనీలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అద్దంకి వెంకటేశ్వరరావు(దోనేశ్) జ్ఞాపకార్థం కుమారుడు, ప్రవాస భారతీయుడు అద్దంకి ప్రవీణ్ 100మంది పేదప్రజలు, వృద్ధులకు దుప్పట్లను ఎమ్మెల్యే సండ్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ జీవితంలో సేవా కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచి పోతాయని పేర్కొన్నారు. మనకు ఉన్నంతలో కొద్దిగా దానం చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. దుప్పట్లు పంపిణీ చేసిన ఎన్ఆర్ఐ ప్రవీణ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో సర్పంచి మేడి సీతారాములు, మాజీ ఉపసర్పంచి అద్దంకి వెంకటేశ్వర్లు, తెదేపా మండల అధ్యక్షుడు దూపాటి భద్రరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు తుటారి వెంకటి తదితరులు పాల్గొన్నారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

అన్నారుగూడెం(తల్లాడ), న్యూస్‌టుడే: 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాధికారి నెమ్మికంటి దామోదరప్రసాద్, సర్పంచి దొడ్డా నిర్మల కోరారు. గురువారం మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏర్పాటుచేసిన అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ఎంఈవో, సర్పంచి ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంకు చెందిన కందుల దుర్గాప్రసాదరావు-ఉషారాణి దంపతుల కుమారుడు కందుల కృష్ణ ప్రణీత్ జ్ఞాపకార్థం అన్నారుగూడెం పాఠశాల విద్యార్థులకు అల్పాహారం నిమిత్తం రూ.12వేలను పాఠశాలకు అందజేశారు. ఈసందర్భంగా ఎంఈవో విద్యార్థులకు అల్పాహారంను అందించిన దాతలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

మహిళకు తీవ్రగాయాలు

కారాయిగూడెం(పెనుబల్లి)న్యూస్‌టుడే: పెనుబల్లి మండలం పాతకారాయిగూడేనికి చెందిన పానెం కుమారి ఫిట్స్ రావటంతో ప్రమాద వశాత్తు పొయ్యిలో పడి తీవ్రగాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే గురువారం రాత్రి 9 గంటల సమయంలో బాధితురాలు కూలీ పనులకు వెళ్లొచ్చాకా వేడినీళ్ల కోసం పొయ్యి వద్ద ఉంది. అదే సమయంలో అకస్మాత్తుగా ఫిట్స్ రావటంతో పొయ్యి మీద పడింది. దుస్తులకు మంటలు అంటుకొని 50 శాతం మేర శరీరం కాలింది. దీంతో వెంటనే కుటుంబ సభ్యులు పెనుబల్లి వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. మెరుగైన వైద్యం ఖమ్మం తరలించాలని వైద్యులు సూచించారు.

ఉపాధ్యాయురాలికి అవార్డు

కల్లూరు,న్యూస్‌టుడే : స్త్రీసాధికారత కోసం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల్లో కృషి చేస్తున్న 187 మందికి బుధవారం ప్రజా సంక్షేమ సంఘం(ఎస్‌పీపీఎస్‌ఎస్) ద్వారా హన్మకొండలోని అంబేడ్కర్ భవన్‌లో అవార్డులు అందజేయటం జరిగింది. ఈ నేపథ్యంలో కల్లూరు బాలికోన్నత పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయురాలైన శిరీష ఈఅవార్డును అందుకోవటం జరిగింది. గురువారం స్థానిక పాఠశాలలోని హెచ్‌ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

ఈ పాస్ విధానాన్ని ప్రారంభించిన ఆర్డీవో

టేకులపల్లి(పెనుబల్లి)న్యూస్‌టుడే: పెనుబల్లి మండలం టేకులపల్లి రేషన్ దుకాణంలో గురువారం ఈ పాస్ విధానాన్ని ఆర్డీవో కుముదినీ సింగ్ ప్రారంభించారు. అక్కడికి వచ్చిన రేషన్‌కార్డు లబ్ధిదారుల వేలిముద్రలు తీసుకొని సరుకుల పంపిణీ విధానాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... రేషన్ దుకాణాలలో నిత్యవసర వస్తువులు పక్కదారి పట్టకుండా పారదర్శకంగా లబ్ధిదారులకు సరుకులు చేరాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రవేశ పెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టి.శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ శ్రీరాములు రేషన్ డీలర్లు పి.రామారావు, కెవెస్ఎస్ రాజు తదితరులున్నారు.


ఈ పాస్ విధానాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో కుముదినీ సింగ్

సమస్యలను పరిష్కరించాలని వినతి

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జేవీఆర్ ఓసీ-1లో జరుగుతున్న బాంబు పేలుళ్ల కారణంగా సమీపంలోని ఎన్‌టీఆర్ నగర్ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో కల్లూరు ఆర్‌డీవో కుముదిని సింగ్‌కు ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుగులోతు రాజేశ్ మాట్లాడుతూ వోబీ వల్ల వచ్చే దుమ్ము, ధూళి వల్ల ఆ ప్రాంతంలోని ప్రజలు అనారోగ్యపాలవుతున్నారని, తక్షణమే ఓసీ-1ను మూసివేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందూనాయక్, భద్రునాయక్, బాబి, కర్నాటి పుల్లయ్య పాల్గొన్నారు.

పరిహారం అందజేత

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జేవీఆర్ ఓసీ-2లో ఇళ్లు కోల్పోతున్న కొమ్మేపల్లి ఎస్టీ కాలనీ వాసులకు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం కల్లూరు ఆర్డీవో కుముదినిసింగ్ చెక్కులను పంపిణీ చేశారు. 29 మంది బాధితులకు రూ.48 లక్షల విలుగల చెక్కులను పంపిణీ చేసినట్లు తహసీల్దార్ దొడ్డే పుల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్టేట్ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

నిలిచిన చౌక బియ్యం పంపిణీ

● ఇ-పాస్ యంత్రాల అనుసంధానంలో జాప్యం ● గ్రామాల్లో సెల్ సిగ్నల్స్ అందక ఇక్కట్లు

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే

జిల్లా వ్యాప్తంగా రేషన్ దుకాణాల్లో కార్డుదారులకు బియ్యం పంపిణీ గత నాలుగు రోజులుగా నిలిచిపోయింది. ఈనెల 1 తేదీ నుంచి ఇ పాస్ యంత్రాల ద్వారా బియ్యం పంపిణీకి అన్ని చౌకధరల దుకాణాల్లో ఏర్పాట్లు చేసినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు. జిల్లాలోని అన్ని చౌకధరల దుకాణాలకు ఇ పాస్ యంత్రాలు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు ఒయాసిస్ అనే ప్రైవేట్ కంపెనీ సరఫరా చేసింది. ఇ పాస్ యంత్రాన్ని, ఎలక్ట్రానిక్ తూకం యంత్రానికి అనుసంధానం చేసి ఆతర్వాత ఎయిర్ టెల్ సిమ్ కార్డు ద్వారా యంత్రాలను యాక్టివేట్ చేసి పౌరసరఫరాల శాఖ వెబ్‌సైట్‌కు అనుసంధానం చేయాల్సి ఉంటుంది. ఆతర్వాతే ప్రతి చౌకధరల దుకాణం నుంచి బియ్యం పంపిణీ చేయాల్సి ఉంటుంది. జిల్లాలో 669 చౌక ధరల దుకాణాలు ఉండగా గురువారం సాయంత్రం వరకు 132 చౌకధరల దుకాణాల్లోని ఇ పాస్ యంత్రాలు, ఎలక్ట్రానిక్ యంత్రాలను అనుసంధానం చేయగలిగారు. యంత్రాలు సరఫరా చేసిన ఒయాసిస్ కంపెనీకి చెందిన ఇంజినీర్లు జిల్లాలోని రేషన్ దుకాణాలకు తిరుగుతూ యంత్రాలను అనుసంధానం చేస్తున్నారు. కంపెనీ ఇంజినీర్ల సంఖ్యను మరింత పెంచాలని పౌరసరఫరాల శాఖ అధికారులు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో ఎన్ని దుకాణాల్లో యంత్రాలు అనుసంధానం జరిగాయి.. వాటి పనితీరు ఎలా ఉందని హైదరాబాద్‌లోని పౌరసరఫరాల శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అయితే ఇక్కడ దుకాణాల్లో యంత్రాల అనుసంధానంలో నెలకొన్న జాప్యంపై జిల్లాలోని పౌరసరఫరాల శాఖ అధికారులు హైదరాబాద్‌లోని అధికారులకు వివరిస్తున్నారు.

దుకాణాల చుట్టు ప్రదక్షిణలు

ప్రతి నెల 1 తేదీ నుంచి 15 తేదీ వరకు మాత్రమే రేషన్ దుకాణాల్లో బియ్యం పంపిణీ చేస్తారు. ఈనెలలో ఇప్పటికే 4 రోజులు గడిచిపోయాయి. రేషన్ దుకాణాల్లో యంత్రాల అనుసంధానం జరగనందున బియ్యం పంపిణీ నిలిచిపోవటంతో లబ్ధిదారులు పలువురు బియ్యం కోసం దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు. ఖమ్మం నగరం సహా జిల్లాలోని పలు మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రేషన్ దుకాణాలకు బియ్యం చేరుకున్నా పంపిణీ మాత్రం ఆగింది. ఎట్టి పరిస్థితుల్లో ఇ పాస్ యంత్రాల అనుసంధానం తర్వాత నూతన విధానంలోనే బియ్యం పంపిణీ చేయాలని అధికారులు డీలర్లను ఆదేశించారు.


ఇ-పాస్ యంత్రంతో చౌకదుకాణాల్లో తూకం ఇలా..

❖ ఖమ్మం నగరంలోని కొన్ని రేషన్ దుకాణాలు, వైరా, కొణిజర్ల తదితర మండలాల్లోని కొన్ని రేషన్ దుకాణాల్లో ఇ పాస్ యంత్రానికి, ఎలక్ట్రానిక్ తూకం యంత్రానికి అనుసధానం చేశారు. ఇ పాస్ యంత్రంలో ఎయిర్‌టెల్ సిమ్ కార్డు అమర్చి సెల్ సిగ్నల్స్ ద్వారా పౌరసరఫరాల శాఖ వెబ్‌సైట్‌కు అనుసంధానం చేస్తున్నారు. ఎయిర్ టెల్ సిగ్నల్స్ రాని దుకాణాల్లో ప్రత్యామ్నాయంగా ఐడియా, బీఎస్ఎన్ఎల్, జియో కంపెనీల సిగ్నల్స్‌ను పరిశీలించి ఎక్కడ ఏ కంపెనీ సిగ్నల్స్ అందుబాటులో ఉంటే ఆ కంపెనీకి చెందిన సిమ్ కార్డులు ఇ పాస్ యంత్రాల్లో అమర్చనున్నారు. సెల్ సిగ్నల్ ఆధారంగానే ఇ పాస్ యంత్రం పని చేస్తుంది. లబ్ధిదారు (బయోమెట్రిక్) వేలిముద్ర వేసిన వెంటనే ఆకుటుంబం రేషన్‌కార్డు వివరాలు, కుటుంబ సభ్యుల సంఖ్య ఆధారంగా ఎన్ని కిలోల బియ్యం ఇవ్వాలో ఇ పాస్ యంత్రం సూచిస్తుంది. ఇదే సమయంలో ఎలక్ట్రానిక్ తూకం యంత్రంపై బియ్యం ఎన్ని కిలోలు ఇవ్వాలో అన్ని కిలోలు ఉంచాలి. ఒక గ్రాము బియ్యం తక్కువ ఉన్నా.. ఎక్కువ ఉన్నా.. యంత్రం అంగీకరించదు. కచ్చితమైన తూకం మేరకు బియ్యం తూకం యంత్రంపై ఉంచితేనే యంత్రం అంగీకరించి, రశీదును విడుదల చేస్తుంది.

అందని సిగ్నల్

ఈవిధానం బాగానే ఉన్నా వైరా, కొణిజర్ల మండలాల్లోని కొన్ని గ్రామాల్లో సెల్ సిగ్నల్స్ సరిగా అందక ఇ పాస్ యంత్రాలు పనిచేయటం లేదు. సెల్ సిగ్నల్స్ తక్కువగా ఉండటంతో ఇంటర్‌నెట్ వేగం తగ్గి ఇ పాస్ యంత్రం పనితీరు మందగిస్తోందని పలువురు డీలర్లు చెపుతున్నారు. దీంతో రోజుకు పది మందికి అయినా బియ్యం పంపిణీ చేయలేకపోతున్నట్లు వాపోతున్నారు.

యంత్రాల అనుసంధానం జరుగుతోంది

-సంధ్యారాణి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి

రేషన్ దుకాణాల్లో ఇ పాస్ యంత్రాలు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాల అనుసంధానం ప్రక్రియ జరుగుతోంది. ఒయాసిస్ కంపెనీ ఇంజినీర్లు కొద్ది మంది వచ్చారు. ఇంకా ఎక్కువ మండి ఇంజినీర్లను పంపాలని కోరాం. నల్గొండ, మహబూబాబాద్ జిల్లాల నుంచి కంపెనీ ఇంజినీర్లు శుక్ర, శనివారాల్లో మరికొందరు రానున్నారు. జిల్లాలో 669 రేషన్ దుకాణాలు ఉండగా 132 దుకాణాల్లో యంత్రాలను అనుసంధానం చేశారు. ఈప్రక్రియ పూర్తయితేనే బియ్యం పంపిణీ చేస్తారు. రెండు, మూడు రోజుల్లో జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాల్లో యంత్రాల అనుసంధానం పూర్తవుతుంది. కొత్త విధానం అమలులోకి వచ్చినందున మొదట్లో కొంత ఇబ్బంది ఉంటుంది. సమస్యలు పరిష్కారం అవుతాయి. కార్డుదారులు సంయమనం పాటించాలి.

CLASSIFIEDS

YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, PAINTS, HOMEO ... GIFTS, COURIERS, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

TATA ACE యొక్క వెనుక గల క్లోజ్ బాడీ విత్ డోర్స్ అన్ని రకాల ట్రాన్స్‌పోర్ట్‌కి అనుకూలంగా ఉన్నది అమ్మబడును. సం॥ప్ర 9059945042, 8520005115.

BUSINESS SERVICES

BUSINESS OFFER

కేవలం ఇంటి వద్దనే చేకోడి, పచ్చళ్ళు, కారంపొడి ప్యాకింగ్ చేస్తూ నెలలో 15 రోజలు మాత్రమే వర్క్ చేస్తూ నెలకు 3500/- నుండి 7000/- వరకు సంపాదించుకునే అవకాశం (షరతులు వర్తిస్తాయి). 9603967415, 7989065880

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేసై. రోజు మంచి ఆదాయం. అచ్చు మైనము మేము ఇస్తాము. No Charges. 07338784267, 09790852975.

COMPUTER EDUCATION

ఉచిత కంప్యూటర్ శిక్షణ మరియు ఉపాధి DCA, MS Office, DTP, Logistics, Tally కోర్సుల నందు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశం కల్పించబడును. Cell: 9032250504, 7842950503

EDUCATION

DISTANCE EDUCATION

Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Sc, MSW, BLISC, MLISC, M.Com Sri AIMS Educational Consultancy, Wyra Road, Khammam.Cont: 9704405505

A N U C D E, BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MCA, MBA, J.M.C, IT, BLISC, MLISC, MSW & All Competitive Coaching Center, MEE Acadamy, N.T.R Circle, Khammam. 9490519191, 9848460142

JOB TRAINING

Solar Power Jobs-on Job Training with Employment ITI/Diploma/B.Tech. All Streams Eligible. ✆ 99593 89401, 92462 76674.

PEOPLE CARE

OLD AGE HOME

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

REAL ESTATE

FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

HOUSE FOR SALE

సారథినగర్ రామాలయం వద్ద 175.00 చ॥గజాలలో వాస్తు ప్రకారం ఉన్న నాలుగు పోర్షన్‌లు గలది. ఇ.నెం.1-5-20/2/A గల ఇల్లు అమ్మకమునకు కలదు. నెలకు 15,000/- అద్దె వచ్చును. FCI బైపాస్ రోడ్‌కు అతి దగ్గరలో కలదు. సెల్: 8008687052, 9849177062.

PLOT FOR SALE

G.S.R **డెవలపర్స్‌వారి** DTCP అప్రూవ్డ్ లే అవుట్ పూర్తి డెవలప్‌మెంట్‌తో చిల్లకల్లు టోల్‌గేట్‌కు అతి దగ్గర్లో, NH- 9 HYD హైవేకు ఆనుకుని క్యాపిటల్‌కు అతి దగ్గర్లో ప్లాట్లు అమ్మకం. లోన్ సౌకర్యం కలదు. ✆ 98666 62791, 85559 26465.

అమరావతికి 4 KM దూరంలో మరియు నేషనల్ హైవేని ఆనుకొని ఓపెన్ ప్లాట్స్ కలవు. చ.అ. 500/- మాత్రమే. ORRకి దగ్గర్లో స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 76809 35678.

హయత్‌నగర్ రామోజీఫిల్మ్‌సిటీ ORRకి దగ్గర కేవలం రూ: 4,500/- లకే చు॥గ॥ ఇప్పుడే ఇల్లు కట్టుకునే విధంగా అన్ని Devp తో ఇండ్ల మధ్య ప్లాట్లు సంప్ర: 8897836666, 9849364477

ఖమ్మంకు అతి దగ్గరలో రూ. 1,75,000/- లకే ప్లాట్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ మేనేజర్స్ వెంటనే కావలెను. జీతం 15 - 20 వేలు. సంప్ర॥ మనోజ Cell: 7032044898.

LEASE/RENT

భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లో 2 షట్టర్స్ అద్దెకు ఇవ్వబడును. యవ్వైలబుల్ పాన్‌షాపు, హోటల్, ఐస్‌క్రీం పార్లర్‌కు అనుకూలం. Cell: 9014155282, 9059965282

TO-LET

3 Rooms (First Floor) Seperate Bedroom (with Attached Bathroom) Big Corridor Near Saritha Clinic Center, Khammam. Cont: 9848460117

JOBS

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpinfratech@yahoo.in.

పూర్ణబాలాజీ ఫిల్లింగ్ స్టేషన్‌లో (IOC) ముస్తఫానగర్ బంక్ నందు పనిచేయుటకు ఆపరేటర్స్ కావలెను. వేతనంతో పాటు నైట్ డ్యూటీలో భోజన సదుపాయం కలదు. ఆసక్తి గల వారు ముస్తఫానగర్ బంక్ నందు సంప్రదించగలరు.

Required Autocad Designer With 2 year Experience for Manufacturing Industry in Khammam. Cell: 9440100190

జాబ్ for Male in MNC (No Fees) Direct Job. సంపాదన 10000/- with ఫ్రీ హాస్టల్. సంప్ర॥ 9581962020, 8309868522

జీతం 10 వేలు, 8 గం॥ డ్యూటీకి సెక్యూరిటీ గార్డ్స్. మహాసిమెంట్స్, కోదాడ దగ్గర కావలెను. Q: 10th పాస్. వ: 20 to 40, ఎత్తు: 5-5, ఫ్రీ రూం, క్యాంటిన్ సదుపాయం. నో ఫీజ్. ✆ 79814 01490, 93469 73791.

శ్రీశ్రీశ్రీ ఆటోమొబైల్స్ హీరో షోరూం ఖమ్మం నందు పనిచేయుటకు Tele Caller (Female) మరియు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (Male) కావలెను. అర్హత: డిగ్రీ, టూవీలర్ తప్పనిసరి. Salary: 6000/-, సంప్ర: 8008782668

ఖమ్మం గ్రానైట్ ఫ్యాక్టరీ అసోసియేషన్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాముఖ్యత ఇవ్వబడును. Cell: 9490759769, 9440436969

ఖమ్మంలోని ఆఫీసు నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కం॥ ఆపరేటర్స్, CRO, సూ॥వైజర్స్, ఇన్‌ఛార్జ్, మేనేజర్స్, అకౌంటెంట్, క్యాషియర్స్ అర్జెంటుగా కావలెను. ఖమ్మం. సెల్ 9491890516

Wanted System administrator cum Telecaller (Female) and Delivery Boy (Bike required) to work at a reputed office in Khammam. Cont: 7013573945.

ప్రముఖ ఆటో షోరూం, ఇల్లందు నందు పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (MALE) కావలెను. అర్హత: 10వ తరగతి, జీతం: Rs. 10,000/-, టూవీలర్ తప్పనిసరి, సం॥ప్ర: 7032155155.

MARKETING / SALES

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferred-popcorn.com) for Telangana Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 7680944361, Email your Resume. exceltrading.ind@gmail.com

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట వరంగల్ హైవేలో రియల్‌ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం + కమీషన్ + ఇన్సెంటీవ్స్ ఇవ్వబడును. Ph: 7799893899.

FACULTY / TEACHERS

Wanted: Maths, Computer Teacher 6-10th (EM) & Accountant with Computer Knowledge. Cont: Global School (EM), Mucharla (V), Kamepalli (M), Khammam. Cell: 9849040306

SECURITY GUARDS

నల్గొండ జిల్లా కోదాడ దగ్గర సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. జీతం: 11 వేలు. వివరాలకు: 9700062639/ 9849207174

TOURS & TRAVELS

గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడీ+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 8న. ✆ 98662 46466.

భట్టి దంపతులకు సన్మానం


భట్టి దంపతులను గుర్రపు బండిపై ఊరేగింపుగా తీసుకెళ్తున్న గ్రామస్థులు

చింతకాని, న్యూస్‌టుడే: మెట్టప్రాంతమైన వందనం, కొదుమూరు గ్రామాలకు ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చి బీడు భూములను సస్యశ్యామలం చేసిన మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క, ఆయన సతీమణి నందినిలను వందనం గ్రామస్థులు గురువారం ఘనంగా సత్కరించారు. భట్టి దంపతులను గుర్రపు బండిపై ఎక్కించి ఊరేగింపుగా గ్రామంలో ప్రధాన వీధులన్నింటిలో ప్రదర్శన నిర్వహించారు. దశాబ్దాలుగా తాము ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం అయిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భట్టి దంపతులపై పూలవర్షం కురిపిస్తూ డప్పు మేళాలతో స్వాగతం పలికారు. తనను గెలిపించిన ప్రజల సమస్యలు పరిష్కరించేంత వరకూ తాను సేవకుడిలా పని చేస్తానని ఎమ్మెల్యే భట్టి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎత్తిపోతల పథకం ఛైర్మన్ కొండపర్తి గోవిందరావు, ఉపాధ్యక్షుడు వేముల యాదగిరిరావు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, రైతులు సంజీవరెడ్డి, మోహన్, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు భాస్కర్‌రావు, ఎత్తిపోతల పథకం మాజీ ఛైర్మర్ అప్పారావు పాల్గొన్నారు.

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 3 విజేతలు

1. కె. శారద, హైదరాబాద్; 2. పరిణిత సాయి, ఖమ్మం; 3. తాళ్ల నర్మద, మంచిర్యాల; 4. ఎల్. మీనా, బిచ్కుంద; 5. డి. మల్లీశ్వరి, కొత్తగూడెం; 6. బి. లావణ్య, హైదరాబాద్; 7. ఈ. వాణి, మంచిర్యాల; 8. ఎన్. శారద, జన్నారం; 9. ఎ. హరిత, హైదరాబాద్; 10. అలేఖ్య, బెల్లంపల్లి, మంచిర్యాల. విజేతల వివరాలు ఈనాడు డాట్‌నెట్ చూడవచ్చు.

మధిర ఆర్టీసీ డిపోకి నాలుగు కొత్త బస్సులు

మధిర పట్టణం, న్యూస్‌టుడే: మధిర ఆర్టీసీ డిపోకు నాలుగు కొత్త మినీ పల్లె వెలుగు బస్సులు మంజూరయ్యాయి. వీటిని మధిర-విజయవాడ రూట్లో నడుపనున్నట్లు డిపో మేనేజరు శ్రీహర్ష తెలిపారు. విజయవాడ రూట్లో నడిచే ఈ బస్సులు కంచికచర్ల బస్టాండ్ తర్వాత కేవలం ఒకే ఒక్క హాల్టింగ్‌తో విజయవాడ తక్కువ సమయానికే చేరుకుంటాయని చెప్పారు. ఈ బస్సుల్లో ఎటువంటి పాస్‌లకు అనుమతి లేదని దూరప్రాంత ప్రయాణికులకు సౌకర్యవంతంగా నడిపేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా డీఎం కోరారు.

ఆబ్కారీ పోలీసులకు అవార్డులు

ఖమ్మం సారథినగర్, న్యూస్‌టుడే: గుడుంబా రహిత తెలంగాణ డ్రైవ్‌లో అత్యంత ప్రతిభ చూపిన ఆబ్కారి అధికారులు, సిబ్బందికి రాష్ట్రప్రభుత్వం గురువారం హైదరాబాదు ఎక్సైజ్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక ప్రోత్సాహక అవార్డులు అందజేసింది. ఈ అవార్డులను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ అకున్ సబర్వాల్ అందజేశారు. జిల్లాలో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలను సాధించి గుడుంబా రహిత ఖమ్మంగా మార్చడంలో అత్యంత చొరవ చూపి శ్రమించిన సి.ఐ.లు కె.రాజు, మోహన్‌బాబు, కె.విజయ్‌కుమార్, ఎస్.ఐ.లు రాజిరెడ్డి, ఎస్.కె.ముబాషిర్, కానిస్టేబుళ్లు వై.సుమంత్‌ఖన్న, టి.నిర్మల ఈ అవార్డులు అందుకున్నారు. వీరికి ఉన్నతాధికారులు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన అధికారులు, సిబ్బందిని ఖమ్మం జిల్లా ఉప కమిషనర్ జి.అంజన్‌రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.సోమిరెడ్డి అభినందించారు.


ఉన్నతాధికారి అకున్‌సబర్వాల్‌తో జిల్లా నుంచి అవార్డులు అందుకున్న అధికారులు, సిబ్బంది

వెంటాడిన మృత్యువు

- మోటారు మరమ్మతుల్లో విద్యుదాఘాతం
- హిమాంనగర్‌లో యువరైతు మృతి, ఇద్దరికి గాయాలు
- దసరాకు ముందు అదే కుటుంబంలో పెను విషాదం


సంతోష్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

ఏన్కూరు, న్యూస్‌టుడే: గత దసరా పండగకు ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కుటుంబానికి చెందిన ఇద్దరు మృత్యువాత పడ్డారు. ఇప్పుడు సంక్రాంతికి ముందు అదే కుటుంబానికి చెందిన మరో యువకుడు విద్యుదాఘాతంతో మృత్యులోగిలికి చేరాడు. విధి పెట్టిన విషమ పరీక్షలో విలవిల్లాడిన ఓ కుటుంబం విషాద గాథ ఇది. ఏన్కూరు మండలం హిమాంనగర్‌కు చెందిన లకావత్ రాంలాల్, అచ్చమ్మలకు విజయ్, సంతోష్ ఇద్దరు కుమారులు. విజయ్ దివ్యాంగుడు కాగా వారికున్న భూమిని సాగు చేయిస్తున్నాడు. ఐటీఐ వరకు చదివి అతని తమ్ముడు సంతోష్ గత ఏడాది నుంచి అన్నకు వ్యవసాయంలో చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. గ్రామం సమీపంలోని తమ పొలంలోనున్న ఓ వ్యవసాయ మోటారు మరమ్మతులకు గురైంది. దీంతో గురువారం ఉదయం రేపల్లెవాడకు చెందిన మెకానిక్ నవీన్, మామ సర్దార్, బావ ఉపేందర్, మరో ఇద్దరు స్థానికులను మరమ్మతుల కోసమని సంతోష్ వెంటబెట్టుకెళ్లాడు. మోటర్‌ను బాగుచేసిన అనంతరం పైపులను బోరు లోపలకు దించుతుండగా.. పొడవాటి ఇనుప పైపు అదుపు తప్పి పక్కనే ఉన్న విద్యుత్తు నియంత్రిక తీగలపై పడింది. దీంతో ఆ పైపునకు విద్యుత్తు సరఫరా కావడంతో సంతోష్, నవీన్, ఉపేందర్ విద్యుదాఘాతానికి గురయ్యారు. మిగిలిన వారంతా వెంటనే అప్రమత్తమయ్యారు. స్థానికులతో కలిసి బాధితులను హుటాహుటిన ఏన్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంతోష్, నవీన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం తరలించారు. వీరిలో సంతోష్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. నవీన్ శరీరంపై కాలిన గాయాలు కాగా, మరో యువకుడు ఉపేందర్ చేతులకు గాయాలయ్యాయి. వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పొలానికి వెళ్లిన కొడుకు తిరిగి విగతజీవిగా రావడంతో తల్లి అచ్చమ్మ గుండె పగిలింది. కొడుకు మృతదేహాన్ని చూసి సొమ్మసిల్లింది. తమకు అండగా ఉంటాడని ఆశలు పెంచుకున్న తనయుణ్ని మృత్యువు కబళించడంతో ఆ తల్లి తల్లడిల్లింది. దసరా పండగకు ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలో సంతోష్ కుటుంబానికే చెందిన ఇద్దరు మృత్యువాతపడడాన్ని గుర్తుచేసుకుని బాధిత కుటుంబీకులు రోదించిన తీరు చూపరులను కలచివేసింది.


సంతోష్ (పాతచిత్రం)

అప్పుడు త్రుటిలో తప్పించుకున్నా..

గత ఏడాది సెప్టెంబర్ 23న సంతోష్ తాత అల్సారాం, నాయనమ్మ లాలమ్మతో పాటు బాబాయిలు, పిన్నమ్మలు, మేనత్తలు భద్రాచలం దైవదర్శనానికి బయల్దేరి వెళ్లారు. వారు వెళ్లే ట్రాక్టరు ఊరికి సమీపంలోనే పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో నాయనమ్మ, పిన్నమ్మ శాంతి మృతిచెందారు. మేనత్త రాంబాయికి కాలు తొలగించారు. బాబాయిలు, సోదరులకూ గాయాలయ్యాయి. ఆ ప్రమాదంలో సంతోష్ సురక్షితంగా బయటపడ్డాడు. ఆ సమయంలో మృత్యుకోరల్లోంచి బయటపడిన ఆ యువకుడు... నాలుగు నెలల్లోపే విద్యుదాఘాతంతో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. ఐటీఐ వరకు చదివిన తాను ఏదో ఒక ఉద్యోగంలో స్థిరపడాలన్న ఆశలు ఆవిరయ్యాయి.


ప్రమాదం జరిగిన ప్రాంతం

ఇదంతా తలుచుకుంటూ తండ్రి రాంలాల్, తల్లి అచ్చమ్మ, కుటుంబసభ్యులు రోదించే తీరు గ్రామస్థులను కంట తడిపెట్టించింది. సంఘటనా స్థలాన్ని పోలీసులు సందర్శించి దర్యాప్తు చేపట్టారు.

అత్తను హతమార్చిన కోడలు

ముఖంపై దిండుతో అదిమి హత్య

పాల్వంచ, న్యూస్‌టుడే: అత్తా, కోడళ్ల మధ్య జరుగుతున్న కలహాలకు అత్త బలి అయ్యింది. ఇద్దరి మధ్యా తరచూ గొడవల నేపథ్యంలో అత్తను కోడలు హతమార్చింది. పాల్వంచ పట్టణ పరిధిలోని వెంకటేశ్వర హిల్స్ కాలనీకు చెందిన బూర్గుల దుర్గమ్మ(55)ను ఆమె కోడలు భాగ్యరాణి హతమార్చింది. నిద్రిస్తున్న అత్త ముఖంపై దిండుతో అదిమి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసింది. పోలీసుల కథనం ప్రకారం. . దుర్గమ్మ కేటీపీఎస్ ఉద్యోగి. ఆమెకు ఇద్దరు కొడుకులు. చిన్న కొడుకు ఖమ్మంలో ఉంటున్నాడు. పెద్ద కొడుకు రాజేష్ కేటీపీఎస్‌లో తాత్కాలిక అంబులెన్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. దుర్గమ్మ పెద్ద కొడుకు వద్దనే ఉంటోంది. రాజేష్ భార్య భాగ్యరాణికి, అత్త దుర్గమ్మకు చాలా కాలంగా గొడవలు జరుగుతున్నాయి. పది రోజుల క్రితం పట్టణ పోలీసు స్టేషన్‌లో వీరి గొడవకు సంబంధించి కేసు కూడా నమోదు అయింది. ఈ నేపథ్యంలో రాజేష్ బుధవారం రాత్రి విధులకు వెళ్లాడు. ఆయన వెళ్లిన తరువాత అత్తా కోడళ్ల మధ్య మళ్లీ గొడవ జరిగింది. అర్ధ రాత్రి నిద్రిస్తున్న అత్త ముఖంపై కోడలు దిండుతో అదిమి హత్య చేసింది. పాల్వంచ సీఐ రాఘవేంద్రరావు, పట్టణ రెండో ఎస్ఐ రవిలు సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని శవ పరీక్ష కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై సీఐ రాఘవేంద్రరావు మాట్లాడుతూ గొడవలు కారణంగా అత్తను కోడలు హత్య చేసిందని తెలిపారు. విచారణలో పూర్తి వాస్తవాలు తెలుస్తాయని పేర్కొన్నారు.


దుర్గమ్మ మృతదేహం


నిందితురాలు భాగ్యరాణి

గుట్కా పట్టివేత

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: నగరంలో నిషేధిత గుట్కా ప్యాకెట్లను నిల్వచేసిన ఓ ఇంటిపై టాస్క్‌ఫోర్సు, మూడో పట్టణ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి సరకును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మంలోని భక్తపోతన వీధిలో నివాసముంటున్న కొదుమూరు బ్రహ్మం తన ఇంట్లో అక్రమంగా రూ.77 వేల గుట్కా, అంబర్ ప్యాకెట్లను నిల్వ చేశాడు. అక్కడ నుంచి దుకాణాలకు సరఫరా చేస్తూ వ్యాపారం చేస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఆ ఇంటిలో సోదాలు నిర్వహించి సరకును స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. దాడుల్లో టాస్క్‌ఫోర్సు ఎస్సైలు కరుణాకర్, నర్సింహారావు ఉన్నారు. సీఐ వెంకన్నబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు.

● పత్తిమార్కెట్ ప్రాంతంలో సాదం నరేష్ కిరాణం దుకాణంలో రూ.2వేల విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

పోలీసుల అదుపులో ముగ్గురు

- 63 సెల్‌ఫోన్‌లు, రూ.1.9లక్షల నగదు స్వాధీనం

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.6లక్షల విలువైన 63 చరవాణులను, రూ.1.90లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఖమ్మం రెండో పట్టణ పోలీసు స్టేషన్ సీఐ సీహెచ్ రాజిరెడ్డి తెలిపారు. సీఐ కథనం ప్రకారం... విశ్వసనీయ సమాచారం మేరకు ఖమ్మం రైల్వే స్టేషన్‌లో ఎస్సైలు రామారావు, కృష్ణ, క్రైమ్ పార్టీ సిబ్బందితో కలిసి గురువారం ఉదయం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జరిపిన సోదాలలో ముగ్గురిని అదుపులోకి తీసుకుని చరవాణులను, నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. రెండు నెలల క్రితం వారు నగరంలోని మయూరిసెంటర్‌లో ఉన్న వరల్డ్ ఫాస్ట్ కొరియర్‌కు హైదరాబాదు నుంచి వచ్చిన వీటిని వీరు అపహరించినట్లు గుర్తించామన్నారు. మహబూబాబాద్ వడ్డెరకాలనీకి చెందిన బాణోతు రవీందర్, మహబూబ్‌నగర్ జిల్లా కేతేపల్లి గ్రామానికి చెందిన సంగినమోని శివరాములు వీటిని అపహరించి కొన్ని మహబూబాబాద్ గడ్డుగూడెంతండాకు చెందిన ధరావత్ మోహన్‌కు విక్రయించినట్లు గుర్తించామన్నారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని రిమాండ్ చేసినట్లు సీఐ వివరించారు.


పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

ఏసీబీ వలలో కార్మికశాఖ అధికారి

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: లంచం తీసుకుంటూ కార్మిక శాఖ సహాయ కార్మిక అధికారి అవినీతి నిరోధక శాఖ అధికారులకు గురువారం అడ్డంగా దొరికిపోయాడు. ఏసీబీ డీఎస్పీ సత్యనారాయణ తెలిపిక వివరాల ప్రకారం.. ఖమ్మం కార్మిక శాఖ కార్యాలయంలో అంబటి ఏసుపాదం అసిస్టెంటు లేబర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నాడు. నగరానికి చెందిన శ్రీనివాస ట్రావెల్స్ యజమాని బాణోతు శ్రీనివాసరావు తన వాహనానికి రిజిస్ట్రేషన్ అనుమతుల కోసం కార్మికశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. అనుమతులు ఇచ్చే క్రమంలో ఏసుపాదం లంచం ఇవ్వాలంటూ ఒత్తిడి చేశాడు. పనిపూర్తి చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ శ్రీనివాస్‌ను ఇబ్బంది పెడుతున్నాడు. ఈనేపథ్యంలో బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించాడు. దీంతో పక్కా వ్యూహంతో ఏసీబీ అధికారులు ఏసుపాదం అవినీతి బయటపెట్టేందుకు ప్రణాళిక రచించారు. గురువారం సాయంత్రం తన కార్యాలయంలో శ్రీనివాస్ నుంచి రూ.2వేలు లంచం తీసుకుంటుండగా ఏసుపాదంను ప్రత్యక్షంగా పట్టుకున్నారు. నిందితుడిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీఐలు రమణమూర్తి, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విచారణ జరుపుతున్న ఏసీబీ అధికారులు


ఏసుపాదం

కమిషనరేట్ కార్యాలయ ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం పోలీసు కమిషనరేట్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎండీ ఉమర్, ఉపాధ్యక్షునిగా షేక్ కరీం, ప్రధాన కార్యదర్శిగా రమాదేవి, కోశాధికారిగా వి.నర్సమ్మ, ప్రచార కార్యదర్శిగా సుజాత, మరో 5గురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం గురువారం పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సీపీ వారిని అభినందించారు. ఉద్యోగులు సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

డయల్ 100కు 1,553 ఫిర్యాదులు

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో పలు ప్రాంతాల నుంచి 2017 డిసెంబరు నెలలో పోలీసు అత్యవసర సహాయ విభాగం డయల్ 100కు 1,553 ఫిర్యాదులు అందాయని సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. వాటిలో 99 కేసులు నమోదు చేయడం జరిగిందని హత్యాయత్నం 2, దొంగతనాలు 2, సాధారణ ఘాతలు 7, ప్రమాదాలు 71, అనుమానాస్పద మరణాలు 12, ఇతర కేసులు 5 ఉన్నాయని సీపీ ప్రకటించారు. ప్రజలు ఈ సేవలను నిరంతరం వినియోగించుకోవాలని సీపీ సూచించారు.

లారీ ఢీకొని యువకుని మృతి

కామేపల్లి, న్యూస్‌టుడే: లారీ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం గోవింద్రాలలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన హట్కర్ ప్రేమ్‌కుమార్(21) పంట చేను వద్దకు ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. కొత్తలింగాల-డోర్నకల్ రహదారిపై ఖమ్మం వస్తున్న లారీ వేగంగా వచ్చి వెనక నుంచి ఢీకొనడంతో తలకు బలమైన గాయమైంది. దీంతో బాధితుడు అక్కడికక్కడే ప్రాణాలొదిలాడు. మృతుడి తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంజిత్‌కుమార్ తెలిపారు.



సంఘటనా స్థలంలో హట్కర్ ప్రేమ్‌కుమార్ మృతదేహం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి..

- భార్య, కూతురికి గాయాలు

పాల్వంచగ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం, డీసీఎం వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా అతని భార్య, కూతురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. పాల్వంచ మండలం పునుకుల గ్రామానికి చెందిన మాడుగుల చిన్న పిచ్చయ్య(28), తన భార్య రేణుక, బిడ్డ నందినిని తీసుకొని మొండికట్ట గ్రామంలో ఓ శుభకార్యానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో మొండికట్ట మూలమలుపు సమీపంలో ఎదురుగా వస్తున్న డీసీఎం వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టడంతో చిన్న పిచ్చయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో ఆయన భార్య కుడి కాలు విరిగింది. నాలుగేళ్ల నందిని కూడా గాయపడింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది రవికిషోర్(ఈఎంటీ), జానకిరామ్(పైలెట్) క్షతగాత్రుల్ని పాల్వంచ ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం నిమిత్తం కొత్తగూడెం తరలించారు.

పరుగు పందెం సాధన చేస్తున్న క్రీడాకారిణులు



ఆట సైరా..

- ఆటల్లో రాణిస్తున్న గిరిజన విద్యార్థినులు
- 31 జిల్లాల క్రీడాకారులకు గురుకులంలో తర్ఫీదు
- 9 నుంచి ఇంటర్ సొసైటీ పోటీలు

భద్రాచలం, న్యూస్‌టుడే

క్రీడల్లో అత్యుత్తమ స్థాయికి చేరుకోవాలనే పట్టుదల గిరిజన విద్యార్థులను ముందుకు నడిపిస్తోంది. గురుకులాల నిర్వాహకులు ఇలాంటి వారిని గుర్తించి ప్రత్యేక శిక్షణలు అందిస్తు ప్రోత్సహిస్తున్నారు. గురుకుల కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాలతో ఆర్సీవో షేక్ బురాన్ సహకారంతో భద్రాచలం గిరిజన బాలికల గురుకులంలో ప్రత్యేక క్రీడా శిబిరం కొనసాగుతోంది. గత నెల 21న ఆరంభమైన శిక్షణలు ఈనెల 8న ముగియనున్నాయి. వీరు ఈనెల 9 నుంచి 12 వరకు హైదరాబాద్‌లో జరిగే ఇంటర్ సొసైటీ లీగ్ స్పోర్ట్ మీట్‌లో తలపడనున్నారు. ఎన్నో వడపోతల తర్వాత వీరు ఇక్కడ ఇచ్చే శిక్షణలకు ఎంపికయ్యారు. రాష్ట్రంలో పలుచోట్ల క్రీడా మెలకువలను నేర్పిస్తున్నారు. ఒక్కోచోట ఒక్కో అంశాన్ని బోధిస్తున్నారు. భద్రాచలంలో అథ్లెటిక్స్ అంశానికి సంబంధించిన శిక్షణలు ఇస్తున్నారు. ఇటీవల అంకంపాలెంలో 1200 మంది క్రీడాకారిణులు తలపడగా వీరిలో సుమారు 250 మంది అత్యుత్తమ ప్రతిభ చాటారు. ఇందులో అథ్లెటిక్స్ అంశంలో 75 మంది బాలికలకు ఇక్కడ తర్ఫీదు ఇస్తున్నారు. పాఠశాల, కళాశాల చదివే వారు ఆటల మెలకువలను నేర్చుకుంటున్నారు. వాలీబాల్‌లో రాణించేందుకు కూడా నిపుణులు బోధన సాగిస్తున్నారు.

మన్నెం దమ్ము చూపిస్తాం
ఇర్పా శ్రీలత, ములకలపల్లి



అంకంపాలెంలో సీఈసీ చదువుతున్నాను. అథ్లెటిక్స్‌లో రాణించాలన్నది నా కల. దీన్ని సాధించేందుకు శ్రమిస్తున్నాను. హరియానా, గుజరాత్, మహబూబ్‌నగర్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో బహుమతులు సాధించాను. 400, 800 మీటర్ల పరుగు పందెంలో విజయం సాధించి మిగతా వారిలో స్ఫూర్తి నింపాలని ఉంది. చదువులో వెనకబడకుండా ఉండేలా ఈ శిబిరం నిర్వహిస్తున్నారు.

ప్రోత్సాహించడంతో మరింత ఉత్సాహం
చాపా వాణి, దమ్మపేట



కుటుంబ సభ్యులతో పాటు ఉపాధ్యాయులు, అధికారుల ప్రోత్సాహంతో మరింత ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటున్నాం. దేశం గర్వించే స్థాయిలో రాణించాలని పట్టుదలతో కృషి చేస్తున్నాం. జావెలిన్ త్రో పోటీలు హర్యానాలో జరగగా నేను చూపించిన ప్రతిభకు అక్కడి వారు ప్రత్యేకంగా అభినందించారు. మెదక్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించాను.

ఒలింపిక్‌లో ఆడాలని ఉంది: భూక్యా శైలజ, భద్రాచలం గురుకులం



ఒలింపిక్ పోటీలకు ఎంపిక అవ్వాలని ఇటీవల మహారాష్ట్రలో జరిగిన పోటీలకు వెళ్లాను. ప్రతిభ చాటినప్పటికీ కొన్ని కారణాలతో ఎంపిక కాలేదు. నా చిరకాల కోరిక ఒలింపిక్ క్రీడల్లో పాల్గొనడమే. ఇందుకు తగిన శ్రమ చేస్తున్నాను. 800, 1500 మీటర్ల పరుగు పందెంలో రాష్ట్ర, జాతీయ స్థాయి బహుమతులు సాధించాను. హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్ పోటీల్లో గుజరాత్, కేరళలో పాల్గొన్నాను. రంగారెడ్డి జిల్లాలో 800 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి పొందాను.

నిపుణుల బోధనలు ఉన్నతికి దోహదం - సీహెచ్ అశ్విని, ఏటూరునాగారం



మాది వ్యవసాయ కుటుంబం. బైపీసీ చదువుతున్నాను. వాలీబాల్ క్రీడపై ఉన్న మక్కువతో అందులో పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. పంజాబ్, గుంటూరులో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చాటాను. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేలా శిక్షణలు అందిస్తున్నారు. నిపుణులు చెబుతున్న మెలకువలు పాటించి ఉన్నత స్థాయికి చేరుకుంటాం.

ఉత్తమ అథ్లెటిక్‌గా రాణించాలని:
పాయం. దివ్య మాధవి



మహారాష్ట్ర, హరియానా, కేరళలో జరిగిన జాతీయ అథ్లెటిక్ పోటీల్లో పాల్గొని ఉత్తమ క్రీడాకారిణిగా గుర్తింపు పొందాను. చదువుతో పాటు అథ్లెటిక్‌లో రాణించాలని ఉంది. ఇందుకు అందిస్తున్న ప్రోత్సాహం బాగుంది. ఒలింపిక్ స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాను.



వాలీబాల్ ఆడుతున్న గిరిజన క్రీడాకారిణులు

ఉదయం.. సాయంత్రం శిక్షణలు
కె.అశ్విని, అసిఫాబాద్



మాది వ్యవసాయ కుటుంబం. మా జిల్లాలో 9వ తరగతి చదువుతున్నాను. కర్ణాటకలో జరిగిన జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చాటాం. ఉదయం 5 గంటల నుంచి 9 వరకు సాయంత్రం 4 నుంచి 6.30 వరకు తర్ఫీదునిస్తున్నారు. గురుకులం నుంచి అందిస్తున్న మెనూ బాగుంది. ఇక్కడి వాతావరణం అనుకూలంగా ఉండటం వల్ల రానున్న పోటీలో మా సత్తా చాటుతాం.

ప్రత్యేక మెనూ అమలు చేస్తున్నాం
దేవదాస్, శిబిర నిర్వాహకులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్



రాష్ట్రంలోని 31 జిల్లాల నుంచి ఎంపికైన 75 మంది క్రీడాకారిణులు ఇక్కడ శిక్షణ పొందుతున్నారు. 12 మంది వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో వాలీబాల్, అథ్లెటిక్స్ అంశాలలో మెలకువలను నేర్చుకుంటున్నారు. రోజుకు రూ.50 కేటాయించి నందున ఆటల్లో పాల్గొనే వారికి ప్రత్యేక మెనూ అందిస్తున్నాం. రోజు విడిచి రోజు కోడి కూర ఉంటుంది. గుడ్లు, పండ్లు, మిఠాయిలు అందిస్తున్నాం. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ఉత్తమ క్రీడాకారులను తయారు చేసేందుకు కృషి చేస్తున్నాం. వేర్వేరు చోట్ల నుంచి వచ్చిన అండర్-14, అండర్-16, అండర్-19 విభాగాల విద్యార్థినులకు క్రీడా శిక్షణలతో పాటు చదువులకు ఇబ్బంది లేకుండా బోధన సాగిస్తున్నాం.

అన్ని రకాల గురుకులాలు తలపడతాయి
- పద్దం ప్రసాద్, వ్యాయామ నిపుణులు



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ గురుకులాల్లో రాష్ట్రస్థాయిలో పోటీలు పూర్తయ్యాయి. అక్కడ సత్తా చాటిన వారు గచ్చిబౌలిలో 9 నుంచి జరిగే ఇంటర్ సొసైటీ లీగ్ గేమ్స్, స్పోర్ట్ మీట్‌లో పాల్గొంటారు. ఇప్పటి వరకు గిరిజన గురుకులాలు రాష్ట్ర స్థాయి వరకు పోటీలను నిర్వహించాయి. దమ్మపేట మండలం అంకంపాలెంలో నవంబరు 1 నుంచి 4 వరకు బాలికలకు రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించగా ఉట్నూరులో బాలురకు పోటీలను నిర్వహించారు. అక్కడ ప్రతిభ చాటిన వారు ఇప్పుడు శిక్షణలో ఉన్నారు. అన్ని రకాల గురుకుల యాజమాన్యాల విద్యార్థులు తలపడే పోటీ కచ్చితంగా రసవత్తరంగా ఉంటుంది.

చూడ ముచ్చట.. ఆకృతులు ఇచ్చట

● స్వయం ఉపాధికి బాటలు

● కుట్టు, అల్లికల్లో ఉచిత శిక్షణ

తరుణి

మన్యం మహిళలు ఉచిత శిక్షణతో రాటుదేలుతున్నారు. చూడగానే ఆకట్టుకునే ఆకృతులు తయారు చేసి ఔరా అనిపించుకుంటున్నారు. మహిళలు, యువతులు తమ నైపుణ్యానికి పదునుపెడుతూ ఉపాధికి బాటలు వేసుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలో పుష్పవతి క్రాఫ్ట్ సెంటర్ ఏర్పాటు చేసి కుట్టు మిషన్, ఎంబ్రాయిడరీలో వీరికి ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. ఇప్పటికే వందల సంఖ్యలో మహిళలు ఇక్కడ శిక్షణ పొంది ఉపాధికి బాటలు వేసుకుంటున్నారు.

చర్ల, న్యూస్‌టుడే

ఓ పక్క కుట్టుమిషన్‌పై శిక్షణ పొందుతున్న మహిళలు, యువతులు అందాల ఆకృతులు, గృహోపకరణాల సామగ్రి తయారీలో తర్ఫీదు పొందుతున్నారు. అల్లికల్లో శిక్షణ ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే అందమైన ఆకృతులు తయారీ చేస్తూ చర్ల మహిళలు, యువత తమ కళా నైపుణ్యానికి మరింత పదును పెడుతూ ముందుకు సాగుతున్నారు.

చర్లకు చెందిన గుమ్మడి నవ భారతిది అల్లికలు, ఆకృతుల తయారీలో అందె వేసిన చేయి. ఇది తెలుసుకున్న ప్రముఖ వైద్య నిపుణురాలు ప్రతిభ తన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ సెంటర్‌లో మహిళలకు శిక్షణ ఇవ్వాల్సిందిగా కోరారు. దీంతో అందమైన ఆకృతుల తయారీపై ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. అందుబాటులో ఉన్న వస్తువులతో ఆకృతులను తయారు చేయిస్తూ మహిళల్లో నవ భారతి ఆసక్తి పెంచుతున్నారు. మార్కెట్లో డిమాండ్‌ను బట్టి మహిళలు వినియోగించే చేతి సంచులు, డబ్బు సంచులు తయారు చేస్తున్నారు. కుట్టు మిషన్, ఎంబ్రాయిడరీలో శిక్షణ ఇస్తున్న [illegible] ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నారు. [illegible] బ్యాగుల అల్లికల్లో యువ[illegible] మహిళలు వినియోగించే [illegible], గృహాల్లో అలంకరణ కోసం [illegible] పొందుతున్నారు. ఇళ్లల్లో [illegible] ఆవాలు, ధాన్యం గింజలు [illegible] అందమైన గ్రీటింగ్ కార్డులు [illegible]న్నారు. ఊలుతో గృహాల్లో ఉపయుక్తంగా ఉండే అలంకరణలను తయారు చేస్తున్నారు.



ముత్యాలతో తయారు చేసిన చేతి సంచి





కేంద్రంలో ఆకృతుల తయారీలో శిక్షణ

యువతుల్లో కొత్త ఆలోచనలకు నాంది
గుమ్మడి భారతి, ఆకృతుల తయారీలో శిక్షకురాలు



మన్యం మహిళలకు ఉపాధి బాటలు వేయాలనే మంచి దృక్పథంతో డాక్టర్ ప్రతిభ ఈ క్రాఫ్ట్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇప్పటికే వందల సంఖ్యలో మహిళలు కుట్టు యంత్రం, ఎంబ్రాయిడరీలో శిక్షణ పొందారు. ఉపాధికి బాటలు వేసుకున్నారు. మహిళలు ఖాళీ సమయాన్ని వృథా చేసుకోకుండా ఈ కేంద్రానికి వచ్చి కుట్టు మిషన్‌పై శిక్షణ పొందుతున్నారు. వారిలో కొత్త ఆలోచనలు రావాలనే ఉద్దేశంతో నేను నేర్చుకున్న అల్లికలపై ఇక్కడ యువతులకు శిక్షణ ఇస్తున్నాను.

ఆకృతుల తయారీతో ఆలోచనకు పదును
స్వరూప, నవీన పావని, సునీత, మహాలక్ష్మీ



ఆకృతుల తయారీపై తర్ఫీదు పొందుతున్నాం. ఈ ఆకృతుల తయారీ ద్వారా ఎన్నో కొత్త ఆలోచనలు వస్తున్నాయి. ముత్యాలతో సంచుల తయారీ వంటి అందమైన వస్తువుల తయారీలో తర్ఫీదు పొందుతున్నాం. ప్రస్తుతం మార్కెట్లో లభించే కొత్తకొత్త వస్తువులకు దీటుగా తాము స్వతహాగా అలంకరణ వస్తువులు, ఆకృతులు తయారు చేయాలనే ఆసక్తితో ముందుకు సాగుతున్నాం.

ఈ నగరానికి ఏమైంది...

పీల్చేదంతా విషపూరిత గాలే

మధిర పట్టణం, న్యూస్‌టుడే

ఈ నగరానికి ఏమైంది.. ఎవరూ నోరు మెదపరేం. . స్వచ్ఛమైన గాలిని దూరం చేస్తున్న నాగరిక జీవితం. . ఫలితంగా పీల్చే గాలిని సైతం విష పూరితం చేస్తున్న సూక్ష్మ ధూళి పట్టణాలు, నగరాలకు సవాల్ విసురుతోంది. ఈ ప్రమాదకర తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతూ నగర వాసులను ఆందోళనకు గురి చేస్తున్న పరిస్థితి. రాజధాని నగరంలోనే ఈ పరిస్థితి ఉందనుకుంటే పొరపాటే.. మన జిల్లాలోనూ ముఖ్య ప్రధాన పట్టణాల్లో పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారుతోంది.

స్వచ్ఛమైన గాలిని దూరం చేస్తున్న సూక్ష్మధూళి

మనం నిత్యం పీల్చుకునే గాలి మనకు ప్రాణ వాయువు అందించే దాని కన్నా సగ భాగం రోగాలకు కారణమవుతున్న పరిస్థితి. గాల్లోకి నిత్యం 40 రకాల కాలుష్య ఉద్గారాలు విడుదలవుతుండగా వీటిలో అతిసూక్ష్మ ధూళి కణాలు(పీఎం 2.5), సూక్ష్మ ధూళి కణాలు(పీఎం 10), నైట్రోజన్ ఆక్సైడ్‌లు, సల్ఫర్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ వంటి విష పదార్థాలు ఉంటున్నాయి. ఈ గాలి పీలిస్తే ప్రధానంగా నేత్ర, శ్వాసకోశ, క్యాన్సర్ సంబంధిత వ్యాధులకు దారి తీసే అవకాశం మెండుగా ఉంటుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉభయ జిల్లాల్లోని ఈ ప్రాంతాల్లో...

జిల్లా కేంద్రమైన ఖమ్మంలో బైపాస్‌రోడ్డు, శ్రీశ్రీ సర్కిల్ ఏరియా, మార్కెట్ ఏరియాలోని పత్తి, మిర్చి డస్ట్, వరంగల్ క్రాస్‌రోడ్డు, టీఎన్‌జీవోస్ కాలనీ, గాంధీ చౌక్, దానవాయిగూడెం డంపింగ్ యార్డు ప్రాంతంలో కాలుష్యం ఎక్కువగా ఉంటోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పారిశ్రామిక ప్రాంతాలైన కొత్తగూడెం ప్రధానంగా 5వ ఇంక్లైన్ ఆనందగని, పాల్వంచ రోడ్డులో నవభారత్, కేటీపీఎస్ శాస్త్రీరోడ్, అల్లూరి సీతారామరాజు కూడలి, కొత్తగూడెం ఇంక్లైన్స్ ఏరియాలో వాయు కాలుష్యం ఎక్కువగా ఉంటోంది. గరిమెలపాడు డంపింగ్ యార్డు సమీపాన 2ఇంక్లైన్ ఏరియాలో ఎక్కువ వాయు కాలుష్యం ఉంటుంది. చెత్తా చెదారం వ్యర్థాలను కాలుస్తుండటం వల్ల కాలుష్యం ఏర్పడి దుర్వాసన వస్తోందని ఇటీవల 2వ ఇంక్లైన్, సర్దార్‌పటేల్‌బస్తీ వాసులు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. బూర్గంపాడు వద్ద సారపాక పారిశ్రామిక ప్రాంతంలో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆన్‌లైన్ మానిటర్ ద్వారా కాలుష్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుని కాలుష్య స్థాయిని నియంత్రించుకుంటుంటారు. పాల్వంచలోని బొల్లోరిగూడెం, సీతారామపట్నం, తరకగూడెం, ప్రశాంత్‌నగర్‌కాలనీ, వెంగళరావుకాలనీ, మార్కెట్‌ప్రాంతం, గణపతినగర్, శేఖరం బంజర ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత ఎక్కువగా ఉంటుంటుంది. వైరాలో పాతబస్టాండ్ సెంటర్, బస్టాండ్ సెంటర్, జలాశయం వీధిలో ఎక్కువగా కాలుష్యం నెలకొంటోంది. మధిరలోని వైరా నది ఒడ్డున పట్టణంలో నగర పంచాయతీ ద్వారా సేకరించిన చెత్తనంతా పడేస్తుంటారు. ఈ చెత్తను తరచూ నిప్పుపెట్టి కాలుస్తుండటం వల్ల మధిర-నందిగామ ప్రధాన రహదారిలో రాకపోకలు సాగించే వాహనదారులు ముక్కులు మూసుకుని భరించలేని వాతావరణంతో ప్రయాణించాల్సి వస్తోంది. ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయం వైపు ఉన్న బైపాస్ రోడ్డులోనూ, బస్టాండ్ రోడ్డులో రైల్వే ట్రాక్ ప్రక్కన సైతం చెత్తను తగలబెడుతుండటంతో వాయు కాలుష్యం తీవ్రంగా ఉంది. ముదిగొండ పారిశ్రామిక ప్రాంతంలోని గ్రానైట్ క్రషర్ మిల్లుల నుంచి ఎక్కువగా వాయు కాలుష్యం జరుగుతుంది. మిరప పరిశ్రమ వద్ద మిరప నుంచి ఆయిల్ తీసే క్రమంలో తీవ్రమైన ఘూటుతో వాయు కాలుష్యం నెలకొంది. ప్రధాన పట్టణాలు, నగరాలతో పాటు పల్లెల్లోనూ ఎక్కువ మంది ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను వీధుల వెంట తగలబెట్టడం వల్ల తీవ్రమైన వాయు కాలుష్యం వెలువడుతోంది.





చెత్తను ఇలా కాల్చేస్తుండటంతో తీవ్ర వాయు కాలుష్యం

వ్యాధులకు ప్రధాన కారకాలు దుమ్ము ధూళి
డా.బాలాజీ నాయక్, ప్రభుత్వ వైద్యాధికారి



ప్రస్తుత సమాజంలో వాయు కాలుష్యం భయంకరంగా మారింది. శ్వాస సంబంధిత, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. బ్రాంకైటిస్, ఊపిరితిత్తుల కాన్సర్, న్యూమోనియా, లుకేమియా వంటి వాటితో పాటు హృదయ సంబంధిత వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. ఎక్కువ సమయం కాలుష్యంలో ఉండటం వల్ల పుట్టబోయే పిల్లలు రుగ్మతల బారిన పడతారు. కార్బన్ మోనాక్సైడ్, డయాక్సైడ్, సల్ఫేట్ వంటివి వాహనాల ద్వారా, పారిశ్రామిక వాడల్లో ఇంధనాలు మండించడం వల్ల ఎక్కువ మొత్తంలో విడుదలవుతాయి. ఏడాదికి ప్రపంచవ్యాప్తంగా వాయు కాలుష్యం వల్ల 7 మిలియన్‌ల మంది చనిపోతున్నారు. కాలుష్య నియంత్రణపై ప్రభుత్వాలు, ప్రజలు ఎక్కువ దృష్టి సారిస్తేనే భవిష్యత్ ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చు.



కాచనపల్లిలో తానందించిన పుస్తకాలతో సాధిక్.. చిత్రంలో హెచ్‌ఎం నాగమణి

అలుపెరుగని అక్షర యజ్ఞం

- పాఠశాలలకు పుస్తక వితరణ
- గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి
- ఆదర్శం.. సాధిక్ దంపతుల ఆశయం

స్ఫూర్తి

గుండాల, న్యూస్‌టుడే

నాలుగు దశాబ్దాల క్రితం.. ఓ పేదింటి కుర్రాడికి చదువంటే ఎనలేని ఆసక్తి ఉండేది. కానీ నచ్చిన పుస్తకాన్ని కొనుక్కునే స్థోమత ఉండేది కాదు. పోనీ గ్రంథాలయాన్ని ఆశ్రయిద్దామంటే అవీ అందుబాటులో ఉండేవి కావు. అయినా గురువుల బోధనలే అన్నీ అయ్యాయి. క్రమశిక్షణ, పట్టుదలతో విద్యనభ్యసించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీజీ పట్టా పొందారు. అక్కడా స్నేహితుల గాథల్లో పుస్తకాల కొరత చర్చకు వచ్చేది. ఆ తర్వాత వృత్తి జీవితంలో పాత్రికేయునిగా దశాబ్దాల పాటు సమాజానికి సేవలందించారు. కానీ, ఆయన మదిని ఎప్పటికీ ఓ ఆలోచన తడుతూ ఉండేది. ఎలాగైనా పేద విద్యార్థులకు 'విజ్ఞాన భాండాగారాలను చేరువ చేయాలని' తపన పడేవారు. ఆ తపనలోంచి పుట్టుకొచ్చిందే 'అడవి తల్లికి అక్షర తోరణం'. గత మూడేళ్లలో తన సతీమణి సహకారంతో లక్షల పుస్తకాలను పేద పిల్లలు చదివే పాఠశాలలకు చేర్చిన ఆ వ్యక్తే.. సాధిక్. ఆయనో నడిచే 'విజ్ఞాన గని.' విశిష్ట వ్యక్తిత్వం ఆయన సొంతం.

సాధిక్ (53) స్వగ్రామం పూర్వ వరంగల్ జిల్లా వర్ధన్నపేట. తల్లిది ఖమ్మం జిల్లా కల్లూరు. చదువు, ఇతర అవసరాల కోసం సాధిక్ కుటుంబం కల్లూరుకు మకాం మార్చింది. 1వ తరగతి నుంచి 10 వరకు ఖమ్మంలో, ఇంటర్ కల్లూరులో, డిగ్రీ ఖమ్మంలో.. ఆపై పీజీ హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో చదివారు. పీజీ చదివే సమయంలో పలు రాష్ట్రాల నుంచి వచ్చిన వారు స్నేహితులయ్యారు. చిన్నప్పుడు తాము చదువుకునే సమయంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా పుస్తకాలు కొనుక్కోలేక పడ్డ ఇబ్బందులను సాధిక్‌తో తరచూ చెప్పేవారు. ఇవే ఇబ్బందులనూ ఆయనా అనుభవించారు. అప్పుడు ఆయన మదిలో మెదిలిన ఆలోచనే.. 'అడవి తల్లికి అక్షర తోరణం'. మన్యం ప్రాంతాల్లో చదువుకునే పేద పిల్లలకు అవసరమైన పుస్తకాలను ఓ తోపుడు బండిపై అందజేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. పీజీ పూర్తి చేసిన తర్వాత సాధిక్ 1986 నుంచి 2005 సంవత్సరం వరకు హైదరాబాద్‌లోని పలు దినపత్రికలు, ఛానళ్లలో పాత్రికేయునిగా పనిచేశారు. ఆ తర్వాత కల్లూరులోనే స్థిరపడ్డారు. తాను ఇంటర్మీడియట్ చదివే రోజుల్లో కల్లూరుకే చెందిన ఉషా దయాళ్‌ను ప్రేమించిన సాధిక్.. ఆమెనే తన జీవిత భాగస్వామిని చేసుకున్నారు. ఇద్దరికీ సాహిత్య పుస్తకాలంటే అంటే ఎంతో ఇష్టం. ఇద్దరూ కలిసి గ్రంథాలయానికి వెళ్లి పఠనం చేసేవారు. ఎమ్మెస్సీ అగ్రికల్చర్ పూర్తిచేసిన ఉషా.. 1991లో ఖమ్మంలో వ్యవసాయ శాఖలో అధికారిణిగా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం వరంగల్ జిల్లాలో జేడీగా పనిచేస్తున్నారు. సాధిక్ దంపతులకు సంతానం లేకపోవడంతో పేదపిల్లలే తమ పిల్లలుగా భావిస్తుంటారు. తాము సంపాదించిన డబ్బును గ్రంథాలయాల వ్యాప్తికి, పుస్తకాల వితరణకు వెచ్చించడం ప్రారంభించారు. గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలనీ చూస్తున్నారు.



ఓ పాఠశాల చిన్నారులతో సాధిక్, ఉషా దంపతులు

తోపుడు బండితో ప్రయాణం..

2015, ఫిబ్రవరి 22న హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ నుంచి 'అడవి తల్లికి అక్షర తోరణం' అనే సంచార గ్రంథాలయం తోపుడు బండిపై ప్రారంభమైంది. రెండు నెలల్లో 350 కి.మీ. ప్రయాణం చేసిన సాధిక్.. తాను సొంతంగా కొనుగోలు చేసిన పుస్తకాలను మార్గంలోని పాఠశాల, గ్రామ గ్రంథాలయాలకు వితరణగా అందిస్తూ వచ్చారు. ఆ తర్వాత రెండో దఫా కుగ్రామాలకు వెళ్లాలనే లక్ష్యంతో పూర్వ హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్, వరంగల్ జిల్లాలో ప్రధాన రహదారులనేవి ఎక్కకుండా 100 రోజుల్లో 1000 కి.మీ. ప్రయాణం చేశారు. మారుమూల ప్రాంతాల్లోని వేల పాఠశాలలను సందర్శించి.. లక్షల పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం బస్తీలో 'పుస్తకాల పండగ' పేరుతో వరంగల్ పట్టణంలోని 26 మురికి వాడల్లో పర్యటించారు. ముఖ్యంగా గిరిజన పల్లెలు, కుగ్రామాలకు వెళ్లాలనే సంకల్పంతో 'అడవి తల్లికి అక్షర తోరణం' అనే పేరుతో ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో తోపుడు బండిపై పుస్తకాలతో కలియదిరుగుతున్నారు. ఇది తెలిసిన గుండాల మండలం కాచనపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం ధనసరి నాగమణి విజ్ఞప్తి మేరకు సాధిక్ స్పందించారు. ఆమె అభ్యర్థన మేరకు 28న జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో లక్ష పుస్తకాలను పాఠశాలకు వితరణగా ఇచ్చారు. ప్రస్తుతం ఆయన ఇదే మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శిస్తున్నారు.

50 గ్రంథాలయాల ఏర్పాటే లక్ష్యం: సాధిక్

చదువుపై ఆసక్తి గల పేద పిల్లలున్న ప్రాంతాల్లో విజ్ఞాన భాండాగారాలను నెలకొల్పడం మా లక్ష్యం. కాచనపల్లి సందర్శన సందర్భంగా జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ దిండిగాల రాజేందర్‌తో ఈ విషయమై చర్చించాం. జిల్లాల్లో మేం స్వయంగా 50 గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తానని ఆయనకు హామీ ఇచ్చాం. కాచనపల్లి పాఠశాలలో పది ఫలితాల్లో నూరు శాతం మార్కులను సాధించే ఒక్కో విద్యార్థికి రూ.25,000, కృషిచేసే ఉపాధ్యాయ సిబ్బందికి రూ.లక్ష ప్రోత్సాహకంగా ఇస్తానని ప్రకటించా. మేం అందజేసే పుస్తకాల్లో ఇతిహాసాలు, నీతి కథలు, పాఠ్యాంశాలు, ఆంగ్ల వర్ణమాల, చేతి రాతను మెరుగుపర్చుకునే పుస్తకాలు, పెద్ద బాలశిక్షలు, ప్రముఖుల రచనలు, సామాజిక పరిజ్ఞానం, పరిసరాల విజ్ఞానానికి సంబంధించినవి ఉంటాయి. హైదరాబాద్, ముఖ్య నగరాల్లో అందుబాటులో ఉన్న చోటల్లా పుస్తక సేకరణ జరుపుతుంటాను. పేద పిల్లల్లో విజ్ఞానాన్ని పెంపొందించడమే లక్ష్యంగా, నా సతీమణి ఉషా సహకారంతో కొన్నేళ్లుగా 'అక్షర యజ్ఞం' చేపట్టా.

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!


ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

honest - ఆనెస్ట్

honor - ఆనర్



ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటి చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.


✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనోప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.

బింబా & బబ్లూ — అండమాన్‌లో సాహసాలు 2



సబ్జెక్ట్ ల్యాబ్ — సోషల్

కనుక్కోండి!


ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?





పూర్తి చేస్తారా?

గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి



మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

స్కూల్ సవాల్

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎవ్‌సివిఇఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట

సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్:
టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com

ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే,
మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
– ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

శిక్షణ చేపట్టి సౌకర్యాలు పెంచాలి

- జిల్లాకో బాస్కెట్‌బాల్ ఉడెన్ కోర్టు కావాలి
- జాతీయ క్రీడాకారుల మనోగతం

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బల్ పోటీల్లో పాల్గొనేందుకు ఖమ్మం వచ్చిన వారంతా సీనియర్ క్రీడాకారులు. వారిలో జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన వారున్నారు. మరికొందరు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన వారున్నారు. అందరిలో ఒకే ఆందోళన.. మేము ఎదివచ్చిన నాటి పరిస్థితులు, సదుపాయాలు, శిక్షణలు నేటి యువతరానికి అందుబాటులో లేవని వారు కలత చెందారు. రాష్ట్రంలో కొనసాగిన పరిస్థితులు మిగిలిన క్రీడలపై ఎలా ఉన్నా బాస్కెట్‌బాల్‌పై తీవ్ర ప్రభావం చూపాయనే భావన వ్యక్తమయ్యింది. క్రీడాకారుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇలాంటి తరుణంలో శిక్షకుల నియామకం జరగాలి, అకాడమీలు ఏర్పాటు కావాలి. ఇండోర్ ఉడెన్ కోర్టులు జిల్లాకు ఒకటైనా అందుబాటులోకి రావాలని సీనియర్ క్రీడాకారులు కోరుతున్నారు. ఈ అంశంపై రాష్ట్ర బాస్కెట్‌బాల్ రంగం ఉద్ధండ క్రీడాకారులుగా ఎదిగి ఉద్యోగాలు పొందిన కొందరు క్రీడాకారులను 'న్యూస్‌టుడే' పలకరించింది.

కరీంనగర్ జట్టును గమనించండి చాలు

–వినయ్ యాదవ్, సెంట్రల్ ఎక్సైజ్ జట్టు కెప్టెన్



క్రమబద్ధంగా సాగే శిక్షణలు ఎప్పుడు ఫలితాలనిస్తాయి. మైదానానికి వచ్చి ఆడుకోమంటే ఇష్టం ఉన్న రోజు వెళ్తారు. లేకుంటే అంతే. క్రీడా పాఠశాలలు, అకాడమీల్లో మినహాయింపులు, వెసులుబాటులు ఉండవు. దీంతో శిక్షణ ఒక క్రమపద్ధతిలో ఉంటాయి. అందుకే అక్కడ ఫలితాలు వస్తాయి. గతంలో మన రాష్ట్రంలో ఉన్న ప్రాంతీయ క్రీడా వసతి గృహాల్లోంచే మేము ఎదిగి వచ్చాము. ఇక్కడ జరుగుతున్న పోటీల్లో కరీంనగర్ జట్టు ఆట ఎంతో బాగుంది. ఎందుకంటే వారంతా కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ నుంచి వచ్చిన క్రీడాకారులు. జాతీయ స్థాయిలో చూసిన ప్రతిభను వారు ఇక్కడ ప్రదర్శించారు. క్రీడా పాఠశాలలు, క్రీడా వసతి గృహాలు ఉన్నంత కాలం ప్రతిభ వెలుగు చూసింది. అలాంటి రోజులు రావాలి. రాష్ట్రంలో శిక్షకుల సంఖ్య పెరగాలి.



పెవిలియన్ మైదానంలో బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల ఫైనల్స్ దృశ్యం

ఒలింపిక్ క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి

–పి.బి.శ్రీనాథ్, ఎస్‌బీఐ జట్టు కెప్టెన్



ఒలింపిక్ విభాగంలో ఉన్న క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి. కొందరు చేస్తున్న పనులు ప్రభుత్వానికి తెలియడంలేదు. గుర్తింపులేని క్రీడాలను తెరపై పెద్దగా చూపించి ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను అయోమయంలో పడేస్తున్నారు. హైదరాబాదులో ఒక చోట ఇండోర్ బాస్కెట్‌బాల్ కోర్టు ఏర్పాటు చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేశాక ఒక అధికారి అదే స్థలాన్ని మరో సరదా క్రీడకు కేటాయించారు. క్రీడారంగంపై అవగాహన లేని వారు అధికారులుగా వస్తున్న సందర్భంలో అనేక నష్టాలు జరుగుతున్నాయి. ఇలాంటి విషయాలు ప్రభుత్వానికి చేరడంలేదు. క్రీడా వసతి గృహాల ఆవశ్యకత ముఖ్యంగా బాస్కెట్‌బాల్ రంగంలో పెరిగింది.

ఉడెన్‌కోర్టులో రాణించలేరనేది అపోహ మాత్రమే

–గాయత్రి, రైల్వే క్రీడాకారిణి



సిమెంట్, మట్టి కోర్టుల్లో ఆడేవారు ఉడెన్‌కోర్టులో ఆడలేరనేది అపోహ మాత్రమే. మనదేశంలో ఉడెన్ కోర్టులు చాలా తక్కువ. ఇలాంటివి పాఠశాలలు ఏర్పాటు చేసుకోవచ్చు. కొన్ని పాఠశాలల్లో ఇలాంటి సదుపాయాలు ఉన్నా అక్కడి ఫీజులు మధ్యతరగతి వారు అటు చూసే పరిస్థితి లేదు. క్రీడాకారులంతా మధ్యతరగతి నుంచే వస్తారు. గ్రామీణ ప్రాంతాల నుంచే ఉంటారు. ఇలాంటి వారు ఎక్కడ సాధన చేస్తున్నామనే విషయం వదిలిపెట్టి తనపై తాను నమ్మకం పెంచుకోవాలి. పట్టుదలగా రాణించాలి. జట్టులో పొట్టి, పొడుగు అందరూ కావాలి.

రెండు రాష్ట్రాల్లో కొరవడుతున్న ఫలితాలు

–దివ్య, రైల్వే క్రీడాకారిణి



నేను తమిళనాడు రాష్ట్రం నుంచి వచ్చాను. తమిళనాడులో క్రీడా వసతి గృహాలు ఉన్నాయి. అక్కడ నిరంతర శిక్షణ ఉంటుంది. మెరుగైన ఫలితాల కోసం కృషి జరుగుతోంది. 2015లో మాజట్టు జాతీయ స్థాయిలో పతకం సాధించిన ఫలితంగా మాకు భారతీయ రైల్వే ఉద్యోగాలిచ్చింది. ఇలా జాతీయ స్థాయి పతకాలు ఉంటేనే ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఈ పతకాలులేక తెలుగు రాష్ట్రాల్లోని క్రీడాకారులు ఉద్యోగాలకు దూరమవుతున్నారని తెలుస్తోంది. రైల్వే సంస్థ క్రీడాకారులను ప్రోత్సహించి, అండగా నిలిచే అతిపెద్ద సంస్థ. ప్రతిభ ఉంటే ఇక్కడ ఉద్యోగం సాధించవచ్చు.

గతంతో పోలిస్తే ప్రోత్సాహం తగ్గింది

–వెంకటేశ్వరావు, టీఎస్ ఆర్‌టీసీ శిక్షకుడు



బాస్కెట్‌బాల్లో నిరంతర శ్రమ ఉంటేనే రాణించగలుగుతారు. సరదాగా తీసుకుంటే ఆట కూడా అంత వరకే ఉంటుంది. ఫలితాలు, పతకాలు తగ్గాయి. క్రీడాకారులకు ప్రోత్సాహకంగా ఉద్యోగాలిచ్చిన సంస్థలు కూడా కొన్ని వెనక్కితగ్గాయి. బ్యాంకులు, ఇతర సంస్థలు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల భర్తీ చేపట్టడంలేదు. ఆ ప్రభావం ఇప్పుడా జట్లపై ఉంది. అంతకుతగ్గట్టుగానే ఫలితాలు ఉంటున్నాయి. రోడ్డు రవాణా సంస్థలో కూడా స్పోర్ట్స్ కోటా నియామకాలు జరపాలని కోరాము. 2002 నుంచి కొన్ని ప్రభుత్వరంగ సంస్థలు క్రీడాకారులను తీసుకునే క్రమంలో దూరంగానే ఉంటున్నాయి.



రిమోట్ కంట్రోల్‌తో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీపీ

నేర రహిత సమాజం కోసం కృషి: సీపీ

- ఖమ్మం గ్రామీణ ఠాణాలో 32 సీసీ కెమెరాలు
- కంట్రోల్ రూంను ప్రారంభించిన సీపీ

ఖమ్మం గ్రామీణం, న్యూస్‌టుడే: నేర రహిత సమాజం కోసం తెలంగాణ పోలీసు కృషి చేస్తుందని నేరాలను నిరోధించడతోపాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణం కలిగిన ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమని పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ అన్నారు. ఖమ్మం గ్రామీణ ఠాణాలో 32 సీసీ కెమెరాల అనుసంధానంతో కంట్రోల్‌రూంను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల శాంతియుత సమాజ నిర్మాణం కోసం స్థానిక దాతలు ముందకు వచ్చి ఆధునిక సాంకేతికత గల సీసీ కెమెరాలను అందజేసినందుకు వారిని అభినందించారు. హైదరాబాద్ తరహా ఆధునిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి ఖమ్మం పోలీసు కమిషనరేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రానున్న రోజుల్లో ఖమ్మంలో నేరాలు చేయాలంటే నేరస్థుల్లో భయం కలిగే విధంగా పోలీసు వ్యవస్థను సాంకేతికంగా ఆధునికీకరిస్తామన్నారు. ఇప్పటికే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా అనేక నేరాలను ఛేదించామని గుర్తుచేశారు. సీసీ కెమెరాల వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. అడిషనల్ డీసీపీ సురేశ్‌కుమార్ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసు కానిస్టేబుళ్లతో సమానమన్నారు. రోజుకు 24గంటలపాటు రక్షణ ఇచ్చే సీసీ కెమెరాలను అన్ని గేటెడ్ కమ్యూనిటీ నివాస సముదాయాల్లో, దుకాణాల ముందు, అపార్టుమెంట్‌లలో, విద్యాసంస్థలు, సినిమా హాల్స్ ముందు, ప్రయివేటు ఆసుప్రతులు, వ్యాపార వాణిజ్య కేంద్రాల వారు, ఆర్థిక లావాదేవీలు నిర్వహించే వారు సీసీ కెమోరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రానైట్ అసోసియేషన్ వారు ముందుకు వచ్చినందుకు వారిని అభినందించారు. కార్యక్రమంలో ఖమ్మం గ్రామీణ ఏసీపీ నరేశ్ రెడ్డి, సీఐ తిరుపతిరెడ్డి, ఎంపీపీ మేళ్లచెర్వు లలిత, జడ్పీటీసీ సభ్యురాలు ధరావత్ భారతి, ఎస్సైలు చిరంజీవి, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పెరిగిన విద్యుత్తు వినియోగం

- అదనంగా 60 మెగావాట్లు డిమాండ్
- 24 గంటల విద్యుత్తు సరఫరాతో ఒత్తిడి

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా పథకాన్ని నూతన సంవత్సరం సందర్భంగా పారంభించింది. దానికి అనుగుణంగానే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్యుత్తు వినియోగం భారీగా పెరిగింది. జనవరి 1వ తేదీన ప్రారంభమైన ఈ పథకంతో ఎన్పీడీసీఎల్ ఖమ్మం సర్కిల్ పరిధిలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో ఒక్కసారిగా 60 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ పెరిగిందని అధికారులు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో సాధారణంగా నిత్యం 300 మెగావాట్ల విద్యుత్తు అవసరం. పథకం ప్రారంభించిన తొలి రెండు రోజులు అదనంగా 80 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ పెరిగింది. తదుపరి రెండు రోజులలో ఇది 60 మెగావాట్లకు చేరింది.

❖ సాధారణంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ సమయంలో 6.27-6.3మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగిస్తుంటారు. పథకం ప్రారంభించిన తొలి రెండు రోజులలో ఇది 2 మిలియన్ యూనిట్లు విద్యుత్తు వినియోగం పెరిగింది. అంటే 8.2 మిలియన్ యూనిట్ల వాడకం నమోదు అయ్యింది. తదుపరి రెండు రోజులు 1.5మిలియన్ యూనిట్లకు వాడకం తగ్గి ప్రస్తుతం 7.7మిలియన్ యూనిట్లకు చేరింది. రైతన్నలు పంటల సాగుకు భారీగా వినియోగిస్తుండటమే దీనికి కారణమని తెలుస్తోంది. మరో నాలుగు రోజులు గడిస్తే రైతుల విద్యుత్తు వినియోగం మరింత తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. విద్యుత్తు వినియోగం భారీగా పెరిగిన ఎక్కడా సరఫరాకు అంతరాయం కలగడం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడంవంటి ప్రభావాలు కనిపించలేదని అధికారులు వివరించారు.



ఆటో స్టార్టర్‌ను తొలగిస్తున్న రైతులు

ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపుకు అవగాహన: ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియదని రైతులు వ్యవసాయ విద్యుత్తు మోటార్లకు ఆటోమేటిక్ స్టార్టర్లను వినియోగిస్తున్నారు. ప్రస్తుతం 24 గంటల సరఫరా అందిస్తుండటంతో తక్షణమే వీటిని తొలగించాలంటూ రైతులకు విద్యుత్తు శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. తొలగించకుంటే జరిగే నష్టాలను వారికి వివరిస్తున్నారు. దీంతో కొందరు స్వచ్ఛందంగా వీటిని తొలగించేందుకు ముందుకు వస్తున్నారు.

పుస్తకం ఆవిష్కరణ

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని పెవిలియన్ మైదానంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న గెత్సేమనే మినిస్ట్రీస్ దహించు అగ్ని వాగ్ధాన మహాసభల్లో భాగంగా గురువారం 'యవ్వనుడా...నీ ప్రేమ ఎవరికి' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దహించు అగ్ని వ్యవస్థాపకులు, ప్రముఖ ప్రసంగీకులు డాక్టర్ థామస్, షీబా థామస్‌లు మాట్లాడుతూ దేవుని యందు నిత్య ప్రేమతో ప్రతి వ్యక్తి శాంతియువతంగా జీవించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పుస్తక రచయిత రాజేష్, గెత్సేమనే మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు యిర్మియా, నిర్వాహకులు ఏసుమణి, విజ్ఞాన్, సామేలు, ఝాన్సీ, రవికుమార్, పౌలు, విజయ్‌థామస్, ఆశీర్వాదం, శ్రీధర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మహాసభల్లో భాగంగా 'యవ్వనుడా...నీ ప్రేమ ఎవరికి' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్ల ఎంపిక



జ్ఞాపికలను అందజేస్తున్న సీజీఎం రమణమూర్తి, సీఐ శ్రీనివాస్

కొత్తగూడెం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఈ నెల 8, 9 తేదీల్లో హైదరాబాద్ జీఎంసీ బాలయోగి అథ్లెటిక్స్ మైదానంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే జిల్లా జట్టును గురువారం ఎంపిక చేశారు. కొత్తగూడెం రుద్రంపూర్‌లోని ఆచార్య జయశంకర్ మైదానంలో నిర్వహించిన ఎంపికల్లో వివిధ ప్రాంతాల నుంచి అభ్యర్థులు పాల్గొన్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా సీజీఎం రమణమూర్తి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ జయశంకర్ మైదానాన్ని కోల్‌ఇండియా స్థాయి పోటీలను నిర్వహించడానికి అనుగుణంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రెండో పట్టణ సీఐ శ్రీనివాస్ యువత క్రీడల్లో రాణించడంతో సాయుధ బలగాల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉండే ప్రాధాన్యం వివరించారు. ఎంపికయిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. జిల్లా అథ్లెటిక్స్ కార్యదర్శి కె.మహీధర్, ఎస్వోటూ జీఎం షాలెంరాజు, డీవైజీఎం(పర్సనల్) సాల్మన్‌రాజు, డీవైజీఎం(సివిల్) సూర్యనారాయణ, సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్, రుద్రంపూర్ సర్పంచ్ లక్ష్మి, తెరాస నాయకులు పాల్గొన్నారు.

ఎంపికైన బాలబాలికల జట్లు

బాలికల జట్టు: ఎం.మేఘన (పాల్వంచ), ఎం.శివాని (పాల్వంచ), నవ్య (ములకలపల్లి), బి.హరిక (భద్రాచలం), ఎ.వందన (కొత్తగూడెం), కె.దీక్షితసాయి (మణుగూరు), దీపిక (మణుగూరు), ప్రణిత (అశ్వాపురం), అమృతవర్షిణి (పాల్వంచ), లిఖితాజ్వాల (ఇల్లెందు), ఎం.సింధు (కొత్తగూడెం)

బాలుర జట్టు: పి.లిఖిత్ (భద్రాచలం), సురేశ్ (అన్నపురెడ్డిపల్లి), ఎస్‌కె.షాహిల్ (కొత్తగూడెం), రాజారత్నం (కొత్తగూడెం), చత్రపతినాథ్ (కొత్తగూడెం), ఆర్.ప్రణయ్ నాయక్ (పాల్వంచ), జి.రవి (అన్నపురెడ్డిపల్లి), కె.రాజేశ్, సాయి, ఎస్‌కె సమీర్ అహ్మద్ (కొత్తగూడెం), ఎండీ.పరహ (కొత్తగూడెం).

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామా
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామా
08:00 క్రేక్ కిడ్స్
09:00 పటాస్
09:30 ఢీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస – (ఉ.6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
- ★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
- ★ సుఖజీవనం (ఉ.10:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
- ★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
- ★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాటీనీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ ఛీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లేవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్టు కూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

SVBC — ఉదయం: 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లికార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

ZEE తెలుగు — ఉదయం: 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

maa — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

GEMINI — ఉదయం: 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

HBO — ఉదయం: 06-00 ది నేక్డ్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్మర్ఫ్స్: ది గ్రేటర్ గుడ్.

ఆధార్ ఉంటేనే ఎరువులు!


ఈపోస్ యంత్రంతో ఎరువులు కొనుగోలు చేస్తున్న యువరైతు

ఎరువులు, విత్తనాల కొనుగోలుకు ఇకనుండి ఆధార్ తప్పనిసరి. ఈపోస్ యంత్రంతోనే ఎరువులను విక్రయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 2018 నుండి ఇది అమలులోకి వచ్చింది. అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మెదక్ జిల్లా నర్సాపూర్ ఏడీఏ సురేఖ, మండల వ్యవసాయాధికారి వెంకటేష్ తెలిపారు. ఇందుకోసం సహకార సంఘాలు, ప్రవేటు దుకాణాల యజమానులకు ఈపోస్ యంత్రంపై శిక్షణ ఇచ్చి వాటిని ఎలా వాడాలో తెలిపారు. దీంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వారు తెలిపారు.

అధిక ధరలను నియంత్రించవచ్చు. రైతులకు ఇచ్చే రాయితీ విత్తనాలు ఎరువులు పక్కదారి పట్టకుండా కేవలం అర్హులకు మాత్రమే చేరుతాయి. రైతులు వరి, మొక్కజొన్న, జొన్న, చెరకు, వేరుశనగ, శనగ, పెసర, మినుము తదితర పంటలను సాగు చేస్తారు. కాని ఎరువుల కోసం దుకాణాల వద్దకు వెళితే కొందరు వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి రైతులను అనేక ఇబ్బందులు కలుగజేస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఇచ్చే రాయితీ పక్కదారి పడుతోందని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం, ఆధార్‌కార్డు చూపించి కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీంతోపాటు రైతు పేరు ఈపోస్ యంత్రంలో నమోదు చేయాలి. అక్కడ రైతు వేలిముద్ర తప్పక వేయాల్సి ఉంటుంది. దీంతో చాలావరకు అవినీతిని నియంత్రించవచ్చు. ఎరువులకు ఆధార్‌కార్డు అనుసంధానం తప్పని అయ్యింది. సహకార సంఘాలు, ప్రవేటు ఎరువుల దుకాణాలకు ఈపోస్ యంత్రాలు తప్పనిసరిగా ఉండాలి. రైతు ఎంత కొనుగోలు చేశారు. వాటిధరలు అన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అధిక ధరలకు విక్రయించే ఎరువుల దుకాణదారుల ఆటలు సాగవు. రైతులకు సరఫరా చేసే డీఏపీ, యూరియా రాయితీలు పక్కదారి పట్టవు. ఇప్పటికే ఎరువులు విక్రయించే దుకాణాలలో ఈపోస్ యంత్రాలను ఏర్పాటు చేసుకున్నారు.

– న్యూస్‌టుడే, నర్సాపూర్ రూరల్ (మెదక్ జిల్లా)

నువ్వు సాగులో జాగ్రత్తలు

వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు

గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంధ్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రా. కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు

ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంధ్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు

ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంధ్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.

మైనారిటీలను మోసగిస్తున్న కేసీఆర్

ఖమ్మం కమాన్‌బజార్, న్యూస్‌టుడే: ముస్లిం మైనారిటీలను ముఖ్యమంత్రి కేసీఆర్ మాయమాటలతో మోసగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర మైనారిటీ విభాగం ఛైర్మన్ ఫక్రుద్దీన్ విమర్శించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా మైనారిటీ విభాగం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని సీఎం హామీ ఇచ్చారని



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మైనారిటీ కాంగ్రెస్ ఛైర్మన్ ఫక్రుద్దీన్

గుర్తు చేశారు. బ్యాంకు కాన్సెంట్ లెటర్‌లతో నిమిత్తం లేకుండా రుణాలు ఇస్తామని చెప్పిన మాటలు ప్రకటనలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. అంకెల గారడీతో కాలం గడుపుతూ కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తోందన్నారు. ముస్లింలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని కోరారు. జిల్లా మైనారిటీ విభాగం పనితీరును ఆయన ప్రశంసించారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు అయితం సత్యం మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేశాయని గుర్తు చేశారు. ప్రతి కార్యకర్త 2019 ఎన్నికలలో పార్టీ విజయం కోసం పనిచేయాలని సత్యం పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా మైనారిటీ ఛైర్మన్ తాజుద్దీన్, రాష్ట్ర కన్వీనర్ ఫజల్, నగర ఛైర్మన్ ఇసాక్, నాయకులు చోటేబాబా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ అరెస్ట్ హేయమైన చర్య: తుళ్లూరి

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఉపవాసదీక్షకు దిగిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణను రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయటం హేయమైన చర్యని ఖమ్మం జిల్లా తెదేపా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య ఒక ప్రకటనలో గురువారం ఖండించారు. మందకృష్ణను చూసి అధికార తెరాస ప్రభుత్వం భయపడుతుందన్నారు. దళిత ప్రజల పట్ల ప్రభుత్వం చాలా చిన్న చూపు చూస్తుందన్నారు. వెంటనే మందకృష్ణను విడుదల చేసి, ఆయనకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

'చిరుధాన్యాల రారాజు.. క్వినోవా'

వైరా, న్యూస్‌టుడే: చిరుధాన్యాల రారాజుగా పేరొందిన అరుదైన పంట 'క్వినోవా'. అంతర్జాతీయ మార్కెట్లో ఎంతో ప్రాధాన్యం ఉన్న ఈ పంటలో అత్యంత పోషకాలున్నాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఈ క్వినోవాను మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన రైతు కందిబండ బాలమురళి రెండెకరాల్లో సాగుచేశారు. గతేడాది ప్రయోగాత్మకంగా ఆయన ఎకరంలో సాగు చేసి మంచి లాభాలను ఆర్జించారు. ఆయన తనకు తెలిసిన కొంత మంది రైతులనూ ఈ దిశగా ప్రోత్సహించారు. ఇల్లెందు, కొణిజర్ల, ఖమ్మం సమీప ప్రాంతాల్లో మరో 10 ఎకరాల్లో ఈ పంట సాగైంది. జిల్లా వ్యవసాయశాఖాధికారి ఝాన్సీ రాణి, కేవీకే ఇన్‌ఛార్జి హేమంత్‌కుమార్, ఏడీ శోభన్‌బాబు, ఏవో పవన్‌కుమార్ గురువారం బాలమురళి సాగుచేసిన పంటను పరిశీలించారు. జేడీఏ మాట్లాడుతూ.. క్వినోవాలో పోషకాలు అధికంగా ఉన్నాయని, ఖర్చుతో కూడుకున్న వాణిజ్య పంటగా దీన్ని చెప్పవచ్చన్నారు.




క్వినోవా పంటను పరిశీలిస్తున్న జేడీఏ

ఎంపికలే మా బాధ్యత.. రుణ మంజూరు బ్యాంకర్లదే!

అధికారుల మాటలకు లబ్ధిదారుల్లో అయోమయం

ఖమ్మం నగరపాలకం, న్యూస్‌టుడే: అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడమే మా బాధ్యత... రుణాల మంజూరు వాటికి అవసరమైన పత్రాలు, గ్యారంటీలను లబ్ధిదారులు సమకూర్చుకోవాల్సిందే.. ఆ విషయంలో మాపాత్ర ఏమీ ఉండదంటూ నగరపాలక, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు స్పష్టం చేయడం నగరంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో మంజూరైన అనేక మందికి ఇప్పటి వరకు బ్యాంకర్లు రుణాలు అందించకపోవడంతో, మంజూరైన యూనిట్లు గ్రౌండింగ్ కాలేదు. ఈ తరుణంలో గత రెండు రోజులుగా నగరపాలకంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని లాటరీ ద్వారా ఎంపిక చేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ తరుణంలో గురువారం నగరంలోని 11నుంచి 25 డివిజన్‌లలో డివిజన్ సభలు నిర్వహించారు. తొలుత అధికారులు మాట్లాడుతూ తాము లాటరీ ప్రక్రియ ద్వారా లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేసి, జాబితాలను కార్పొరేషన్‌కు, తద్వారా సంబంధిత బ్యాంకులకు పంపుతామన్నారు. లబ్ధిదారులే బ్యాంకర్లకు అవసరమైన పత్రాలను అందజేసి రుణాలు పొందాల్సి ఉంటుందని స్పష్టంచేయడంతో ఎంపికయిన వారిలో ఆందోళన వ్యక్తమవుతోంది.



13వ డివిజన్ ధంసలాపురంలో లాటరీ తీస్తున్న బాలుడు, చిత్రంలో మేయర్ డాక్టర్ పాపాలాల్, కమిషనర్ సందీప్‌కుమార్ తదితరులు

బ్యాంకర్లు డిపాజిట్లు సేకరించడం, లేని పక్షంలో ఉద్యోగుల గ్యారంటీని అడుగుతున్న తరుణంలో ఈ రుణాలు దక్కుతాయా అన్న ఆందోళన వారిలో వ్యక్తమవుతోంది. రుణం రూ.5లక్షలు మంజూరైనప్పటికీ బ్యాంకులు ఇచ్చినంత మాత్రమే తీసుకోవాలని అధికారులు డివిజన్ సభ సాక్షిగా చెప్పడంతో అభ్యర్థుల్లో అయోమయం నెలకొంది.

★ **స్వల్ప వాగ్వాదం:** 18వ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ డాక్టర్ పాపాలాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ఎంపికలు పారదర్శకంగా జరగలేదని అనడంతో, కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు జోక్యం చేసుకొని గతంలోని ఎంపికల గురించి మాట్లాడేందుకు ఇదుకు వేదిక కాదని చెప్పడంతో స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో కమిషనర్ జోక్యంచేసుకొని లబ్ధిదారుల సంఖ్యను పెంచే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం తప్ప తాము చేసేది ఏమీ లేదన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యనారాయణశర్మ, బ్యాంకు అధికారులు, స్థానిక కార్పొరేటర్‌లు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం: ఏసీపీ

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాదాలపట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని ట్రాఫిక్ ఏసీపీ సదానిరంజన్ అన్నారు. రఘునాథపాలెంలోని వీవీసీ పాఠశాలలో విద్యార్థులకు, వాహన డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై ఏసీపీ అవగాహన కల్పించారు. అవగాహన పెంచుకుని కచ్చితంగా పాటించాల్సి ఉందన్నారు. మద్యం మత్తులో, అతివేగంగా, మైనర్లు వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. నిర్ణీత ప్రదేశాలలోనే వాహనాలను నిలపాల్సి ఉంటుందని, నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏసీపీ వివరించారు. ఈ సదస్సులో ట్రాఫిక్ ఎస్సైలు చిట్టిబాబు, నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ విద్యుల్లత, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆటో అడ్డాలు ఏర్పాటు చేయాలని ఏసీపీకి వినతి

ఖమ్మం బుర్హాన్‌పురం, న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లో ఆటోల అడ్డాలు లేక ప్రజలు కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయా ప్రాంతాల్లో ఆటోఅడ్డాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ ఏసీపీ సదానిరంజన్‌కు వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ ఆటో కార్మికసంఘం ఆధ్వర్యంలో ఈమేరకు ఆయనకు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఆయన నగరంలో అవకాశం ఉన్నచోట అడ్డాలు ఏర్పాటు చేసేందుకు పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు పాల్వంచ కృష్ణ తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నాయకులు లక్ష్మీనారాయణ, రాము, మహేష్, సత్తార్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ ఏసీపీ సదానిరంజన్‌కు వినతిపత్రం ఇస్తున్న తెరాస అనుబంధ ఆటోకార్మిక సంఘం నాయకులు

విజయవంతంగా ప్రయోగాత్మక పరుగు

వైరా, న్యూస్‌టుడే: వైరా జలాశయం కేంద్రంగా చేపట్టిన 'మిషన్ భగీరథ' నిర్మాణాల పరిశీలన కోసం ఇటీవల పరిశీలించిన ప్రయోగాత్మక పరుగు విజయవంతంగా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. గత నెల 31న జలాశయం వద్ద ఉన్న ఇన్‌టేక్‌వెల్ నుంచి ప్రయోగాత్మక పరుగును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వైరా ఇన్‌టేక్‌వెల్ నుంచి 240 అశ్వక సామర్థ్యం ఉన్న మోటార్ నుంచి వదిలిన నీరు కొణిజర్ల మండలం ముక్రి గుట్టల వద్దకు గురువారం మధ్యాహ్నానికి చేరుకుంది. ఇన్‌టేక్‌వెల్ నుంచి 16.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముక్రి గుట్టలవద్ద నీటిశుద్ధి కేంద్రానికి చేరుకోవడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. భగీరథ ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ శ్యామల్‌రావు, ఏఈ సాయి సహా నిర్మాణ సిబ్బంది స్వయంగా పరిశీలించి ప్రయోగం విజయవంతమైనదన్నారు. మరోవైపు 19.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న కల్లూరు కనకగిరి గుట్టల వద్దకు 170 అశ్వక సామర్థ్యం ఉన్న మోటారుతో ప్రయోగాత్మక పరుగు పరిశీలించగా.. గురువారం రాత్రి వరకు నీరు చేరే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.



కొణిజర్ల ముక్రిగుట్ట నీటిశుద్ధి కేంద్రం వద్దకు చేరిన జలాశయం నీరు

తెదేపా శిక్షణ తరగతులకు హాజరైన ఉమ్మడి జిల్లా నాయకులు

ఖానాపురం హవేలి, కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో ఈనెల 4,5 తేదీల్లో రెండు రోజుల పాటు జరుగుతున్న శిక్షణ తరగతులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి 14మంది నాయకులు హాజరయ్యారు. పినపాక నియోజకవర్గం నుంచి తాళ్లూరి జగదీశ్వరరావు, దుర్గాల వెంకటేశ్వర్లు, ఇల్లెందు నియోజకవర్గం నుంచి పుచ్చకాయల సత్యనారాయణ, పిడమర్తి రమేష్, పులిచింతల వీరారెడ్డి, గంగుల సత్యనారాయణ, బాణోత్ రాజేష్, ముద్రగడ వంశీ, మధిర నియోజకవర్గం నుంచి వీరమాచినేని శ్రీనివాసరావు, సత్తు వెంకటేశ్వర్లు, వైరా నియోజకవర్గం నుంచి యల్లంకి కృష్ణయ్య, కొత్తగూడెం నియోజకవర్గం నుంచి రావి రాంబాబు, గుగులోత్ కృష్ణ, దారా కరుణాకర్‌లు పాల్గొన్నారు

సత్తాచాటిన భద్రాద్రి, ఖమ్మం జిల్లా జట్లు

కొత్తగూడెం సాంస్కృతికం, న్యూస్‌టుడే: భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లా క్రికెట్ జట్లు తమ సత్తాను చాటడంతో రెండో రోజు మ్యాచ్‌లు ఏకపక్షంగా ముగిశాయి. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'తెలంగాణ అంతట క్రికెట్'లో భాగంగా తలపెట్టిన జి.వెంకటస్వామి మెమోరియల్ టీ20 క్రికెట్ లీగ్ నాలుగు జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలు గురువారం పోటీలు రెట్టించిన ఉత్సాహంతో జరిగాయి. జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చేకూరి వెంకట్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీకే. మనోహర్ రెండోరోజు పోటీలను ప్రారంభించారు.



బ్యాటింగ్ చేస్తున్న భద్రాద్రి జట్టు క్రీడాకారుడు

పది వికెట్ల తేడాతో విజయం

ఉదయం టాస్‌గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన మహబూబాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 19.5 ఓవర్లలో పదివికెట్ల నష్టానికి 79 పరుగులు చేసింది. జట్టులో జి.హరీష్ 34 బంతుల్లో 42 పరుగులతో టాప్‌స్కోర్‌ను సాధించగా, బి.కుమార్ 11 పరుగులతో సహకారం అందించాడు. ఇతర బ్యాట్స్‌మెన్‌లు కనీసం రెండంకెల స్కోర్‌ను సాధించకపోవడం గమనార్హం. కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన భద్రాద్రి జట్టు బౌలర్లలో సుధీర్‌కుమార్ 3, రాజ్‌కుమార్, అజయ్‌యాదవ్ రెండేసి వికెట్లు తీయగా, సాయి వంశీ, నందురెడ్డి చెరో వికెట్‌ను తీసి ప్రత్యర్థి జట్టును కట్టడి చేశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన భద్రాద్రి జట్టు ఒక్క వికెట్ కూడా నష్టపోకుండా 6 ఓవర్లలో 80పరుగులు సాధించి పదివికెట్ల తేడాతో ప్రత్యర్థి జట్టుపై విజయాన్ని సాధించింది. జట్టులో ఓపెనర్లు సాయికుమార్ 19 బంతుల్లో సిక్సర్, తొమ్మిది ఫోర్లతో 44 పరుగులు నమోదు చేయగా, డేవిడ్ రిచర్డ్స్ 17బంతుల్లో రెండు సిక్సర్లు 5 ఫోర్లతో 34 పరుగులు సాధించారు.

ఎనిమిది వికెట్ల తేడాతో ఖమ్మం జట్టు విజయం

మధ్యాహ్నం ఖమ్మం, సూర్యాపేట జిల్లా జట్ల నడుమ జరిగిన మ్యాచ్‌లో టాస్‌గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన సూర్యాపేట జట్టు నిర్ణీత 20 ఓవర్లలో పదివికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. జట్టులో సత్యప్రణవ్ 42 బంతుల్లో 31 పరుగులు చేయగా, అనీల్ 23, నిహాంత్‌రెడ్డి 11, అనుదీప్ 10 పరుగులు సాధించారు. ఖమ్మంజట్టులో



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీవీకే మనోహర్

రాజశేఖర్ 3, అభిలాష్, హరీష్ రెండేసి వికెట్లు తీయగా, సతీష్, అఖిల్ చెరో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఖమ్మంజట్టు నిర్ణీత 20 ఓవర్లలో 17.2 ఓవర్లలోనే రెండు వికెట్లను కోల్పోయి 123 పరుగులు చేసింది. జట్టులో టీవీఎస్.నారాయణతేజ 52 బంతుల్లో మూడు సిక్సర్లు, ఎనిమిది ఫోర్లతో 74 పరుగులు టాప్‌స్కోర్ నాటౌట్‌గా నిలువగా, శ్రీనివాసరావు 30, ఎండీఆసిఫ్ 8, సతీష్ 5పరుగులతో సహకరించారు. ప్రత్యర్థి జట్టులో నిహాంత్‌రెడ్డి, శివుడు చెరో వికెట్‌ను తీశారు.

BANK EXAMS

REASONING

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

'yap lap map' would mean...?



Writer:
G.Shashi Kumar
Subject Expert

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D

3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F

5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <

3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <

5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥

4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D

2) D $ F # A $ L # K % B

3) M $ F @ D @ B # K ★ A

4) D % Q $ F # A @ B @ T

5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap

3) pap map cap 4) map zap nap

5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal

2) people goal happiness

3) successful depends focus

4) goal depends happiness

5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD

3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&

3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

టీఆర్‌టీ-2017

సోషల్ (చరిత్ర)

ప్రతిభ

అక్బర్ రూపొందించిన సైనిక విధానం ఏది..?

★ సిక్కు జాతి రాజ్య స్థాపకుడు?
1) రంజిత్ సింగ్ 2) అర్జున్ సింగ్
3) గోవింద్ సింగ్ 4) గురునానక్ **జవాబు: 4**

★ జహంగీర్ చేతిలో ప్రాణాలు పోగొట్టుకున్న సిక్కు మత గురువు?
1) తేజ్‌బహదూర్ 2) అర్జున్‌సింగ్
3) గోవిందసింగ్ 4) గురు అంగద్ **జవాబు: 2**



రచయిత
అమరనేని కృష్ణ
విషయ నిపుణులు

మొగలుల సామ్రాజ్యం

1. బాబర్‌కి, రాణా సంగ్రామ్‌సింగ్‌కి మధ్య జరిగిన యుద్ధం ఏది?
1) చందేరి యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) కాణ్వా యుద్ధం

2. భారతదేశంలో మొగలుల పరిపాలనా కాలాన్ని గుర్తించండి.
1) క్రీ.శ. 1526-1857 2) క్రీ.శ. 1206-1526
3) క్రీ.శ. 1605- 1857 4) క్రీ.శ. 1556-1707

3. బాబర్‌ను భారతదేశంపై దండయాత్రకు ఆహ్వానించిన పంజాబ్ గవర్నర్ ఎవరు?
1) ఇబ్రహీం లోడి 2) మహ్మద్ లోడి
3) నస్రత్ షా 4) దౌలత్‌ఖాన్ లోడి

4. బాబరునామా గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) గుల్‌బదన్ బేగం
3) అబుల్ ఫజల్ 4) బాబర్

5. బాబర్ భారతదేశంపైకి దండెత్తేనాటికి దక్షిణ భారతదేశంలో ఉన్న గొప్ప హిందూ రాజ్యం ఏది?
1) విజయనగరం 2) యాదవ
3) రెడ్డి రాజులు 4) కాకతీయులు

6. హుమయూన్ జీవిత చరిత్ర 'హుమయూన్ నామా' గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) హుమయూన్
3) అబుల్ ఫజల్ 4) గుల్‌బదన్ బేగం

7. క్రీ.శ. 1526 లో బాబర్ భారతదేశంపై దండెత్తేనాటికి ఢిల్లీని పరిపాలిస్తున్న సుల్తాన్?
1) ఇబ్రహీంలోడి 2) మహ్మద్ లోడి
3) సికిందర్ లోడి 4) దౌలత్‌ఖాన్ లోడి

8. బాబర్ ఏ యుద్ధాన్ని జీహద్‌గా ప్రకటించాడు?
1) కాణ్వా యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) చందేరి యుద్ధం

9. షేర్షా అసలు పేరు?
1) ఫరీద్ 2) జహీరుద్దీన్
3) ఘాజీమాలిక్ 4) జునాఖాన్

10. హుమాయూన్ అంటే..?
1) అదృష్టవంతుడు 2) పండితుడు
3) తెలివైనవాడు 4) గొప్పవీరుడు

11. క్రీ.శ. 1564 లో అక్బర్‌తో వీరోచితంగా పోరాటంచేసి మరణించిన గోండ్వానా పాలకురాలు?
1) రాణి దుర్గావతి 2) రాణి పద్మిని
3) రాణి భాయి 4) చాంద్‌బీబీ

12. షేర్షా క్రీ.శ 1545 లో ఏ దుర్గాన్ని ముట్టడించే యత్నంలో మరణించాడు?
1) కలింజర్ 2) గ్వాలియర్ 3) చౌసా 4) కనౌజ్

13. షేర్షా తన రాజ్యాన్ని ఏ విధంగా విభజించాడు?
1) సర్కార్ 2) ఇక్తా 3) మిజీలీ 4) సుభా

14. రైతులకు పట్టాలిచ్చి, రైతుల నుంచి కబూలియత్‌లను స్వీకరించిన ముస్లిం పాలకుడు?
1) హుమయూన్ 2) బాబర్
3) అక్బర్ 4) షేర్షా

15. పరిపాలనలో అక్బర్‌కి మార్గదర్శకుడు?
1) షేర్షా 2) బాబర్
3) రాజా బీర్బల్ 4) సముద్రగుప్తుడు

16. ప్రభుత్వ ఉద్యోగులను బదిలీ చేసే ఆచారాన్ని ప్రవేశ పెట్టింది?
1) షేర్షా 2) అల్లావుద్దీన్ ఖిల్జీ
3) మహ్మద్ బీన్ తుగ్లక్ 4) అక్బర్

17. భారతదేశంలో పౌర పరిపాలన విధానానికి రూపకల్పన చేసిన తొలి భారతీయ ముస్లిం చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) షేర్షా 4) షాజహాన్

18. అక్బర్ తన తండ్రి హుమయూన్ మరణించే నాటికి ఏ ప్రాంతానికి గవర్నర్‌గా ఉన్నాడు?
1) పంజాబ్ 2) సింధు 3) దక్కన్ 4) బెంగాల్

19. అక్బర్ ఎవరిని 'ఖాన్ బాబా' అని ప్రేమగా పిలిచేవాడు?
1) షేర్ సలీం చిస్తి 2) సలీం
3) రాజా బీర్బల్ 4) బైరాంఖాన్

20. షేర్షా ప్రవేశపెట్టిన భూమిశిస్తు విధానం ఏది?
1) రైత్వారీ విధానం 2) జబ్తి పద్ధతి
3) మహల్వారీ విధానం 4) జమీందారీ విధానం

21. అక్బర్ కాలం నాటి సంగీత విద్వాంసుల్లో "మేఘ్ మల్హార్"లో గానం చేసి వర్షాలు కురిపించగల వ్యక్తి?
1) తాన్‌సేన్ 2) బాజ్ బహదూర్
3) అబ్దుల్ హమీద్ లహరీ 4) అమీర్ ఖుస్రూ

22. అక్బర్ రూపొందించిన సైనిక విధానం?
1) మున్సబ్‌దారీ 2) సుబేదారీ
3) జబ్తి పద్ధతి 4) బందోబస్తు విధానం

23. హిందువులపై జిజియా పన్నును అక్బర్ తొలగించిన సంవత్సరం?
1) 1563 2) 1562 3) 1564 4) 1565

24. అక్బర్ క్రీ.శ. 1582 లో దీన్ - ఇ - ఇలాహి అనే మతాన్ని స్థాపించి, దానికి ప్రధానాచార్యుడిగా ఎవరిని నియమించాడు?
1) అబుల్ ఫజల్ 2) అబ్దుల్ లతీఫ్
3) షేక్ ముబారక్ 4) అబుల్ ఫైజీ

25. రసగంగాధరం అనే అలంకార శాస్త్రాన్ని, గంగానదిని స్తుతిస్తూ గంగాలహరి అనే మహాకావ్యాన్ని రచించింది ఎవరు?
1) కవి ఆచార్య సరస్వతి 2) దారాషుకోవ్
3) సుందర దాస్ 4) జగన్నాథ పండితుడు

26. క్రీ.శ. 1611 లో మెహరున్నీసాను వివాహమాడిన జహంగీర్ ఆమెకు ఏమని పేరు పెట్టాడు?
1) నూర్జహాన్ 2) జోదాభాయ్
3) మన్‌బాయి 4) ముంతాజ్ బేగం

27. షాజహాన్ పరిపాలన కాలాన్ని స్వర్ణయుగంగా వర్ణించిన చరిత్రకారులు?
1) ఎలిఫెన్‌స్టన్ 2) హంటర్
3) 1, 2 4) వి.ఎ.స్మిత్

28. సింహాసనం అధిష్ఠించిన వెంటనే ప్రజలకు ఉపయోగపడే 12 రాజాజ్ఞలు జారీచేసి, ఆగ్రాలో న్యాయగంటను ఏర్పాటు చేసింది?
1) అక్బర్ 2) హుమయూన్
3) జహంగీర్ 4) షాజహాన్

29. షాజహాన్ కుమారుల్లో పారశీక, సంస్కృత భాషల్లో గొప్ప పాండిత్యం ఉన్న వ్యక్తి?
1) మురాద్ 2) దారాషుకోవ్
3) ఔరంగజేబ్ 4) షుజా

30. పరిశుద్ధ శాసనాలు జారీచేసిన నాణేలపై ఖలీమా ముద్రించి, జరోకా దర్శనాలను రద్దు చేసిన మొగల్ చక్రవర్తి?
1) బాబర్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) హుమయూన్

31. ప్రస్తుతం పాత ఢిల్లీగా పేర్కొంటున్న నగరాన్ని నిర్మించింది?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

32. విగ్రహారాధనకు ఆలవాలమైన భారతదేశాన్ని ముస్లిం రాజ్యంగా మార్చడమే తన విధానమని ప్రకటించిన మొగల్ చక్రవర్తి?
1) జహంగీర్ 2) బాబర్
3) హుమయూన్ 4) ఔరంగజేబ్

33. షాజహాన్ ఆస్థాన చరిత్రకారుడు?
1) ఇనాయత్ ఖాన్ 2) అబ్దుల్ హమీద్ లహరీ
3) 1, 2 4) అబుల్ హసన్



34. షాజహాన్ 22 సంవత్సరాలు శ్రమించి తాజ్‌మహల్ నిర్మాణాన్ని పూర్తి చేయించాడు. దీని ప్రధాన శిల్పి?
1) ఉస్తాద్ అహ్మద్
2) ఉస్తాద్ ఉమర్
3) ఉస్తాద్ రహమాన్ 4) ఉస్తాద్ షఫీ

35. ఔరంగజేబ్ సమాధి ఎక్కడ ఉంది?
1) ఔరంగాబాద్ 2) దౌలతాబాద్
3) కల్యాణి 4) బీజాపూర్

36. అక్బర్ సంరక్షకుడు ఎవరు?
1) దాదాజీ కొండదేవ్ 2) మాలిక్ కాఫర్
3) బైరాంఖాన్ 4) అబుల్ ఫజల్

37. ఔరంగజేబ్ మత విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన రాజపుత్ర నాయకుడు?
1) దుర్గాదాసు 2) రాణా ప్రతాప్
3) రాజా జైసింగ్ 4) రాణా అమర్ సింగ్

38. శివాజీతో ఔరంగజేబ్ సేనాని రాజా జైసింగ్ చేసుకున్న ఒప్పందం?
1) పూనా ఒప్పందం 2) ఆగ్రా ఒప్పందం
3) సూరత్ సంధి 4) పురంధర్ సంధి

39. ఔరంగజేబ్ ఏ సిక్కు మత గురువును చంపించాడు?
1) గురుతేజ్ బహదూర్ 2) గురు అర్జున్‌సింగ్
3) గురునానక్ 4) గురుగోవింద్ సింగ్

40. షాజహాన్ అసలు పేరు?
1) ఖుర్రం 2) సలీం 3) ఫరీద్ 4) అలంగీర్

41. ఔరంగజేబ్‌కి వ్యతిరేకంగా పోరాడిన మహారాష్ట్రులకు నాయకత్వం వహించింది?
1) దుర్గాదాసు 2) శివాజీ
3) గీతాదాసు 4) రామదాసు

42. మొగలుల చరిత్రలో ఎవరి పాలనా కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు?
1) అక్బర్ కాలం 2) షాజహాన్ కాలం
3) హుమయూన్ కాలం 4) ఔరంగజేబ్ కాలం

43. మొగల్ చక్రవర్తుల వరుసక్రమం?
1) బాబర్, హుమయూన్, అక్బర్, జహంగీర్
2) బాబర్, అక్బర్, హుమయూన్, జహంగీర్,
3) బాబర్, హుమయూన్, జహంగీర్, అక్బర్
4) అక్బర్, బాబర్, హుమయూన్, జహంగీర్

44. ప్రజల నైతిక జీవనాన్ని గమనించడానికి 'ముతావాసిబ్' అనే అధికారులను నియమించింది ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) షేర్షా

45. భూమి శిస్తు విధాన రూపకల్పనలో అక్బర్‌కు సహాయపడింది?
1) రాజా మాన్‌సింగ్ 2) రాజా జైసింగ్
3) రాజా అమర్‌సింగ్ 4) రాజా తోడర్‌మల్

46. ఫతేపూర్ సిక్రీలో సర్వమతాల వారి కోసం నిర్మించిన ప్రార్థనా మందిరం ఏది?
1) పంచమహల్ 2) జోద్‌భాయ్ భవనం
3) బులంద్ దర్వాజా 4) ఇబాదత్ ఖానా

47. ఢిల్లీలో పురానా ఖిల్లా నిర్మాత?
1) హుమయూన్ 2) షేర్షా
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

48. గ్రాండ్ ట్రంక్ రోడ్లను నిర్మించింది?
1) అక్బర్ 2) షేర్షా 3) ఔరంగజేబ్ 4) బాబర్

49. షేర్షా సమాధి ఎక్కడ ఉంది?
1) ఢిల్లీ 2) ఫతేపూర్ సిక్రీ
3) లాహోర్ 4) సస్రాం

50. షాజహాన్ ముంతాజ్ మహల్ జ్ఞాపకార్థం నిర్మించిన తాజ్‌మహల్ ఏ నది ఒడ్డున ఉంది?
1) యమునా 2) గంగా 3) సోన్ 4) సరస్వతి

51. మొగలుల కాలం నాటి పరిశ్రమ కేంద్రాల్లో సరైనవి గుర్తించండి.
1) రాగి పరిశ్రమ - ఢిల్లీ
2) ఇత్తడి పరిశ్రమ - బెనారస్
3) వస్త్ర పరిశ్రమ - ఢాకా, అహ్మదాబాద్
4) పైవన్నీ

52. మొగల్ కట్టడాల లక్షణాలు?
1) గుండ్రటి డోమ్‌లు, స్తంభాలు
2) ఇస్లాం మతస్థుల వాస్తు - హిందువుల శిల్పకళ
3) కట్టడం ముందు ఖాళీ స్థలాలు 4) పైవన్నీ

53. అక్బర్ హాల్దీఘాట్ యుద్ధంలో ఎవరిని ఓడించాడు?
1) రాణా సంగ్రామసింగ్ 2) రాణా ప్రతాప్‌సింగ్
3) రాణా అమర్‌సింగ్ 4) రాణా ఉదయ్‌సింగ్

54. నిరక్షరాస్యుడైన మొగల్ చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) జహంగీర్

55. బాబర్‌కు సమకాలీనుడైన విజయనగర రాజు?
1) రెండో దేవరాయలు 2) మొదటి దేవరాయలు
3) అళియ రామరాయలు 4) శ్రీకృష్ణ దేవరాయలు

56. శివాజీ రాజ్యానికి ఏమని పేరు?
1) స్వరాజ్యం 2) మహారాష్ట్ర
3) మైదానం 4) మహారాజ్యం

57. జహంగీర్ అసలు పేరు?
1) ఫరీద్ 2) ఖుర్రం 3) ఖుస్రూ 4) సలీం

58. ఆగ్రా కోటలో ధర్మగంటను ఏర్పాటు చేసిన మొగల్ రాజు?
1) జహంగీర్ 2) షాజహాన్ 3) అక్బర్ 4) బాబర్

59. శివాజీ సమకాలీకుడైన మొగల్ చక్రవర్తి ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) జహంగీర్ 4) ఔరంగజేబ్

60. శివాజీ ఏ దుర్గంపై తొలి దండయాత్ర చేశాడు?
1) తోరూ 2) పురంధర్ 3) కొంకణ 4) చకన్

61. శివాజీ మంత్రి మండలి పేరు?
1) అష్ట ప్రధానులు 2) అష్ట దిగ్గజాలు
3) అష్ట నాయకులు 4) అష్ట దివానులు

62. శివాజీ క్రీ.శ. 1674 లో ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకున్న ప్రదేశం?
1) రాయగఢ్ 2) పురంధర్
3) సింహగఢ్ 4) ప్రతాప్‌గఢ్

63. మరాఠీ భాష ద్వారా మహారాష్ట్రులను ఏకం చేసిన వారు?
1) తుకారాం, వామన్ పండిట్ 2) ఏక్‌నాథ్
3) నామదేవ్, సమర్థ రామదాసు 4) పై వారందరూ

జవాబులు

1-4	14-4	27-3	40-1	53-2
2-1	15-1	28-3	41-2	54-1
3-4	16-1	29-2	42-2	55-4
4-4	17-3	30-3	43-1	56-1
5-1	18-1	31-4	44-3	57-4
6-4	19-4	32-4	45-4	58-1
7-1	20-1	33-3	46-4	59-4
8-1	21-1	34-1	47-2	60-1
9-1	22-1	35-2	48-2	61-1
10-1	23-3	36-3	49-4	62-1
11-1	24-1	37-1	50-1	63-4
12-1	25-4	38-4	51-4	
13-1	26-1	39-1	52-4	

గీతం డీమ్డ్ వర్సిటీ, 'ఈనాడు' సంయుక్త నిర్వహణలో

ఇంటర్ తర్వాత విద్య, ఉపాధి అవకాశాలపై సదస్సు నేడే

ఖమ్మం: గీతం డీమ్డ్ వర్సిటీ, 'ఈనాడు' సంయుక్త నిర్వహణలో నేడు ఖమ్మంలో యువత-భవిత పేరిట విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు గీతం ప్రవేశాల విభాగం సంచాలకుడు ఆచార్య కె.నరేంద్ర తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు భక్తరామదాసు కళాక్షేత్రం, రైతుబజార్ పక్కన, బస్టాండ్ దగ్గర, ఖమ్మంలో ఈ సదస్సు జరుగుతుంది. ఇంటర్మీడియట్ తర్వాత ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, ఆర్ట్స్, కామర్స్, సైన్స్, బీఎస్సీ వంటి కోర్సుల్లో వస్తున్న మార్పులతో పాటు డిగ్రీ అనంతరం పీజీ స్థాయిలో లభిస్తున్న విద్యావకాశాలను నిపుణులు వివరిస్తారన్నారు. ప్రస్తుతం ఇంజినీరింగ్‌లో ఏయే కోర్సులకు డిమాండ్ ఉంది, ఇంజినీరింగ్‌లో కోర్సుల ఎంపిక ఏ విధంగా చేసుకోవాలి, మంచి కళాశాలలను ఎంచుకునే విధానం, ఇంజినీరింగ్‌లో ప్రవేశం పొందిన తర్వాత తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు తెలియజేస్తారన్నారు. ఈ సదస్సులో విద్యార్థులు తమ సందేహాలను సైతం నివృత్తి చేసుకునే విధంగా ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తారన్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ వంటి కోర్సులు చదివే విద్యార్థులకు గల ఉద్యోగావకాశాలు ఎలా ఉన్నాయనేవి తెలియజేస్తారన్నారు. చదువు మధ్యలో ఆపేసి ఇంటివద్దనే ఉంటున్నవారు అందుబాటులోకి వచ్చిన దూరవిద్యావిధానం గురించి తెలుసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా గీతంలో ప్రవేశం పొందగోరేవారికి గీతం అడ్మిషన్ టెస్ట్ (గాట్) -2018కి సంబంధించిన సమాచారం అందజేయడానికి ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రవేశ పరీక్షా విధానం, పరీక్షా కేంద్రాలు, నమూనా పరీక్షకు సంబంధించిన సమాచారం తదితర వివరాలను ఈ కేంద్రం నుంచి పొందవచ్చన్నారు. గీతం డీమ్డ్ వర్సిటీ ఆన్‌లైన్ దరఖాస్తు విధానం గురించి కూడా తెలుసుకోవచ్చన్నారు.

నేటి నుంచి పాఠశాలల తనిఖీ

బోనకల్లు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న ఎల్ఈపీ, సీసీఈ విధానం, విద్యార్థుల పుస్తకాల సంచుల బరువులపై శుక్ర, శనివారాల్లో రాష్ట్ర బృందాలు తనిఖీ చేయనున్నాయి. ఈమేరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం ఏడు బృందాలు ఉంటాయి. ఒక్కో బృందంలో రాష్ట్ర బృందం సభ్యుడు ఒకరు, జిల్లా నుంచి ఒకరు ఉంటారు. ఒకో బృందం రెండు రోజులలో రెండు ప్రాథమిక పాఠశాలలు, రెండు ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీ, ఒక మోడల్ పాఠశాలను పరిశీలిస్తారు. ఈ బృందాలు అభ్యసనాభివృద్ధి(ఎల్ఈపీ), సమగ్ర నిరంతర మూల్యాంకనం(సీసీఈ) పాఠశాలల్లో అమలవుతున్న తీరు పరిశీలిస్తారు. పాఠశాలల పరిశీలన అనంతరం 6వ తేదీ సాయంత్రం 4 గంటలకు రిక్కాబజార్ పాఠశాలలో డీఈవో సమక్షంలో తనిఖీ బృందాలు పరిశీలించిన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సమావేశానికి అన్ని మండలాల ఎంఈవోలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు పాల్గొంటారు. ఈ బృందాలలో రాష్ట్రం బృందం సభ్యులుగా మల్లికార్జున శర్మ, వై.వెంకటరెడ్డి, బీఎస్‌వీఎస్ఎస్‌బీ నారాయణ, సీహెచ్ శ్రీనివాస్, వై. రాంబాబు, సీహెచ్ శేషు, పి.వెంకటప్పయ్య ఉన్నారు. జిల్లా బృందం సభ్యులు వై.రవీందర్ ఆర్.వీరాస్వామి, డి. పుల్లయ్య, ఎన్.రాజేశ్వరరావు, ఈ.వెంకటరామిరెడ్డి, కె.వెంకటేశ్వర్లు, ఎన్.అప్పారావు ఉంటారు.

సమాజంలో మనుషుల మధ్య వివక్ష పోగొట్టాలి

బోనకల్లు, న్యూస్‌టుడే: హిందూ సమాజంలో ఏళ్లుగా వేళ్లూనుకొని ఉన్న వివక్ష, అంటరానితనాన్ని తొలగించేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. బోనకల్లులో జరిగిన సామాజిక సమరసతా సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతీ వ్యక్తిలో భగవంతుని చూసి మానవ సేవ మాధవ సేవగా భావించి ధర్మాని నిర్వర్తించాలన్నారు. వివిధ కులాలు ఉన్నా భిన్నత్వంలో ఏకత్వం గుర్తించి ప్రజలు కలిసి మెలిసి జీవించాలన్నారు. తరతమ భేదాలు లేని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటానికి కృషి చేయాలన్నారు. శ్రీరాముడు అరుంధతి ఇంట్లో భోజనం చేయడం, గిరిజన మహిళ శబరి భక్తితో అందించిన ఎంగిలి రేగుపండ్లు తినటం, అడవి పుత్రుడు గుహుడిని ఆదరించడం, చనిపోయిన జటాయువు పక్షికి తండ్రి సమానంగా అంత్యక్రియలు జరపటం శ్రీరాముని సమరసతా భావాన్ని తెలియచేస్తుందని అన్నారు. మహిళల పట్ల చిన్న చూపు చూడకుండా తల్లి భావనతో మెలగాలని విద్యార్థులు చదువులతో పాటు సంస్కార విలువలు నేర్చి సమాజానికి సేవ చేయాలన్నారు. స్వామి వివేకానంద, డాక్టర్ అంబేడ్కర్, సంత్ సేవాలాల్, కుమురం భీం వంటి వారి బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బాణోతు కొండా సభాధ్యక్షులుగా బొమ్మకంటి రంగారావు, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు జయపాల్‌రెడ్డి, సంస్థ కార్యకర్తలు యార్లగడ్డ రాఘవ తదితరులు పాల్గొన్నారు.



సామాజిక సమరసతా సమ్మేళనంలో మాట్లాడుతున్న ఆ సంస్థ రాష్ట్ర కన్వీనర్ ప్రసాద్

జక్కేపల్లి ఉపఎన్నికల్లో వ్యూహ రచనలు

జక్కేపల్లి (కూసుమంచి), న్యూస్‌టుడే

కూసుమంచి మండలంలోని జక్కేపల్లి మండల ప్రాదేశిక నియోజకవర్గ ఉపఎన్నికలను ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. ఈ ఎన్నికల్లో గెలవాలనే లక్ష్యంతో ఆయా పార్టీలు సమాలోచనలకు తెరలేపాయి. నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల నామినేషన్లన్నీ సక్రమంగా ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బుధవారం ప్రకటించిన నేపథ్యంలో ఆయా పార్టీల నాయకులు స్థానిక నాయకత్వంతో సమావేశమై వ్యూహరచనలు చేపడుతున్నాయి.

తెరాస నాయకత్వంతో విజయ్‌బాబు: తెరాస అభ్యర్థి విజయం సాధించడం లక్ష్యంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు మువ్వా విజయ్‌బాబు పార్టీ నాయత్వంతో సమాలోచన చేశారు. జక్కేపల్లి, మల్లేపల్లిలోని పార్టీ నాయకులతో సమావేశమై ప్రాథమిక వ్యూహరచన చేశారు. సత్ఫలితాల సాధనలో తాము గతంలో వ్యవహరించిన తీరును నాయకులకు వివరించారు. ఈ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాన్ని నాయకత్వంతో వివరించారు. ఓటర్లను కలిసే విధానం, విపక్షాల విమర్శలకు దీటైన జవాబిచ్చే వ్యూహం, ఓటర్లను ఆకట్టుకునే విధానం తదితర అంశాల్లో పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కూసుమంచిలో పార్టీ నాయకులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు.

తెదేపా కార్యకర్తలతో స్వర్ణకుమారి: తెదేపా అభ్యర్థిని పోటీలో ఉన్న నేపథ్యంలో తదుపరి తీసుకోవాల్సిన నిర్ణయాలు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై తెదేపా పాలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దినేని బేబి స్వర్ణకుమారి పార్టీ నాయకులతో జక్కేపల్లిలో సమావేశమయ్యారు. ఎన్నికల సందర్భంగా తాము పోషించాల్సిన పాత్రపై వ్యూహరచన చేశారు. నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సమావేశం : జక్కేపల్లిలో కాంగ్రెస్ నాయకులు సమావేశమై ఎన్నికలను ఎదుర్కొనే అంశాలపై చర్చించారు. జక్కేపల్లిలో సమావేశమైన నాయకుల్లో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మట్టే గుర్వయ్య పలువురు సర్పంచులు, నాయకులతో సమావేశం నిర్వహించి వ్యూహరచన చేశారు.

ఈ నెల 11న ఉప ఎన్నిక : ఈ నెల 11న ఈ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈ నెల 6న మధ్యాహ్నం మూడు గంటలలోగా నామినేషన్ల ఉప సంహరణ కార్యక్రమం ఉంది. మూడు గంటల అనంతరం అధికారులు తుదిజాబితాను విడుదల చేయనున్నారు. తుదిజాబితా ప్రచురణ, గుర్తుల కేటాయింపు అనంతరం ప్రచార కార్యక్రమం ముమ్మరంగా జరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా నాలుగు పార్టీల అభ్యర్థినులు రంగంలో ఉండగా, ఒక పార్టీ వెనక్కు తగ్గే అవకాశం ఉన్నట్లు పార్టీ నాయకులే చెబుతున్నారు. అతి తక్కువగా ఓట్లు పోలైతే పార్టీ పరువుపోయే అవకాశం ఉండటంతో ఒక ప్రధాన పార్టీకి మద్దతునిస్తూ.. గౌరవాన్ని కాపాడుకోవాలని నిర్ణయం తీసుకుంటున్నట్లు తెల్సింది.

రాష్ట్ర నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం నిధులు ఇస్తోందా?

● పార్లమెంటులో ఎంపీ శ్రీనివాసరెడ్డి

ఖమ్మం బుర్హాన్‌పురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కోటి ఎకరాలకు సాగు నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం నిధుల విషయంలో ఎటువంటి సాయం చేస్తోందని ఖమ్మం పార్లమెంటుసభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పార్లమెంటులో లిఖితపూర్వకంగా ప్రశ్నించారు. దీనికి సంబంధిత శాఖామంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ సమాధానమిస్తూ 2016-18 ఆర్థిక సంవత్సరాల్లో తెలంగాణలో 11ప్రాజెక్టులు ప్రతిపాదించగా, ఆరు ప్రాజెక్టులకు ప్రధానమంత్రి క్రిషిసంచయ్ యోజన పథకం కింద 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఆరు ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.547.625కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు 20178-18 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వం రాజీవ్‌భీమా ఎత్తిపోతల పథకం, శ్రీరామ్‌సాగర్ రెండోదశకోసం ప్రతిపాదనలు సమర్పించిందన్నారు. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకు రూ.13.24 కోట్లు విడుదలచేసినట్టు తెలిపారు.

జిల్లా ఆసుపత్రిలో నాణ్యత పరిశీలన బృందం

ఖమ్మం వైద్యవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని నాణ్యత ప్రమాణాల పరిశీలన కమిటీ బృందం గురువారం సందర్శించింది. డా. రాంబాబునాయక్, నిరంజన్‌ల నేతృత్వంలోని 8 మంది కమిటీ సభ్యులు ఆసుపత్రిలో విస్తృతంగా పర్యటించారు. ఆసుపత్రి ఆవరణలోని 18 విభాగాలను సూక్ష్మస్థాయిలో పరిశీలించి నాణ్యతా ప్రమాణాలను అంచనా వేశారు. ప్రత్యేక పరిశీలన పత్రాలతో కూడిన నివేదికను రూపొందించారు. ఈ సందర్భంగా డా.నాయక్ మాట్లాడుతూ నేషనల్ క్వాలిటీ అస్యూరెన్సు ధ్రువపత్రం జారీ నేపథ్యంలో ఆసుపత్రిని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఆసుపత్రికి ఈ అవార్డును అందజేస్తుందన్నారు. అవార్డుకు ఎంపికైన ఆసుపత్రులకు ప్రతి మంచానికి రూ.10వేలు నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈ నివేదికను రాష్ట్ర కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారిణి వాకాటి కరుణకు సమర్పిస్తామని డా.నాయక్ వివరించారు. అనంతరం ఆసుపత్రి వైద్యాధికారులతో ప్రత్యేకంగా సమావేశమై స్థానిక పరిస్థితుల వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు డా.జ్యోత్స్న, డా.రాజేష్, శిరీష, రాజ్యాన్, అలీ, అర్చన, అశోక్, కార్తీక్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.మదన్‌సింగ్, ఆర్ఎంవో డా.శోభాదేవి, డా.బి.వెంకటేశ్వర్లు, డా.కృపా ఉషశ్రీ, డా.బి.శ్రీనివాసరావు, నర్సింగ్ సూపరింటెండెంట్ సుగుణ, సిబ్బంది పాల్గొన్నారు.



ఆసుపత్రి వైద్యాధికారులతో సమావేశమైన బృందం

'సీతారామ' ముంపు ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర బృందం

● అడవుల్లో చెన్నై బృందం



చంద్రుగొండ మండలంలో అటవీ భూములు పరిశీలిస్తున్న చెన్నై ఉన్నతాధికారుల బృందం

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: సీతారామా ప్రాజెక్టు కాల్వల తవ్వకానికి రాష్ట్ర ప్రభుత్వం కోరిన రిజర్వ్ ఫారెస్ట్ భూములను కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ అధికారులు గురువారం రెండో రోజు జిల్లాలో పరిశీలించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సత్తుపల్లి, అశ్వారావుపేట, చంద్రుగొండ, జూలూరుపాడు మండలాల్లోని అటవీ భూములను అధికారుల బృందం పరిశీలించింది. చెన్నైలోని ప్రాంతీయ కార్యాలయం వచ్చిన ఐఎఫ్ఎస్ అధికారులు డాక్టర్ ఎం.రాంగోపాల్‌రెడ్డి, డి.సత్యన్, ఆర్ శోభ (తెలంగాణ) అధికారుల బృందం సీతారామా ప్రాజెక్టుకు కావాల్సిన అటవీ భూములు, అందుకు ప్రతిగా రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖకు అప్పగించనున్న భూములను పరిశీలించారు. సీతారామా ప్రాజెక్టు కాలువల తవ్వకానికి రెండు జిల్లాల్లో 3800 ఎకరాల అటవీ భూములు కావాల్సి ఉందని నీటిపారుదల శాఖ అధికారులు గుర్తించారు. ఈమేరకు అటవీ భూములను కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖకు చెందిన చెన్నైలోని ప్రాంతీయ కార్యాలయం అధికారులు రెండు జిల్లాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం మూడో రోజు ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ బృందం తమ నివేదికను త్వరలో కేంద్రంలోని పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖకు అందించనుంది. ఆ నివేదిక ఆధారంగానే అనుమతులు జారీ అవుతాయి. చెన్నై అధికారుల బృందం వెంట సీతారామా ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.

రైతుబజారు కూరగాయల ధరలు (రూ.లలో)

టమాట 10, వంకాయ 20, బెండకాయ 34, పచ్చిమిరప 30, కాకర 30, బీర 40, కాలీఫ్లవర్ 26, క్యాబేజీ 24, క్యారెట్ 60, దొండకాయ 28, ఆలుగడ్డలు 16, ఉల్లిగడ్డలు 45, గోరుచిక్కుడు 34, దోసకాయ 24, సొరకాయ 16, పొట్లకాయ 24, అరటికాయ (1) 10, ఫీల్డు బీన్స్ 40, చామగడ్డ 44, ములగకాడ 10, ఆకుకూరలు 10, కంద 60, బీట్‌రూట్ 34, కీర దోస 20, బీన్స్ 30, కోడిగుడ్లు(డజను)48 .(నిన్నటివి).

సీఐటీయూలో చేరిక

మయూరిసెంటర్, న్యూస్‌టుడే: నగరంలోని ఒకటో పట్టణ ప్రాంతానికి చెందిన సుమారు 50 మంది ఆటోకార్మికులు బుధవారం సీఐటీయూలో చేరినట్లు సీఐటీయూ జిల్లా నాయకుడు ఎంఏ జబ్బార్ తెలిపారు. బొమ్మనా సెంటర్‌లో భాస్కర్ అధ్యక్షతన జరిగిన సభలో ఆటోకార్మికులు సీఐటీయూలో చేరారు. కార్యక్రమంలో నాయకులు ఉపేందర్, బాలాజీ, మదార్, సురేష్, శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రహదారి విస్తరణ.. వంతెనలు విస్మరణ

వాహనాల వేగంతో తరచూ ప్రమాదాలు



వంతెన వెడల్పు చేయకుండా వదిలేయటంతో రోడ్డు మధ్యన కనిపిస్తున్న వంతెన గోడ

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే

ఖమ్మంలో అత్యంత రద్దీగా ఉండే ప్రధాన రహదారులను విస్తరించిన ర.భ.శాఖ అధికారులు వంతెనలను మాత్రం వెడల్పు చేయటం మరిచారు. దీంతో వాహన చోదకులు గందరగోళానికి లోనై ప్రమాదాల బారిన పడుతున్నారు. ర.భ.శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రముఖులంతా ఇవే రహదారులపై వేగంగా ప్రయాణిస్తుంటారు. రోడ్డు మధ్యకు వచ్చిన వంతెనల గోడలను వెడల్పు చేయాలని భావించటకపోవటం దురదృష్టకరం.

ఖమ్మం బైపాస్‌రోడ్‌లో చైతన్యనగర్ వైపు నుంచి లకారం చెరువులో కలిసే ఫీడర్ ఛానల్ ఉంది. ఈ ఫీడర్‌ఛానల్‌పై వంతెన వెడల్పు పనులు రెండేళ్ల క్రితం చేపట్టారు. కేవలం ఒకవైపు మాత్రమే వంతెన విస్తరించి ఇటీవలే వాహనాల రాకపోకలకు అనువుగా మార్చారు. ఇక్కడ మరోవైపు వంతెన వెడల్పు చేయాల్సి ఉంది. కానీ అటువైపు తాగునీటి పైపులైన్ వంతెన పక్కగా వెళుతోంది. ఇక్కడ పైపులైన్ మళ్లించాలని ర.భ.శాఖ అధికారులు మున్సిపల్ అధికారులకు రెండేళ్ల క్రితం సూచించినా పట్టించుకున్నవారే లేరు. దీంతో ఒకవైపు వంతెన విస్తరించి రెండో వైపు వదిలేశారు. దీంతో బైపాస్ రోడ్‌లో ఖమ్మం నగరంలోకి వచ్చే వాహనాలు ఈ వంతెనపైకి రాగానే ఇరుకుగా మారిన రోడ్డుపై గందరగోళానికి లోనవుతున్నారు. ఇక్కడ వంతెనకు రెండు వైపులా రోడ్డు విస్తరించి ఉంది. ఆరోడ్డుపై వేగంగా వస్తున్న వాహనాలకు దగ్గరకు వచ్చిన తర్వాతకానీ వంతెన విస్తరించలేదనే విషయం అవగతం అవుతుంది. అప్పటికే వాహనం అదుపుతప్పి వంతెన గోడను ఢీకొట్టటం లేదా ఫీడర్ ఛానల్‌లో పడిపోవటం జరుగుతుంది. ఈవంతెన వద్ద పలు కార్లు, లారీలు ప్రమాదానికి గురయ్యాయి. ఒక వ్యక్తి ద్విచక్రవాహనంపై నుంచి ఫీడర్ ఛానల్‌లో పడి మరణించారు. అయినా ఇక్కడ వంతెన విస్తరణ పనులు మాత్రం నేటికీ చేపట్టలేదు.

★ రోటరీనగర్ నుంచి శ్రీశ్రీసర్కిల్ మధ్య వైరారోడ్డుపై ప్రతిరోజు ఆర్టీసీ బస్సులు సహా కార్లు, లారీలు, ఆటోలు, ద్విచక్రవాహనాలు వేగంగా పరుగులు తీస్తుంటాయి. ఈప్రాంతంలో రోడ్డును బాగా వెడల్పు చేసి సెంట్రల్ డివైడర్ సైతం నిర్మించారు. కాగా నాగారాంసింగ్ నగర్ 4వ లైన్ బోర్డు వద్ద వంతెన మాత్రం రెండు వైపులా వెడల్పు చేయకుండా వదిలేశారు. రోడ్డు వెడల్పునకు అనుగుణంగా వంతెన వెడల్పు చేయకపోవటంతో వేగంగా వస్తున్న వాహనచోదకులకు దగ్గరకు వచ్చే వరకు రోడ్డు మధ్యలో వంతెన గోడ ఉన్న విషయం గుర్తించలేకపోతున్నారు. దీంతో ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడ వంతెన వెడల్పు చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు.



వంతెన విస్తరించాల్సిన రెండో వైపు ఆటంకంగా మారిన తాగునీటి పైపులైన్

వంతెనలు వెడల్పు చేస్తాం: ర.భ.శాఖ ఏఈ విశ్వనాథ్

రెండు వంతెనలు వెడల్పు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాము. బైపాస్‌రోడ్‌లో చైతన్యనగర్ వద్ద వంతెన రెండో వైపు వెడల్పు చేసేందుకు రూ.30 లక్షలతో అంచనాలు రూపొందించాము. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తాగునీటి పైప్ లైన్ మార్పు చేసిన తర్వాత వంతెన వెడల్పు పనులు చేపడతాం. వైరారోడ్డులో నాగారాంసింగ్ నగర్ 4వ లైన్ వద్ద వంతెనను రెండు వైపులా వెడల్పు చేసేందుకు రూ.30 లక్షలతో అంచనాలు రూపొందించాం. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం.



హోంగార్డుల కాలమానిని ఆవిష్కరిస్తున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

హోంగార్డుల కాలమానిని ఆవిష్కరణ

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: హోంగార్డుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానిని సీపీ తఫ్సీర్ ఇక్బాల్ గురువారం ఆవిష్కరించారు. సీపీ మాట్లాడుతూ హోంగార్డుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డీసీపీ కె.సురేష్‌కుమార్, ఏఆర్ ఏసీపీలు వెంకటేశ్వర్లు, విజయబాబు, హోంగార్డు ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, సైదులు, రవి, రషీద్, రమేష్, సుధాకర్, ఖాదర్, గౌస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

ఖమ్మం కమాన్‌బజార్, న్యూస్‌టుడే: పలు పార్టీలకు చెందిన ముస్లిం యువకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో అధ్యక్షుడు అయితం సత్యం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరస్వాగతం పలికారు. కార్యక్రమంలో చోటాబాబా, షేక్ కుతుబుద్దీన్ అహ్మద్, ఆసిర్, సిద్ధిక, అఫ్రోజ్, యాకూబ్, రియాజ్, షరీఫ్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

తెదేపా డివిజన్ కమిటీల నియామకం

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: తెదేపా సంస్థాగత ఎన్నికల్లో భాగంగా గురువారం వన్‌టౌన్‌లోని మూడు డివిజన్ కమిటీల నియామకం నాగార్జునపు శ్రీను, శీలం ఏడుకొండలు అధ్యక్షతన, కమిటీ కన్వీనర్ కూరపాటి వెంకటేశ్వర్లు నిర్వహించారు. 12వ డివిజన్‌కు అధ్యక్ష, కార్యదర్శులుగా శీలం ఏడుకొండలు, మున్నంగి కోటేశ్వరరావు, 13వ డివిజన్‌కు మందడపు వీరభద్రరెడ్డి, బుంజూలూరి వెంకటేశ్వరరావు, 15వ డివిజన్‌కు నాగార్జునపు శ్రీను, పి.బ్రహ్మయ్య చౌదరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పాఠశాలలకు క్రీడా సామగ్రి బహూకరణ

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్, లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలకు రూ.15వేల విలువైన క్రీడాసామగ్రిని బహూకరించారు. గురువారం నగర శివారు అల్లీపురం, రఘునాథపాలెం మండలం మంచుకొండ పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో జోన్ ఛైర్మన్ యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు ఎంతో ముఖ్యమని అభిప్రాయపడ్డారు. పేద విద్యార్థులకు సహాయం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రామచందర్‌రావు, లక్ష్మణమూర్తి, అప్పారావు, నగేష్, విశ్వేశ్వరరావు, సాగర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శారద, వేణు, మంచుకొండ సర్పంచి చెన్ను లింగం తదితరులు పాల్గొన్నారు.



అల్లీపురంలో విద్యార్థులకు క్రీడాసామగ్రి అందిస్తున్న దృశ్యం

ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని ఆందోళన



కామేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఆదివాసీలు

కామేపల్లి, న్యూస్‌టుడే: ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని డిమాండ్ చేస్తూ కామేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాటి రామారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా లంబాడీలు ఎస్టీ జాబితాలోకి వచ్చి విద్య, ఉద్యోగ, రాజకీయ పదవులను పొందుతున్నారని ఆరోపించారు. చట్టబద్ధతలేని లంబాడీల ఎస్టీ హోదాను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహారావు, బుచ్చిరాములు, రవీందర్, సుదర్శన్‌రావు, స్వామి, ప్రసాద్ పాల్గొన్నారు.

రేపటి నుంచి శతచండీ మహాయాగం

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం గాయత్రి భవనంలో ఈ నెల 6వ తేదీనుంచి మూడు రోజుల పాటు శతచండీ మహాయాగం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ సోమరాజు రాంకిషన్‌రావు, సర్వదేవభట్ల సోమశేఖర్, కార్పొరేటర్ ఉట్కూరి లక్ష్మీసుజాతలు తెలిపారు. గురువారం గాయత్రి భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో యాగానికి సంబంధించిన ప్రచారకర పత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ పర్యవేక్షణలో యాగాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.



శత చండీ మహాయాగ ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

గిరిజనులు ఐకమత్యంతో మెలగాలి

కామేపల్లి, న్యూస్‌టుడే: లంబాడీలు, ఆదివాసీలు ఐక్యమత్యంతో రాజ్యాంగ కల్పించిన హక్కులను కాపాడుకోవాలని నంగారా భేరీ లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిచంద్ర చౌహాన్ అన్నారు. గురువారం కామేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు అగ్రవర్ణాల నాయకులు ఆదివాసీలు, లంబాడీల మధ్య గొడవలు సృష్టిస్తూ ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖనిజ సంపద, మద్యం దుకాణాలు, సంతలు, కాంట్రాక్ట్ పనులను చేసుకుంటున్నారని ఆరోపించారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీనునాయక్, రాంబాబు, కిషన్, బాలాజీ, వీరన్న పాల్గొన్నారు.

భూరికార్డుల ప్రక్షాళన సమగ్రంగా ఉండాలి

కామేపల్లి, న్యూస్‌టుడే: భూరికార్డుల ప్రక్షాళన సమగ్రంగా ఉండాలని ఖమ్మం జేసీ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. గురువారం కామేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమంపై రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సిబ్బంది పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డుల తయారీకి సంబంధించి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఎల్‌టీఆర్ కేసులకు సంబంధించిన భూములపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాత నివేదికలను ఇవ్వాలన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో భూముల లెక్కలు అంకెలతో సమగ్రంగా ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో తహసీల్దార్ టి.వేణుగోపాల్, ఆర్ఐలు వెంకన్న, యాకుబ్ పాషా, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఖమ్మం

భావ ప్రకటన హక్కులకు భంగం: బవిస

ఖానాపురం హావేలి, న్యూస్‌టుడే: భాజపా ప్రభుత్వ హయంలో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తూ భావ ప్రకటన హక్కుకు భంగం కలిగిస్తూ రాజ్యాంగ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని బహుజన విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు మిరియాల నాగరాజు ఆరోపించారు. ఆర్‌ఎస్‌ఎస్, భాజపా మనువాద గుండాల దాడిలో బహుజనుడు మృతి చెందిన సంఘటనలో నేరస్తులను కఠినంగా శిక్షించాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఆన్‌లైన్‌లో ఆస్తి పన్నులు చెల్లింపులు

డెబిట్, క్రెడిట్, నెట్‌బ్యాంకింగ్ ద్వారా చెల్లింపులకు అవకాశం

ఖమ్మం నగరపాలకం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఇప్పటికే ఆస్తి, నీటి పన్నులు చెల్లింపులకు సంబంధించి డిమాండ్ నోటీసులు అందుకున్న వారు ఆన్‌లైన్ ద్వారా వాటిని చెల్లించేందుకు అవకాశం కల్పించారు. ఇప్పటి వరకు మీసేవాలకే పరిమితమైన ఈ అవకాశాన్ని ఆన్‌లైన్ ద్వారా చెల్లించేందుకు అవకాశం కల్పించారు. నెట్ బ్యాంకింగ్, ఏ బ్యాంకుకు సంబంధించిన డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా ఆస్తి, నీటి పన్నులతోపాటు, ఖాళీస్థల పన్నును సైతం చెల్లించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం మంచినీటి పన్నుకు సంబంధించి మీసేవాల్లో చెల్లించే అవకాశంలేదు. దీంతో అనేక యజమానులు నగరపాలక సంస్థ కార్యాలయం చుట్టూ ప్రదిక్షిణలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో చెల్లించే అవకాశం ఉండటంతో పన్ను చెల్లింపు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జరిమానాల నుంచి ఉపశమనం పొందాలని అధికారులు సూచిస్తున్నారు. సాధారణ అంతర్జాల కేంద్రాల ద్వారా సైతం ఆస్తి, నీటిపన్నులు చెల్లించే అవకాశాన్ని యజమానులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.



మన ఖమ్మం వెబ్‌సైట్‌లో ఆస్తి, నీటి పన్నులు చెల్లించేందుకు అవకాశం కల్పిస్తూ ఏర్పాటు చేసిన దృశ్యం


దానవాయిగూడెం డంపింగ్‌యార్డులో మండుతున్న దృశ్యం

పారిశుద్ధ్య జవాన్‌లకు ఆరోగ్యసహాయకుల బాధ్యతలు

ఖమ్మం నగరపాలకం, న్యూస్‌టుడే: నగరపాలక పారిశుద్ధ్య విభాగంలో ఐదుగురు జవాన్‌లకు తాత్కాలిక ప్రాతిపదికన ఆరోగ్యసహాయకులుగా నియమిస్తూ కమిషనర్ సందీప్‌కుమార్‌ఝా గురువారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రధానంగా జనన, మరణాల దరఖాస్తుల పరిశీలన, విచారణ, ట్రేడ్‌లైసెన్స్‌లకు దరఖాస్తుల పరిశీలన, ఇతర పనులు నిర్వహించేందుకు వీరిని నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. షఫీ అహ్మద్‌కు 1 నుంచి 10 డివిజన్లు, బి.సైదులుకు 11 నుంచి 20డివిజన్‌లు, కొప్పుల వెంకటేశ్వర్లుకు 21 నుంచి 30డివిజన్‌లు, పి.వెంకటేశ్వర్లుకు 31 నుంచి 40 డివిజన్‌లు, కె.శేఖర్‌కు 41 నుంచి 50డివిజన్‌లు కేటాయించారు. వీరంతా శుక్రవారం నుంచి కేటాయించిన విధుల్లో చేరాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల నేపథ్యంలో నగరంలోని ప్రభుత్వాసుపత్రి, ఎన్నెస్పీ క్యాంపు ఉపకేంద్రాల పరిధిలో శుక్రవారం విద్యుత్తు సరఫరాను నియంత్రిస్తున్నట్లు డీఈ రవి, ఏడీఈ బాలాజీలు తెలిపారు. ఉపకేంద్రాల పరిధిలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దీని ప్రభావంతో నగరంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, కలెక్టరు కార్యాలయం, జమ్మిబండ, ఆదిత్య థియేటర్ రోడ్డు, మోమినాన్, వైరా రోడ్డు, నెహ్రూ నగర్, బాలాజీనగర్, ఎన్నెస్పీరోడ్, సరిత క్లినిక్, గట్టయ్య సెంటర్, సహకారనగర్, ద్వారకానగర్, ఆర్టీవో కార్యాలయం, రాపర్తినగర్, రమణగుట్ట ప్రాంతాలలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని వారు వివరించారు. వినియోగదారులు సహకరించాలని గురువారం వారు ఒక ప్రకటనలో కోరారు.

మూడు డివిజన్లలో ముగ్గుల పోటీలు

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఖమ్మం పార్లమెంటు సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో గురువారం నగరంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. 7, 10, 11 డివిజన్లలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే పువ్వాడ దంపతులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్‌లు కమర్తపు మురళి, కొత్తపల్లి నీరజ, చేతుల నాగేశ్వరరావు, ప్రశాంతలక్ష్మి, పోట్ల శశికళ, చావా నారాయణరావు, మందడపు మనోహర్‌రావు, తెరాస నాయకులు శీలంశెట్టి వీరభద్రం, కె.పద్మ, కె.పద్మజారెడ్డి, కె.జ్యోతిర్మయి, వి.రామారావు, జశ్వంత్, వి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.


ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే పువ్వాడ దంపతులు

పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: అన్ని వర్గాలలోని పేద ప్రజల సంక్షేమం కోసం తెరాస ప్రభుత్వం కృషి చేస్తుందని ఖమ్మం శాసనసభ్యుడు పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన రఘునాథపాలెంలో పద్మశాలి సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల వృత్తులను రక్షించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రముఖులు బొమ్మ రాజేశ్వరరావు, కమర్తపు మురళి, వెంకటేశ్వర్లు, రాంనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాలనీలను కమ్మేసిన పొగ

డంపింగ్ యార్డులో మంటలు

ఖమ్మం నగరపాలకం, న్యూస్‌టుడే: ఏడాది క్రితం పర్యావరణ పరంగా ఉత్తమ అవార్డు అందుకున్న నగరాన్ని ప్రస్తుతం పొగ కమ్మేసింది. డంపింగ్‌యార్డు నిర్వహణలో పాలకవర్గం, అధికారులు తీసుకుంటున్న నిర్ణయాల్లో జాప్యం ప్రజలకు శాపంగా మారింది. గత రెండురోజులుగా పొగ కారణంగా రాపర్తినగర్, టీఎన్జీవోస్‌కాలనీ, రామన్నపేట, దానవాగూడెం ప్రాంతాలకు చెందిన వారు మాత్రమే ఇబ్బందులు పడగా గురువారం సాయంత్రం నుంచి అదికాస్తా మామిళ్లగూడెం, బస్‌డిపోరోడ్, బుర్హాన్‌పురం, మయూరిసెంటర్ వరకు వ్యాపించింది. దీంతో పొగ ఎక్కడనుంచి వస్తుందో తెలియక ప్రజలు నానా అవస్థలు పడ్డారు. చివరకు డంపింగ్‌యార్డు నుంచి పొగ వస్తోందని తెలుసుకున్న పలువురు ప్రజాప్రతినిధులు నగరపాలక అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు అగ్నిమాపక సిబ్బందిని పంపారు. అయితే చెత్తను ఇష్టారాజ్యంగా పోయడంతో మంటలు ఉన్న ప్రాంతానికి అగ్నిమాపక యంత్రం అక్కడకు వెళ్లే అవకాశం లేకుండాపోయింది. దీంతో చేసేది లేక వారు మిన్నకుండిపోయారు. నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది, ఇంజినీరింగ్ విభాగపు సిబ్బంది, అక్కడే ఉండి పరిస్థితిని సమీక్షించారు.

బహుళ అంతస్తుల్లో భద్రతకు ప్రాధాన్యం

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: బహుళ అంతస్తుల్లో భద్రత చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని రెండో పట్టణ సీఐ రాజిరెడ్డి సూచించారు. గురువారం పోలీసు స్టేషన్ ఆవరణంలో రెండో పట్టణ పరిధిలోని అపార్ట్‌మెంట్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. భవనాల్లో నిఘా నేత్రాలను(సీసీ కెమెరాలు) ఏర్పాటు చేయాలని కోరారు. దొంగతనాలు, శాంతిభద్రతల సమస్యలు తలెత్తినపుడు నేరస్తులను గుర్తించడానికి వీలు కలుగుతుందన్నారు. నివాసముంటున్న వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసు శాఖ తరపున ఈ అంశానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్‌ఐలు రామారావు, కృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రాజిరెడ్డి


యార్డుకు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది


ఉద్యానంలో మొక్కలను పరిశీలిస్తున్న మేయర్ డాక్టర్ పాపాలాల్, కమిషనర్ సందీప్‌కుమార్, శిక్షణ కలెక్టర్ హనుమంతు

ఉద్యానాలను సందర్శించిన మేయర్, కమిషనర్

ఖమ్మం నగరపాలకం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలోని పోలీస్‌క్వార్టర్స్ వద్ద ఉన్న ఉద్యానాలను నగరపాలకసంస్థ మేయర్ డాక్టర్ గుగులోత్ పాపాలాల్, కమిషనర్ సందీప్‌కుమార్, ట్రైనీకలెక్టర్ హనుమంతులు సందర్శించారు. గాంధీపార్కు, పాకబండ పార్కులను పరిశీలించి అక్కడ వసతులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మయూరిసెంటర్, న్యూస్‌టుడే: నగరంలోని 47వ డివిజన్‌లో టీమాస్ మూడో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా టీమాస్ నాయకులు టి.లింగయ్య మాట్లాడుతూ డివిజన్‌లో 18 రకాల సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

★ 33వ డివిజన్‌లో టీమాస్ రెండో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. టీమాస్ బాధ్యుడు వై.విక్రమ్, నాయకులు గౌస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు ఇవ్వాలి: కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులు సరైన వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వారి వేతనాలను పెంచాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బుగ్గవీటి సరళ అన్నారు. టీమాస్ ఖానాపురం హవేలి కమిటీ ఆధ్వర్యంలో ఖానాపురంలో ప్రజల నుంచి సమస్యలను సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరపాలకంలో అవినీతి పెరిగిపోయిందని, అధికారులు జోక్యం చేసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, టీమాస్ నాయకులు వెంకటేశ్వర్లు, రాంబాబు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్యకాలనీలో.. టీమాస్ ఒకటవ పట్టణ ప్రతినిధి బృందం నగరంలోని 12వ డివిజన్ పెరికముగ్గుల కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఏకలవ్యకాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదన్నారు. నగరపాలక అధికారులు తక్షణం స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతినిధి బృందంలో టీమాస్ బాధ్యులు ఎం.ఉపేందర్, షేక్.మెహరున్నీసా బేగం, దాసరి నాగేశ్వరరావు, బాగం అజిత, సరస్వతి, నరసింహారావు, సత్తార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


త్రీటౌన్ ప్రాంతంలో సర్వే నిర్వహిస్తున్న టీమాస్ మూడో పట్టణ బృందం

మధిర

మధిరలో రాష్ట్రస్థాయి నృత్య పోటీలు

మధిర పట్టణం, న్యూస్‌టుడే: పవర్ యూత్ డ్యాన్స్ అకాడమీ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 29న మధిరలో రాష్ట్రస్థాయి నృత్య పోటీలు ఏర్పాటు చేసినట్లు అకాడమీ నిర్వాహకుడు నాగరాజు చెప్పారు. నృత్య పోటీలతో పాటు వ్యాస రచన, క్విజ్ పోటీలు కూడా జరుపనున్నట్లు తెలిపారు. స్థానిక రిక్రియేషన్ క్లబ్ ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుంచి ఈ పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఎంట్రీలను నమోదు చేసుకోవాలని సూచించారు.

26 నుంచి పుట్టపర్తికి బస్సు యాత్ర

నేలకొండపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జనవరి 26 నుంచి 28వ తేదీ వరకు పుట్టపర్తి యాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. పుట్టపర్తిలో మూడు రోజులపాటు ఖమ్మం జిల్లా వారిచే రథయాత్ర, వ్రతం, భజనలు, భక్తి సంగీత విభావరి, బాలవికాస కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేలకొండపల్లి మండల కేంద్రం నుంచి 26న 4ఆర్టీసీ బస్సులు బయలుదేరుతాయని వివరించారు.

పాఠశాలకు బీరువా, పళ్లేలు వితరణ



విద్యార్థులకు పళ్లేలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ లక్ష్మి

సువర్ణాపురం(ముదిగొండ), న్యూస్‌టుడే: మండల పరిధిలోని సువర్ణాపురం ప్రాథమిక పాఠశాలకు భీమా శ్రేష్ఠ పుట్టినరోజు సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పరిశ పుల్లయ్య బీరువా, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసేందుకు 35 పళ్లేలను గురువారం వితరణగా అందజేశారు. వీటిని ఎంపీపీ పసుపులేటి లక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి తోట మౌనిక, ఎస్ఎంసీ ఛైర్మన్ మొర్రిమేకల లింగయ్య, ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ రెండు పడక గదుల ఇళ్లు ఇవ్వాలి

మధిర పట్టణం, న్యూస్‌టుడే: అర్హులైన పేదలందరికీ రెండు పడక గదుల ఇళ్లను మంజూరు చేయాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భాజపా ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ మంగీలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలని కానీ ప్రస్తుతం అది క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. తెరాస ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు డీవీఎన్ సోమేశ్వరరావు, మండల, పట్టణ అధ్యక్షులు బాడిస అర్జునరావు, పాపట్ల రమేష్, చిలువేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, మర్సకట్ల స్వర్ణాకర్, చిట్టాల శేషు, మాధవ సాయి, శివరాజు సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ మంగీలాల్‌కు వినతిపత్రం అందిస్తున్న భాజపా నాయకులు


మైనార్టీ విభాగ సమావేశానికి తరలిన కార్యకర్తలు

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం జరిగిన మైనార్టీ విభాగం జిల్లా సమావేశానికి ఎర్రుపాలెం మండల మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ జానీభాషా ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు. రాష్ట్ర మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఖాజా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మైనార్టీ వర్గాల సమస్యలపై కార్యకర్తలు పోరాడాలని సూచించినట్లు నాయకులు తెలిపారు. ప్రతీ గ్రామం నుంచి కమిటీలు వేసి పార్టీ బలోపేతానికి చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు జానీభాషా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయితం సత్యం, మైనార్టీ విభాగం అధ్యక్షుడు తాజుద్దీన్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఆ గ్రామం.. ప్రైవేటుకు దూరం

☛ ఉపాధ్యాయుడి కృషితో పెరిగిన విద్యార్థుల శాతం

ప్రభుత్వ పాఠశాలలకు ప్రైవేటు నుంచి ముప్పు పొంచి ఉంది. సర్కారు బడులపై చాలామంది తల్లిదండ్రులు నమ్మకం కోల్పోయారు. పోటీ ప్రపంచంలో తమ పిల్లలు నెగ్గుకు రావాలంటే మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. ఆర్థిక పరిస్థితి లేని వారు కూడా తమ చిన్నారుల భవిష్యత్తు కోసం అప్పోసప్పో చేసి ప్రైవేటు బడుల్లో చేర్పిస్తుండటం గమనార్హం. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది. సత్యనారాయణపురంలో మాత్రం ఉపాధ్యాయుడు మద్దిరెడ్డి నాగేశ్వర రెడ్డి హాజరు పెంచేందుకు కృషి చేస్తున్నారు. ఉత్తమ విద్య అందించి ఏకంగా గామాన్ని కాన్వెంట్ రహిత గ్రామంగా తయారు చేశారు. – ఎర్రుపాలెం, న్యూస్‌టుడే



రాష్ట్రస్థాయిలో బహుమతి అందుకుంటున్న ఉపాధ్యాయులు నాగేశ్వరరెడ్డి

తల్లిదండ్రులకు హామీ.. పెరిగిన విద్యార్థుల శాతం

వేంసూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మద్దిరెడ్డి నాగేశ్వరరెడ్డి 2009 సంవత్సరంలో సత్యనారాయణపురం ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా వచ్చాడు. పాఠశాలలో అప్పుడు విద్యార్థుల సంఖ్య 18 మాత్రమే. విధుల్లో చేరిన నాటి నుంచి ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. మీ పిల్లల బాధ్యత నాది అని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థుల సంఖ్య 54కు చేరింది. 5వ తరగతి వరకు ఈ పాఠశాలలో చదువు అందిస్తూ కాన్వెంట్ రహిత గ్రామంగా గుర్తింపు తెచ్చారు. ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 48 ఉండగా, వీటిలో ఆంగ్ల మాధ్యమం 23 మంది ఉన్నారు. ఇతర గ్రామాల నుంచి అమ్మమ్మ ఇంటి వచ్చి ఈ పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు.



గోడలపై రాసిన అక్షరమాల, ఆంగ్ల పదాలు

అభివృద్ధికి దాతల సాయం

పాఠశాల స్థలం కొనుగోలుకు బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, బొగ్గుల శ్రీనివాసరెడ్డి సోదరులు రూ. 20,000 అందించారు. మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల వారు కంప్యూటర్ వితరణ చేశారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు బెంచీలకు రూ. 60,000 వితరణ చేయగా, గ్రామానికి చెందిన ముగ్గురు దాతలు ఎల్ఈడీ టీవీ అందించారు. ప్రతీ సంవత్సరం దాతల సాయంతో టై, బెల్టులు అందిస్తున్నారు. పాఠశాలలో గోడలపై చిత్రాలు, ఆంగ్ల పదాలు, అక్షరమాలను ఉపాధ్యాయుడు నాగేశ్వరరెడ్డి సొంత ఖర్చులతో రాయించారు. విద్యార్థులకు ప్రతీరోజూ దాతల సాయంతో శుద్ధజలం అందిస్తున్నారు.

☛ నాగేశ్వరరెడ్డి పనితీరుకు నిదర్శనంగా 2012లో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అప్పటి కలెక్టర్ సిద్ధార్థజైన్, 2013లో జిల్లాస్థాయిలో జాయింట్ కలెక్టర్ నాయక్ చేతుల మీదుగా ఉత్తమ బహుమతి పొందారు. 2014 రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు అందుకున్నారు.

9 నుంచి 15 వరకు ఆళ్లపాడులో కబడ్డీ, క్రికెట్ పోటీలు

బోనకల్లు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ సందర్భంగా అమ్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9 నుంచి 15 వరకు ఆళ్లపాడులో 8 మండలాల స్థాయి కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ కాంగ్రెస్ కమిటీ తెలిపింది. ఈ పోటీలలో బోనకల్లుతో పాటు ఎర్రుపాలెం, మధిర, చింతకాని, ముదిగొండ, వైరా, కొణిజర్ల, కృష్ణా జిల్లా వత్సవాయి మండలాలకు చెందిన జట్లు పాల్గొన వచ్చునని తెలిపారు. క్రికెట్‌లో ప్రథమ బహుమతి రూ. 8000. ద్వితీయ బహుమతి రూ. 6000, కబడ్డీలో ప్రథమ బహుమతి రూ. 8000, ద్వితీయ బహుమతి రూ. 4000 వేలు, తృతీయ బహుమతి రూ. 2000 అందజేస్తామని తెలిపారు. ఈ క్రీడల్ని 9న ఉదయం 10 గంటలకు టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ప్రారంభిస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన జట్లు తమ ఎంట్రీలను 8వ తేదీ సాయింత్రం లోగా నేరుగా కాని ఫోన్ ద్వారా తెలియజేయాలని చెప్పారు. ఫోన్ నెంబర్లు 9701264473, 9959693189.

జమలాపురంలో 7 నుంచి క్రికెట్ పోటీలు

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: ఎర్రుపాలెం మండలంలోని జమలాపురంలో ఈనెల 7వ తేదీ ఆదివారం నుంచి మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ బాధ్యులు నవీన్‌రెడ్డి, త్రివేణ్‌లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ బహుమతుల్లో రూ. 7,116, 5,116, 4,116, 3,116 అందిస్తున్నట్లు, ఉత్సాహవంతులైన క్రీడాకారులు తమ ఎంట్రీలను ఈనెల 6వ తేదీలోపు పంపించాలని వారు కోరారు.

కృష్ణ మాదిగ అరెస్టును నిరసిస్తూ రాస్తారోకో

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన బిల్లు ప్రవేశపెట్టాలని, అఖిలపక్షాన్ని దిల్లీ తీసుకెళ్లాలని కోరుతూ దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను తక్షణమే విడుదల చేయాలని ఆ సంఘం మండల కమిటీ ఇన్‌ఛార్జి కనకపూడి శ్రీనుమాదిగ గురువారం ఓ ప్రకటనలో కోరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని అన్నారు. ప్రకటన చేసిన వారిలో నాయకులు ఆదూరి రమేశ్, సృజన్, కూరపాటి ప్రభాకర్ ఉన్నారు.

బోనకల్లు, న్యూస్‌టుడే: మాదిగల న్యాయమైన కోర్కె అయిన ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరుతూ 24 ఏళ్లుగా సుదీర్ఘ పోరాటం చేస్తున్నా పాలకులు స్పందించకపోగా శాంతియుతంగా ఉద్యమం చేస్తున్న తమ నాయకుడు కృష్ణ మాదిగను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం బోనకల్లులో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు రాస్తారోకో చేశారు. అరెస్టు చేసిన కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైరా జగ్గయ్యపేట రోడ్డులో అంబేడ్కర్ కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు కోట హనుమంతరావు, నాయకులు గద్దల వేణుమాదిగ, తోటపల్లి చిన్నసైదులు, తాటికొండ వెంకటరత్నం, గద్దల వెంకటేశ్వర్లు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



బోనకల్లు: బోనకల్లులో రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

ముదిగొండ, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి ఇరుగు పిచ్చయ్యమాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అక్రమ అరెస్టును నిరసిస్తూ ముదిగొండలో గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అపలేరని అన్నారు. అఖిలపక్ష కమిటీని దిల్లీకి తీసుకెళతామని చెప్పి రెండు నెలలు గడిచినా ఇంతవరకు ప్రభుత్వం స్పందించలేదన్నారు. మంద కృష్ణను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో మధిర నియోజకవర్గ ఇన్‌ఛార్జి గద్దల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు మునేశ్, నాగరాజు, వెంకటేశ్వర్లు, నాగరాజు, సైదులు పాల్గొన్నారు.



ముదిగొండలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మధిర

సాగునీటి సరఫరాను కొనసాగించాలి

వైరా, న్యూస్‌టుడే: జలాశయం ఆయకట్టులో వరినాట్లు ఇంకా పూర్తికాని నేపథ్యంలో నీటి సరఫరాను వారం పాటు పొడిగించాలని ఎంపీపీ బొంతు సమత కోరారు. స్థానిక నీటిపారుదల శాఖ అధికారులను గురువారం రైతుసంఘం ప్రతినిధులతో కలిసి ఈ మేరకు ప్రతిపాదించారు. పండుగలు, కూలీల కొరత నేపథ్యంలో పలు చోట్ల నాట్లు ఇంకా పూర్తికాలేదని, ఐదో తారీఖు నుంచి సాగునీటి సరఫరా నిలిపివేస్తామనే ప్రకటనను విరమించుకోవాలని ఎంపీపీ కోరారు. అనంతరం డీఈ శ్రీనివాస్, ఏఈ రాణికి వినతిపత్రం అందించారు.



సఖినవీడులో అయ్యప్ప పడిపూజ

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: సఖినవీడు గ్రామంలోని రామాలయంలో గురువారం అయ్యప్ప పడిపూజ, ఇరుముడి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప భజనలు, కీర్తనలతో గ్రామమంతా మార్మోగింది. గురుస్వామి పసుపులేటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మాలధారులకు ఇరుముడి కట్టించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శీలం లింగారెడ్డి, ఎస్.రామకోటేశ్వరరావు, సర్పంచి కామిశెట్టి పవన్‌కుమార్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు చావా రామకృష్ణ పాల్గొన్నారు.


సఖినవీడులో అన్నదానం చేస్తున్న అయ్యప్ప మాలధారులు


గోదాదేవికి పాసురాన్ని అందజేస్తున్న యార్లగడ్డ నర్సింహారావు

గోదా దేవికి ప్రత్యేక పూజలు

ఆధ్యాత్మికం

మధిర, న్యూస్‌టుడే: స్థానిక వర్తక సంఘం ఆవరణలో వేంచేసి ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం గోదా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదాదేవి అమ్మవారికి యార్లగడ్డ నర్సింహారావు పాసురాన్ని అందజేయగా గొండేల నాగేశ్వరరావు కంఠమాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మోగింది. కోదాడకు చెందిన అర్చకుడు రజనీకాంతాచార్యుల ఆధ్వర్యంలో సంపత్‌కుమారాచార్యులు, శ్రీనివాసాచార్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ, వికాస తరంగణి, శ్రీరామరామానుజ సుప్రభాత సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సాయిబాబా మందిరాల్లో ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని ఎర్రుపాలెం, తక్కెళ్లపాడు, భీమవరం గ్రామాల్లో సాయిబాబా మందిరాలను గురువారం పర్వదినాన భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. తెల్లవారుజామున సాయినాథుడికి పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. దాతల సాయంతో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ, సాయి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

మధిర, న్యూస్‌టుడే: స్థానిక శ్రీషిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం సాయిప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చల్లా శ్రీనివాసరెడ్డి సతీమణి జ్యోతి, గుడిపుడి మణిచంద్ర, గారపాటి శివకుమార్, భవానీ, రావూరి నగేష్‌బాబు, శశిరేఖ ఆర్థిక సహకారాన్ని అందించారు. కార్యక్రమంలో వంకాయలపాటి నాగేశ్వరరావు, సుజాత, నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు కరాటేలో శిక్షణ

లచ్చగూడెం(చింతకాని), న్యూస్‌టుడే: కరాటేలో శిక్షణ ఇవ్వడం వల్ల విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని లచ్చగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నకుమారి పేర్కొన్నారు. పాఠశాల్లో చదువుతున్న విద్యార్థినులకు గురువారం సంతోష్‌కుమార్ శిక్షణ ఇచ్చారు. వారం వారం ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


లచ్చగూడెంలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

రైతులు ఆటోస్టార్టర్లను తొలగించాలి

మధిర, న్యూస్‌టుడే: భూగర్భ జల సంరక్షణ కోసం రైతులు తమ వ్యయసాయ భూముల్లో అమర్చిన ఆటోస్టార్టర్లను తొలగించాలని మండల వ్యవసాయాధికారి డీఎన్‌కే శ్రీనివాసరావు సూచించారు. గురువారం ఆయన మండల రైతులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరాను అందిస్తున్నందున గతంలో వ్యవసాయ మోటార్లకు అమర్చిన ఆటో స్టార్టర్లను తొలగించాలన్నారు. దీని వల్ల భూగర్భజలాలు గణనీయంగా తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. రైతులు తమ పంట పొలాల్లో వాలుగా ఉన్న చోట వర్షపునీటి నిల్వ కోసం గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ గుంతల ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేయడమే కాకుండా రైతులు తమ పైర్లకు పురుగుమందుల పిచికారీ సమయంలో ఆ నీటిని వినియోగించుకోవచ్చన్నారు. తాము పండించిన వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ యార్డులోనే విక్రయించుకోవాలని సూచించారు.

కీటక జనిత వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

లచ్చగూడెం(చింతకాని), న్యూస్‌టుడే: మండల పరిధిలోని లచ్చగూడెం కేజీబీవీ, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు కీటక జనిత వ్యాధులపై గురువారం అవగాహన కలిగించారు. విద్యార్థులు వ్యక్తిగత పారిశుద్ధ్యాన్ని పాటించాలని సీహెచ్‌వో మధుసుదన్‌రావు సూచించారు. ప్రతీ గురువారం పారిశుద్ధ్యం, వ్యక్తిగత పారిశుద్ధ్యం పట్ల పాఠశాలల స్థాయి విద్యార్థులకు అవగాహన కలిగించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు జయపాల్, జయలక్ష్మీ, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న సీహెచ్‌వో మధుసుదన్‌రావు

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన

ఎంప్లాయీస్‌కాలనీ(మధిరపట్టణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందిస్తున్నట్లు ఎంఈవో వై.ప్రభాకర్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని ఎన్‌జీవోస్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఏకరూప దుస్తుల్ని గురువారం ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు, ఊట్ల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంఈవో

ప్రజల తాగునీటి సమస్యను సత్వరం పరిష్కరించాలి

మధిర పట్టణం, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో నెలకొన్న తాగునీటి సమస్యకు సత్వరమే పరిష్కారం చూపాలని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు మాదినేని రమేశ్ డిమాండ్ చేశారు. టీమాస్ ఆధ్వర్యంలో గురువారం నగర పంచాయతీలోని 18, 19వ వార్డుల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. 18వ వార్డులో మూడు నెలలుగా తాగునీరు అందడం లేదని ప్రజలు వాపోయారు. మురుగు సమస్య తీవ్రంగా నెలకొందని ప్రజలు టీమాస్ బృందం ఎదుట గోడు వెళ్లబోసుకున్నారు. కార్యక్రమంలో టీమాస్ బాధ్యులు పాపినేని రామనర్సయ్య, శీలం నర్సింహారావు, మండవ కృష్ణారావు, ఆవుల శ్రీను, ఫణీంద్రకుమారి తదితరులు పాల్గొన్నారు.


వార్డుల్లో పర్యటిస్తున్న టీమాస్ బృందం ప్రతినిధులు

మరుగుదొడ్లను తనిఖీ చేసిన ఆడిట్ బృందం

బొప్పారం(చింతకాని), న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా నిర్మించిన మరుగుదొడ్ల నిర్మాణాలపై ఆడిట్ అధికారులు గురువారం తనిఖీ చేపట్టారు. మండలంలోని బొప్పారం, పందిళ్లపల్లి, గాంధీనగర్ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం వాటి వినియోగ పరిస్థితులను క్షేత్ర స్థాయిలో సర్వే చేశారు. కార్యక్రమంలో ఆడిట్ బృంద సభ్యులు, ఈవోఆర్డీ రామయ్య, పంచాయతీ కార్యదర్శి బత్తిన శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.


బొప్పారంలో మరుగుదొడ్లను తనిఖీ చేస్తున్న ఆడిట్ బృందం

ఇంకుడు గుంతల నిర్మాణంపై గ్రామ సభలు

పంద్రేగిపల్లి, వల్లాపురం(ముదిగొండ), న్యూస్‌టుడే: ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టాలని ఈవోఆర్డీ శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని పంద్రేగిపల్లి, గంధసిరి, వల్లాపురం, మల్లన్నపాలెం గ్రామాల్లో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టిన విధంగా గ్రామాల్లో వంద శాతం ఇంకుడు గుంతలను నిర్మించాలని అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. సర్పంచులు లక్ష్మి, వాచేపల్లి లక్ష్మారెడ్డి, వడ్డేపూడి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక



వల్లాపురం(ముదిగొండ), న్యూస్‌టుడే: మండలంలోని వల్లాపురంలో గురువారం జరిగిన మండల పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా ఎన్.ఆంథోని, ఉపాధ్యక్షుడిగా పుష్పారాజు, ప్రధాన కార్యదర్శిగా మార్కు, సహాయ కార్యదర్శిగా యేబు, కోశాధికారిగా జాన్ సుధాకర్‌రావు, ప్రచార కార్యదర్శిగా యోహను, గౌరవ అధ్యక్షుడిగా సామేలు, గౌరవ సలహాదారులుగా యాకోబు, సాలుమానులను ఎన్నుకున్నారు.

యజ్ఞంలా మధిర నగర పంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షణ్


మురుగు కాల్వలు బాగు చేస్తున్న పంచాయతీ సిబ్బంది

మధిర పట్టణం, న్యూస్‌టుడే: మధిర నగర పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని యజ్ఞంలా చేపట్టారు. ఛైర్‌పర్సన్ నాగరాణి, కమిషనర్ దేవేందర్ పర్యవేక్షణలో మొత్తం 20 వార్డుల్లో యుద్ధప్రాతిపదికన మురుగు కాల్వల్లో పూడిక తొలగించే పనులతో పాటు అంతర్గత రహదారులకు ఇరుపక్కలా పెరిగిన కంపచెట్లను తొలగింపజేస్తూ పరిశుభ్రత మెరుగుకు చర్యలు చేపడుతున్నారు. స్వచ్ఛ మధిర సాకారంలో భాగంగా నగర పంచాయతీకి ప్రజలు కూడా సహకరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్‌పర్సన్ దిరిశాల వినోద, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రేపు కొత్తగూడెంలో సదరం శిబిరం

జూలూరుపాడు, న్యూస్‌టుడే: ఈనెల 6న కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రిలో నిర్వహిస్తున్న సదరం శిబిరాన్ని దివ్యాంగులు వినియోగించుకోవాలని ఏపీఎం సత్యనారాయణరాజు సూచించారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ధ్రువీకరణ పత్రం పొందని దివ్యాంగులు, ఇంతకు ముందు పత్రం ఉన్నా, తేదీ ముగిసిన వారు సైతం ఈ శిబిరానికి హాజరై మళ్లీ ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చని తెలిపారు.